చేపపిల్లల అమ్మకం

మావద్ద బొచ్చె, శీలావతి, బొచ్చుముర 4" నుండి 10అం. వరకు పైజాతుల చేపపిల్లలు సరసమైన ధరలకు లభించును. శాస్త్రీయ పద్ధతిలో, ప్రాన్సుపోర్టుకు అనుకూలమైన పోట నెంపబడినవి.

వివరాలకు: రట్టా కోటేశ్వరరావు,
గొల్లగూడెం, వెంకటాపురం. P. O.
కలవిండి మండలం. 521333. కైకలూరుతాలుకా, కృష్ణా,
ఫోన్: 75 కలవిండి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఉదయం

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

బారీ వర్షముల నుండి రక్షణకు
డబుల్ బర్డు బ్రాండ్ టార్పాలిన్స్‌నే ఎల్లప్పుడూ వాడండి.
మీ సమీప ఏజంట్సును లేదా మాన్యుఫ్యాక్చరర్
నోబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్
పోస్టుబాక్స్ నెం.229, దావణగేరి-577002ను సంప్రదించండి
ఫోన్స్: 4404, 3689. Telex: 0844 225

ANDHRA PATRIKA Regd. H/VJ No. 49 విజయవాడ — మంగళవారం — 18-2-86 — సంపుటం: 72 — సంచిక: 315 — పుటలు: 8 — వెల: 70 పైసలు — +++

కార్పొరేషన్ ఎన్నికల్లో అక్రమాలపై విచారణకు త్రిబ్యునల్

సంపాదకీయం:

ఆశ్చర్యకరమైన ఫలితాలు

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో మునిసిపాలిటీ ఎన్నికలు చాలా ఏళ్ళ తరువాత మళ్ళీ జరిగాయి. వీటిలో అన్ని రాజకీయ పక్షాలూ తీవ్రంగానే పోటీచేశాయి. ఒకపక్క మహమ్మదీయుల పార్టీ మజ్లీస్ మరొకపక్క తెలుగుదేశం బాగా గెలుస్తాయని పరిశీలకులు అనుకున్నారు. కాంగ్రెసు-ఐ వారు తెలుగుదేశానికి ప్రతిపక్షంగా ఉంటే ఒకప్పుడు భారతీయజనతా, కమ్యూనిస్టు పార్టీలు ఆ రాజకీయ పక్షానికి ఇంచుమించు అనుబంధ పక్షాలుగా వ్యవహరించేవి. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు మారాయి. ఒక్క భారతీయ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తప్ప మిగిలినవి తెలుగుదేశానికి వ్యతిరేకం అయ్యాయి. ఎన్నికలలో అక్రమాల ఆరోపణలు బాగా వెలువడ్డాయి. చివరికి మజ్లీస్‌కి ప్రథమస్థానం వచ్చింది. ద్వితీయస్థానం కాంగ్రెసు-ఐ కి రావడం ఎక్కువ మందికి ఆశ్చర్యం కలిగిస్తోంది. తెలుగుదేశం తృతీయ రాజకీయ పక్షంగా రావటమూ ఆశ్చర్యకరంగానే ఉంది. హైదరాబాదులో మహమ్మదీయుల శాతం అధికం కనుక ఆంధ్రప్రదేశ్‌లో ఇతర ప్రాంతాలలో లేనిబలం కొంచెం భారతీయ జనతాపార్టీకి ఉన్నదని అనుకోవాలి. ఈ రాజకీయ పక్షానికి పదకుండు స్థానాలు వచ్చాయి. తె.దే.పా.తో పొత్తు కుదుర్చుకున్న భా.మా.క.పా ఒక సీటు గెలుచుకుంది. (ఈ స్థానం ఫలితం వివాదాస్పదంగా ఉంటోంది. తిరిగి లెక్కింపు కావాలని ఓడిపోయినవారు కోరుతున్నారు.) ఇండిపెండెంటుకి ఒక స్థానం లభించింది. ఒకనాటి "మిత్రపక్షాలు" చీలిపోవటంచేతనే ఎన్నికల ఫలితాలు ఈవిధంగా ఉన్నాయని వాఖ్యాతలు అన్నా ఆశ్చర్యంలేదు. కాంగ్రెసు-ఐ, మజ్లీస్ కలిసి పనిచెయ్యవచ్చునని చెప్పబడుతోంది. ఇందులో ఎమీ వింతలేదు భారతదేశంలో అన్నిరకాల రాజకీయపక్షాలూ నాటి అవసరాలనిపట్టి కలిసి పనిచేస్తూ ఉంటాయి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17: కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా జరిగిన అక్రమాలను విచారించేందుకు రిటైర్డు సెషన్స్ న్యాయమూర్తి శ్రీ కె. వెంకటరమణను ఎన్నికల ట్రిబ్యునల్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీ చేసింది.

కోర్టుకు వెడుతున్న కాంగ్రెసు అభ్యర్థి

కార్పొరేషన్ ఎన్నికలలో భారీఎత్తున రిగ్గింగుకు పాల్పడి గెలుపురాడి విజయం మంచిది బి. జె. పి. అభ్యర్థి గెలిచాడనీ, ఈ విషయమై అనేక ఆధారాలతో తాను కోర్టుకు వెడుతున్నానని ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పాండురంగారావు తెలిపాడు.

బి. జె. పి. ఆరోపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17: పదవీచ్యుతుడై కర్నాటకలోని నందీ హిల్స్‌లో పారిపోయిన ఎంగిలికూడుతిని ఈరోజు ప్రతిపక్షాలను "ఇంగ్లీ"మాటలతో విమర్శించిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్.ను, ఆయన ప్రభుత్వాన్ని త్వరలో ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాలలో ప్రజాసమస్యలపై క్షమించలేమని భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీనిహెచ్. విద్యాసాగర్‌రావు స్పష్టం చేశాడు.

1983 కు ముందు రాష్ట్రంలోగల కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్యలను దుయ్యబట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తమ పార్టీ రూపొందిందని, అయితే ఈ విధంగా తమ పార్టీ తయారు చేసుకున్న వంటకాన్ని సమయం చూసి శ్రీ రామారావు కాజేశారని శ్రీ విద్యాసాగర్‌రావు సోమవారం పత్రికల వారితో మాట్లాడుతూ ఆరోపించాడు. 1983 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి తక్కువ వోట్లు వచ్చిన స్థానాలనే 1984 శాసనసభ ఎన్నికలలో శ్రీ రామారావు తమ పార్టీకి యిచ్చారని ఆయన అన్నాడు.

హైదరాబాద్ నగరకార్పొరేషన్ ఎన్నికలలో దొంగ వోట్లు వేసేందుకుప్రోత్సహించిన మంత్రులు శ్రీ వసంతనాగేశ్వరరావు, శ్రీ రాజేశం గౌడ్‌లను దేవాదాయ భూముల కొనుకోలు వ్యవహారంలో చిక్కుకొన్న ఆ శాఖ మంత్రి శ్రీ యతిరాజారావుల బండారాలను శాసనసభలో బట్టబయలు చేయగలమని ఆయన తెలిపాడు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు, తన అల్లుడు శ్రీ చంద్రబాబు చేతుల్లో బండీ అయ్యారని ఆయన ఆరోపించాడు, సినిమా రంగంలో గొప్ప నటుడుగా శ్రీ రామారావు అవడానికి ఎంతోమంది దైవరక్షణ కృషి ఫలితమని ఆయన అంటూ, రాజకీయ రంగంలో శ్రీ రామారావుకు ఆయన అల్లుళ్లు శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ చంద్రబాబునాయుడు దైవరక్షణనీ, మహానాడు తర్వాత ఒక దైవరక్షణం మౌన వ్రతం పూనారని అన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించాడు. జంట నగరాలకు మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్ట దలచిన పథకాన్ని ఈ శాసన సభ సమావేశాలలోనే జరాడు చేసి తీరాలని తమ పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందని ఆయన చెప్పాడు.

కృష్ణా, గోదావరి నదుల నుండి ఎక్కడ నుండి నీరు జంట నగరాలకు తీసుకురావాలో ప్రభుత్వం నిర్ణయించకుండా ఎటువంటి బ్లూ ప్రింట్ లేకుండా నగరపాలక సంఘ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వెయ్యి కోట్ల పథకాన్ని ఎలా ప్రకటించారని ఆయన ప్రశ్నించాడు.

ముఖ్యమంత్రి తన సహజధోరణిలో వాగ్దానాలతో ప్రజలకు పుసింపుతున్నాడని ఆయన విమర్శించాడు.

శ్రీశైలంనుండి జంటనగరాలకు నీరు తీసుకురావాలంటే అటురాయలసీమ, ఇటు తెలంగాణా ప్రాంతవాసులు అభ్యంతరాలు చెప్పవచ్చుననీ, కనుక ఇచ్చంపల్లి ప్రాజెక్టునుండి గోదావరినీటిని తీసుకువస్తే మార్గమధ్యంలో తరుచుగా అనావృష్టికి గురిఅయ్యే మెదక్‌జిల్లాలోని గ్రామాలకుకూడా మంచినీటి సౌకర్యం కల్పించవచ్చునని శ్రీ విద్యాసాగర్‌రావు అభిప్రాయపడ్డాడు.

ఇలాచేస్తే రాయగుండంలోని జాతీయ రక్షణ విద్యుత్‌కేంద్రానికు గూడా నీరు ఇవ్వవచ్చుననీ, ఇందుకుఅయ్యే ఖర్చులో ఆ సంస్థ కొంత భరించగలదని గూడా ఆయన చెప్పాడు.

ఎల్లంపల్లివద్ద గోదావరిపై బ్యారేజి కట్టి నీటిని దిగువమనేడు, ఫామిరిపేటల మీదుగా రాజధానికి నీరుతెచ్చే పథకం దర్యాప్తుకు ప్రభుత్వం గతంలో 1 కోటి 40 లక్షలు ఖర్చుచేసి, చివరకు ఆ ప్రతిపాదనకు గూడా తిరోదకాలు ఇచ్చినట్లు కనిపిస్తుందని ఆయన అన్నాడు.

స్థానికుల సలహాలు, సంప్రదింపులు లేకుండా తెలుగు గ్రామీణప్రాంతి పథకం క్రింద అనేక పథకాలు జిల్లా ప్రణాళికా బోర్డులు మంజూరు చేసినందున, వాటి ప్రారంభానికి ఇప్పుడు అనేక ఇబ్బందులు వస్తున్నాయని ఆయన చెబుతూ, ఈ పథకాల గూర్చి ఒక ఉన్నతస్థాయి విచారణ సంఘాన్ని నియమించాలని శ్రీ రావు డిమాండ్ చేశాడు.

మండలాల సంఖ్యను తగ్గిస్తూనే వదంతులు వ్యాపించడంతో ప్రజలలో అయోమయం నెలకొనడంనీ తగ్గించే దేమీ లేదని ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరాడు. మండలాలను ప్రభుత్వం తగ్గిస్తే తమ పార్టీ దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నాడు.

ఎనుపు రంగుకు అధిక ప్రాధాన్యత నిస్తూ చివరికి బడి పిల్లలకు గూడా అదే రంగు బట్టలు ఇస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం పసుపు పంటకు నీరు సప్లై చేయలేకపోతున్నందున ఆ పంటలు ఎండిపోతున్నాయని ఆయన అన్నాడు.

విశాఖలో పూర్తి బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 17: విశాఖ ఉక్కు కర్మాగారం నిర్వాసితులకి ఉద్యోగాలు ఇవ్వడంలో కర్మాగారం అధికారులు చేస్తున్న జాప్యానికి ఉక్కు కర్మాగారం ఉత్పాదకశక్తి, వ్యయాన్ని తగిస్తున్నందుకు నిరసనగా, ఈ రోజు అఖిల పక్ష కార్యాచరణ సంఘం వారు ఇచ్చిన పిలుపునుపరించి ఈ రోజు విశాఖపట్నంలో పూర్తిబంద్ జరిగింది. పట్టణంలో అన్నిరకాల దుకాణాలు, సినిమాదియేటరులు, పాఠశాలలు, ప్రయివేటు కార్యాలయాలు బంద్ అయ్యాయి. సిటీ బస్సులు, ఆటోలు, రిక్షాలుబంద్‌లో పాల్గొన్నాయి. న్యాయవాదుల సంఘం వారు తమ మద్దతు ప్రకటిస్తూ ఈ రోజు కోర్టులకి గయిరాకోజరు అయ్యారు.

పట్టణంలో బంద్ పూర్తిగా విజయవంతమయిందని బంద్ నిర్వాహకులు పార్లమెంట్ సభ్యుడు అయిన శ్రీ దాట్టం శ్రీరామమూర్తి తెలియచేశారు. బంద్ ప్రశాంతముగా జరిగిందని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఇంతవరకు జరగలేదనిపోలీసు అధికారులు తెలిపారు.

తప్పు నాసాది

వాషింగ్టన్, ఫిబ్రవరి 17: ఇటీవల ప్రేలిపోయిన ఛాలెంజర్ రోదసీ వాహనం విడుదల విషయంలో తప్పు నాసా (ఎన్ ఏ ఎస్ ఏ)ది అని ఈ విషయమై దర్యాప్తుచేస్తున్న అధ్యక్ష కమిషన్ అభిప్రాయపడుతోంది.

అందరూ "నీళ్లు" వాగ్దానం చేసారు కాబట్టి దీనికి "మున్సిపల్ కార్పొరేషన్ నీటి ఎన్నికలు" అని పేరు పెట్టవచ్చు!



ఇప్పట్లో కేరళ ఎన్నికలు లేవు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: కేరళలో ఇప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశాలు లేవు.

కేంద్ర కాంగ్రెస్ (ఐ) నాయకత్వం కేరళలో ఎన్నికల నిర్వహణ సమస్యపై నిర్ణయించే అధికారం ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్‌కు యిచ్చింది.

నేడు ఇక్కడ సమావేశమైన కాంగ్రెస్ (ఐ) కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నది. శ్రీ కరుణాకరన్ ఈ సమావేశానికి హాజరయ్యాడు.

కేరళలోఎన్నికలనిర్వహణసమస్యపై ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ ఏ.ఐ.సి.సి. (ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. కె. ఆంటోనీసహా పక్షులందరి అభిప్రాయాలను పార్లమెంటరీబోర్డు విన్నది.

సమావేశానంతరం కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ అర్జునసింగ్ విలేఖరులతో మాట్లాడుతూ పరిస్థితినిబట్టి ఏలా నిర్ణయమైనా తీసుకొనే అధికారం శ్రీ కరుణాకరన్‌కు యిచ్చినట్టు తెలిపాడు.

శ్రీ కరుణాకరన్ రాష్ట్రంలో పరిస్థితిని తాళాగా అంచనా వేయగలరని తెలుస్తోంది.

1987 మేలో గడువు ముగియనున్న రాష్ట్ర శాసనసభకు త్వరగా ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదనకి తన ఐక్య ప్రజాస్వామ్య ఫ్రంట్ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్షాలను ఒప్పించడానికి ఆయన కృషిచేయవచ్చు.

ప్రస్తుత యు. డి. ఎఫ్. ప్రభుత్వం ఇప్పటి స్వరూపంలో సక్రమంగా పని చేయజాలదని, ఇందుకు తగినచర్యలు తీసుకోవాలని, ఎన్నికల నిర్వహణ తీర్మానాలలో ఒకటని శ్రీ ఆంటోనీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పణక్కల్ కూడా ఇదేఅభిప్రాయం వ్యక్తంచేశాడు.

పరిస్థితిని తాళాగా మదింపు చేయడానికి శ్రీ కరుణాకరన్‌కు ఎంత వ్యవధి ఇచ్చినదీ తెలియలేదు. అయితే ఎన్నికల నిర్వహణ విషయంలో శ్రీ కరుణాకరన్ సలహాకు కేంద్ర నాయకులకు కట్టుబడి వుండవచ్చు.

నేడు త్రివేంద్రం తిరిగి వెడుతున్న శ్రీ కరుణాకరన్ బుధవారం మళ్ళీ కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు ఇక్కడకు వస్తాడు.

ఇకపై పొత్తుమాట లేనేలేదు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17: తెలుగుదేశంపార్టీలో ప్రజాస్వామ్య పద్ధతిని, ప్రభుత్వంలో సమిష్టి దృక్పథాన్ని ప్రవేశ పెట్టడానికి తోడ్పడే విధంగా పార్టీని పట్టుకొని పీడిస్తున్న రాజకీయ వచ్చకాపెర్ల వ్యాధిని నయం చేయలేగిస్తేనే కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలకు ప్రయోజనం ఉంటుందని జనతా పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ యస్. జైపాల్‌రెడ్డి నేడు పేర్కొన్నాడు.

ఈ ఎన్నికల్లో రిగ్గింగ్‌పై జరిగిన వివాదం ఓటర్లకు గుర్తింపు కార్డులు వర్తింపజేసి ప్రవేశపెట్టడానికి తోడ్పడితే ప్రయోజనకరంగా ఉండగలదని ఆయన అన్నాడు.

పార్టీ అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక మంత్రిని కేటాయించడం, స్థానిక శాసన సభ్యులను సంప్రదించకుండా, ఎన్నికల కోసం దోపుడుదారులను త్రవ్వించడం వంటి పనుల ద్వారా గతంలో ఏ కాంగ్రెసు ప్రభుత్వాలు చేయనంతగా తెలుగుదేశం ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆయన విలేఖరులతో చెప్పాడు.

ఓట్లకోసం ముఖ్యమంత్రి టోపీని ధరించడం, నుదుటిపై విభూది రేఖలను తొంగించడం ఆయనతోపాటు అల్లుడు పైతం వోటికొచ్చినట్లు నూట్లాడడం ఎన్నికల ప్రచారాన్ని దిగజార్చారని ఆయన అన్నాడు.

గత 15 రోజులుగా శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను టి. డి. పి. రంగంలో దించినతీరు చూస్తే దేశంలో ఎక్కడ ఏ పార్టీ కూడా మున్సిపల్ ఎన్నికల కోసం ఈ విధంగా ఆరాటపడలేదనే సంగతి విదిత మౌతుందని ఆయన చెప్పాడు.

ఎన్నికలలో పెద్దపెట్టున దొంగవోట్లు వేయడానికి తెలుగుదేశం రహస్యంగా వేలాది మందిని తీసుకొని రావడం, ఎన్నికల విధానాన్ని తారుమారు చేయడానికి ఆ పార్టీ ఎటువంటి ప్రజాస్వామ్య విడుద్ద వర్తనలకు పాల్పడగలదో అనడానికి నిదర్శనమని ఆయన చెప్పాడు.

అధికారపక్షం శాసనసభ్యుడొకరి దగ్గర మారణాయుధాలు స్వాధీనం చేసుకోవడం, మరొక శాసనసభ్యుడు దొంగ ఓటు వేయడానికి ప్రయత్నించడం దిగజారిపోతున్న తె. దే. రాజకీయ సంస్కృతిని ప్రతిబింబిస్తున్నవని అన్నాడు.

బ్రహ్మాండంగా రిగ్గింగ్ జరపడానికి తెలుగుదేశం చేసిన ప్రయత్నం, ఇతర పార్టీల చురుకైన రాజకీయ కార్యకర్తల ద్వారా కొంతవరకు విఫలమైందని ఆయన తెలిపాడు.

అయితే ఇతరపార్టీలు రిగ్గింగ్‌కు తలపడలేదని చెప్పడం తనఅభిమతంకాదని విజ్ఞానికి రిగ్గింగ్ అనేది హైదరాబాదు ఇటీవల చరిత్రలో మామూలై పోయిందని ఆయన అన్నాడు.

పూర్తిగా రిగ్గింగ్ జరిగినందువల్ల కార్పొరేషన్ ఎన్నికలు తిరిగి జరపాలని కొన్ని పార్టీలు కోరడం పరిణామ దృక్పథంకాదని, ఆ విధంగా చేస్తే ప్రమాదకరమైన సాంప్రదాయం నెలకొంటుందని హెచ్చరించాడు.

ఈ ఎన్నికలలో పరిమితమైన ఒప్పందం చేసుకున్న జనతా, సి.పి.ఐ. పార్టీలు ఓటర్లను ప్రభావితంచేయడంలో విఫలమైనట్లు ఆయన అంగీకరించాడు. అయినప్పటికీ నగరంలో నెలకొని ఉన్న సాంఘిక ఉద్రిక్తతలను తగ్గించడానికి జనతా పార్టీ పాటుపడుతూ ఉండగలదని ఆయన చెప్పాడు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలుగుదేశం పార్టీతో భవిష్యత్తులో ఇక పొత్తు పెట్టుకొనే ప్రసక్తి లేదని ఆయనస్పష్టం చేశాడు.

సర్బత్ తీర్పు అమలుకు బర్నాలా చొరవ

చండీఘర్, ఫిబ్రవరి 17: సర్బత్ ఖల్సా నిన్న ఆనందపూర్ సాహిబ్‌లో చేసిన నిర్ణయం దృష్ట్యా వ్యూహరచన చేసేందుకై అకాలీదళ్ శిరోమణి గురుద్వారా ప్రబంధకమిటి సీనియర్ నాయకుల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ సురజిత్‌సింగ్‌బర్నాలా నేడు విలేఖర్లకు తెలిపాడు. సమావేశం కొద్దిరోజుల్లో ఇక్కడ జరుగుతుందని ఆయన అన్నాడు.

అకలీతక్త్ వ్యవహారాల్లో చట్ట విరుద్ధ వ్రమేయాలను అంతమొందించేందుకు వంత్ విరుద్ధ శక్తులచే భంగం కావించబడుతున్న స్వర్ణాలయ ప్రాంగణ పవిత్రతను కాపాడేందుకు అధికారంలో ఉన్న అకాలీదళ్, ఎస్. జి. పి. సి. వెంటనే చర్యలు తీసుకొనాలని సర్బత్ ఖల్సా ఆదేశించింది.

తీవ్రవాదుల కత్తి నుండి స్వర్ణాలయాన్ని విముక్తం చేసేందుకు అమృతసర్‌కు షహీదీ జథాలు పంపాలని సర్బత్ ఖల్సా చేసిన ప్రతిపాదన కూడా పరిశీలింపబడుతుందా అని ప్రశ్నించగా, అన్ని విషయాలు చర్చింపబడతాయని శ్రీ బర్నాలా అన్నాడు.

పోలీసులు సర్దార్లాయంలో ప్రవేశిస్తే అకాలీదళ్ తుడిచిపెట్టబడుతుందని మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్‌బాదల్ అన్నదానిని గురించి ప్రశ్నించగా శ్రీ బర్నాలా అది వారి అభిప్రాయం అన్నాడు.

ఎస్ జి పి సి అధ్యక్షతకు శ్రీ తోహ్రా రాజీనామా పత్రాన్ని వంపిన మాట నిజమేనని, దానిని ఎస్ జి పి సి కార్యవర్గానికి పంపుతున్నామని, దానిపై చర్యతీసుకోవలసింది వారేనని శ్రీ బర్నాలా చెప్పాడు.

స్వర్ణదేవాలయంలో నిక్కు వ్యతిరేక చర్యలు జరుపుతున్న నిక్కువంత వ్యతిరేకులపై తీర్చే సర్బత్‌ఖల్సా నిర్ణయమని, ఇప్పుడు ఆ వ్యతిరేకులు ఏకాకులయినారని రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి శ్రీ బల్వంత్‌సింగ్ అన్నాడు.

పాలనయంత్రం పటిష్టతకు "బైబిలు"

హైదరాబాద్, ఫిబ్రవరి 17: రాష్ట్ర ప్రభుత్వపరిపాలన యంత్రాంగ వ్యవస్థ పునర్నిర్మాణం విషయంలో మేనేజ్‌మెంటు కన్సల్టెంటు శ్రీ ఎం. కె. దుస్తుంజీ తన నివేదికను నేడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు అందజేశారు.

ప్రభుత్వ యంత్రాంగ పునర్నిర్మాణంపై సిఫార్సులు చేసేందుకు శ్రీ దుస్తుంజీని రాష్ట్రప్రభుత్వం నియమించింది.

ఆరు నెలలకే శ్రీ దుస్తుంజీ తన పనిని ముగించడాన్ని శ్రీ రామారావు ప్రశంసించారు. పరిపాలనాయంత్రాంగాన్ని పటిష్టం చేసేందుకు ముఖ్యమైనసిఫార్సులు అందులో చాలా చేయబడ్డాయని, ఈ సిఫార్సులన్నింటిని ప్రభుత్వం శ్రద్ధగా, శీఘ్రంగా పరిశీలిస్తుందని శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

శ్రీ దుస్తుంజీ ప్రసంగిస్తూ, తమ నివేదికలో 160 సిఫార్సు లున్నాయని. అదనపు ఖర్చు లేకుండానే వాటన్నింటిని అమలు పరచ వచ్చునని అన్నాడు. పరిపాలనా యంత్రాంగ నిర్వహణకు సంబంధించినంత వరకు ఈ నివేదిక ఆంధ్రప్రదేశ్‌కే గాక, ఇతర రాష్ట్రాలకు కూడా బైబిలు వంటిదని కూడా శ్రీ దుస్తుంజీ అన్నాడు.

మారుతున్న కాలంలో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా ఈ సిఫార్సులకు చాలా ప్రాముఖ్యం ఉందనీ, ఇవి పరిశీలించడం పూర్తి కాగానే అమలుపరచబడుతుందని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ శ్రావణకుమార్ అన్నాడు.

ఉన్నత పోలీస్ అధికార్లకు బదిలీలు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17: కార్పొరేషన్ ఎన్నికలలో దాంబులు విసిరిన సంఘటనకు సంబంధించి అరెస్టయి పంచలనం సృష్టించిన తెలుగుదేశం ఎం.ఎల్.ఎ. శివారెడ్డి కేసులో నగర పోలీసు కమీషనర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, దక్షిణ మండలం డి.సి.పి. శ్రీ కె.యస్.యన్. మూర్తిలోసహా పలువురుపోలీసుఉన్నతాధికారులను బదిలీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

శ్రీ శివారెడ్డిని వెంటనే విడుదల చేయవలసిందిగా పలువురు తెలుగుదేశం నాయకుల నుంచి పోలీసు ఉన్నతాధికారులపై తీవ్రమైన వత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది.

శివారెడ్డి కొంత మంది తన అనుచరులతో కలసి పోలింగ్ కేంద్రాల వద్ద బోగస్ ఓట్లను వేయించటం, ఓటర్లను బెదిరించటం లాటివి చేశారని పోలీసు వర్గాలు అనాటి సంఘటనను వివరించాయి. తాళ్లకుంట ప్రాంతంలోని నల్లవాగు పోలింగ్ కేంద్రం వద్ద తన అనుచరులతో ఆయన దౌర్జన్యానికి పాల్పడుతూ దాంబులు విసిరారనీ, ఈ సంఘటనలో ముగ్గురు గాయపడ్డారని కూడా పోలీసులు చెప్పారు. విషయం తెలిసినవెంటనే డి. సి. పి. శ్రీ కె. యస్. యస్. మూర్తి. ఎ. సి. పి., చాంద్రాయణగుట్ట పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ గులాం మూర్తుజాఅహ్మద్ శివారెడ్డినీ, ఆయన అనుచరులు పదమూడుమందిని అరెస్టుచేశారు. విషయం ఏమిటంటే అరెస్టుచేసిన తర్వాతనే శివారెడ్డి అధికార పార్టీలో శాసనసభ్యుడు అనే విషయం తెలిసింది. ఆయనవద్దఉన్న రైఫిల్, గన్ నాటుదాంబులను స్వాధీనం చేసుకొని పోలీసులు కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అంతకుముందు ఆయన ప్రిసైడింగ్ అధికారిపట్ల అసభ్యంగా ప్రవర్తించి దౌర్జన్యంకూడా జరపటం వల్ల పోలింగ్ నిల్చివేస్తానని ఆ అధికారి చెప్పాడని పోలీసులు తెలిపారు.

ఇదిలావుండగా ఇద్దరు తె.దే. అభ్యర్థులను కూడా పోలీసులు అరెస్టు చేయటంపట్ల ఆ పార్టీలో నాయకులు ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే పోలీసు అధికారులను బదలీ చేయటం సబబుకాదని తె.దే. పార్టీలోని కొందరు నాయకులు అభ్యంతరాన్ని కూడా తెలిపారట.

తె. దే అభ్యర్థులు శ్రీ ప్రేమ్‌సింగ్ ప్రభోద్, చర్మహల్ డివిజన్‌లోనూ, శ్రీ అశోక్‌యాదవ్ హిమాయత్ నగర్ డివిజన్‌లోనూ, జరిపిన దౌర్జన్యాలను ఇదివరకే పోలీస్ కమీషనర్ తెలిపిన విషయం పాఠకులకు తెలిసిందే.

10 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17: దూల్‌పేట, ఎల్లారెడ్డిగూడా, సాలిబండ, జియాగూడ మునిసిపల్ డివిజన్‌లలోని పరిపోలింగ్ కేంద్రాలలో నేడు రీపోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అక్రమాలు జరిగాయన్న కారణంగా ఈ కేంద్రాలలో 15 వ తేదీన ఎన్నికలను నిలిపివేసిన సంగతి తెలిసిందే.

దూల్‌పేట డివిజన్‌లోని 11, 12, 13, 20 ఎల్లారెడ్డి కొండలోని 1, 5, జియాగూడాలోని 3, 7, 13 సాలిబండలోని 1 వ నంబరు పోలింగ్ కేంద్రాలలో తిరిగి పోలింగ్ జరిగింది.

హైదరాబాద్, సెప్టెంబరు 17: హేయవాద ఉద్యమ ప్రముఖులు శ్రీ ఎమ్. రామమూర్తి, శ్రీమతి సుబ్బమ్మల ద్వితీయ కుమారుడు డాక్టర్ ఎమ్. జి. తె. మూర్తి అర్జీరియాలో కారు ప్రమాదంలో మరణించాడు.

డాక్టరు. మూర్తికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈయన మృతదేహాన్ని 18వ తేదీన విమానంలో హైదరాబాదు తీసుకు వస్తున్నారు. ఆ మరునాడు అంత్యక్రియలు జరుగుతాయి.

లాంచి బోల్తా: 200 మంది అదృశ్యం

ఢాకా, ఫిబ్రవరి 17: మోటారులాంచి ఒకటి బోల్తా అయి, నదిలో కూడుకుపోవడంతో 200 మంది పైగా మాయమైపోయినట్లు, చాలామంది మరణించినట్లు ప్రకటింపబడింది.

దక్షిణ దేవు ఖుల్నా సమీపంలో రూప్సానదివద్ద గతరాత్రి పరిగా కన పడక ఒక లాంచి, మరొక దానితో ఢీకొని బోల్తాపడడం జరిగిందని పోలీసులన్నారు.

కేవలం 10 మంది మాత్రమే ఒడ్డుకు చేరినట్లు వార్త అందింది. రెండవ లాంచికి నష్టం జరిగినట్లు సమాచారం ఏమీ లేదని పోలీసులన్నారు.

బస్సు నదిలో పతనం: 18 శవాలు

ఢాకాశివార్లలో జరిగిన మరియొక దుర్ఘటనలో గత రాత్రి నిండు బస్సు ఒకటి నదిలోకి దూసుకుపోయింది. ఇవాళ సహాయకులు 18 శవాలు తీశారు. బస్సులో 50 మందికి పైగా ఉన్నారని, చాలామంది ప్రతికారని పోలీసులు చెప్పారు.

నల్లమందు వడ్డీ రు5కోట్లు

వియన్నా, ఫిబ్రవరి 17: భారతదేశం నల్లమందు నిల్వలపై వడ్డీకిగాను ఏడాదికి రు. 5కోట్లు చెల్లించిందని ఆర్థిక మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ మన్‌మోహన్‌సింగ్ వెల్లడించారు.

ఐక్యరాజ్యసమితి మాదక పదార్థాల కమీషన్ 9వ ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలో గంజాయిసంట

(మిగతా 7 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

1985లో 24.300 హెక్టారులకు తగ్గించబడిందని, దీనివల్ల తీవ్రమైన సాంఘిక ఆర్థిక సమస్యలుత్పన్నమయినాయని అన్నారు. సమావేశం ఇక్కడ శుక్రవారంనాడు ముగిసింది.

భూ సేకరణ ప్రకటన

ఇరిగేషన్ (ప్రాజెక్టు శాఖ) డిపార్టుమెంటు

G. O. R. T. No. 129 (Irri) P. W. Dt. 13-2-86)

సమూనా - 2ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన కర్నూలు జిల్లా, ఆళ్ళగడ్డ మండలము, అహోబిలం గ్రామములో ఉన్న భూమి ప్రధానాంశ కార్యాలకు అంటే తెలుగు గంగ ప్రాజెక్టు ప్రధాన కాల్వగట్టు నిర్మాణము నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టము) 1923 లో 38 వ చట్టము ద్వారా సవరించిన విధముగా వుంటే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగములోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2) వ ఉప విభాగము ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ సేకరణ) రెండవ విభాగము, నంద్యాలను ఆయన నిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారం మిస్తున్నారు.

(ఎ) ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రత్యేక ఉప కలెక్టరు. (భూ సేకరణ) నంద్యాల II ను ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించుటకు ఇందుమూలముగా నియమిస్తున్నారు.

(బి) ఆ చట్టంలోని 17వ విభాగపు (4) ఉప విభాగం క్రింద [illegible] సత్వరమే స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ [illegible] వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు

షెడ్యూలు

జిల్లా : కర్నూలు — గ్రామము : అహోబిలం

మండలము : ఆళ్ళగడ్డ — రీట్ నెం : బారోఎడియా

సర్వే నం. లేక సబ్ డివిజన్ నం.	భూమి లేక విభాగము	పట్టాదార్ల పేరు/ అనుభవదార్ల పేరు	తీసుకోవలసి యున్న భూమి విస్తీర్ణము	లేక వీరు
184/3	న.పు.	సుగాలి పెద్దనరసింహులు తండ్రి పెద్దనరసింహులు	హె. 2-99	సాగు
		బేతంచెర్ల రామనాథరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి		
		వలి సాహెబ్, దస్తగిరి తండ్రి దుబ్బుమౌలాలిసాహెబ్		
185/1		మేనేజర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము, అహోబిలం.	1-03	"
185/2		-డిటో-	1-37	"
183/1	న. పు.	బూలెపాటి దత్తయ్య [illegible]	0-64	"
[illegible]/3	"	సుగాలి [illegible] బోట్కా నాయక్ క్రిష్ణానాయక్, [illegible] రామా నాయక్ తండ్రి చక్రా నాయక్	1-82	"
186/1	ఇనాం పుంజ	మేనేజర్, మారుగొండ లక్ష్మమ్మ దేవత	1-21	"
186/3	"	-డిటో-	2-04	"
187/1ఎ	న. పు.	శ్రీలం తిరుపాలురెడ్డి తండ్రి ఓబులరెడ్డి	1-79	"
		మొత్తం:	12-89	

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

భూ సేకరణ ప్రకటన

ఇరిగేషన్ ప్రాజెక్టు (ప్రాజెక్టు శాఖ) డిపార్టుమెంటు

గవర్నమెంటుమెమో నం189/T G P/86_1, తేది 13_2_86

5-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు 17-02 ఎకరాల విస్తీర్ణంగల భూమి ప్రజాహితకార్యాలకు అంటే తెలుగుగంగ ప్రాజెక్టు ప్రధాన కాల్వ రీచ్ నం. 5 భవనాని వాగు మళ్ళింపు చేయుట మరియు ప్రధాన కాల్వ ప్రక్క తీరము నిర్మాణ నిమిత్తము అవసరమైవుందని, జాతీకరణ చట్టంలో 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉప కలెక్టరు- భూసేకరణ, రెండవవిభాగము, నంద్యాలను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తరువును జారీ చేయవలసిందిగా ఆదేశించడమయిందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగంక్రింద ఇందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు(1)/(2)వ ఉపవిభాగం క్రిందఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు దుగినిగమీనట/తమణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు, భూసేకరణ, రెండవవిభాగము, నంద్యాల కార్యాలయంలో ఉంచడమయింది. దానిని కార్యాలయపనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు — గ్రామము: అహోబిలం

మండలము : ఆళ్ళగడ్డ — రీట్ నం. 5

సర్వేనెం. లేక సబ్ డివిజను నెం.	భూమి వివరము	అనుభవదార్ల పేర్లు	తీసికొనవలసి యున్న భూమి విస్తీర్ణం	సాగు లేక వీరు
31/3	గు.పు	గాల్ల నర్సన్న	2-98	సాగులాయకు ఎ. 1-48 వే.శ.పైడు
34/4	"	విశ్వనాథము పెద్ద నరసింహులు	9-33	సాగులాయకు ఎ. 5-00 వే.శ.పైడు
35/1	"	ఎదురూరు సుబ్బమ్మ భర్త రామసుబ్బడు	0-69	సాగులాయకు
35/2ఎ	"	బొల్లా యాకోబు	0-38	"
35/3సి	"	మిద్దె బాలన్న	0-01	"
54/3సి	న.పు.	బక్క లక్ష్మమ్మ, వెంగమ్మ, శీలం నర్సిరెడ్డి	0-13	"
55/3సి	"	బైపాని క్రిష్ణమూర్తి, మైనరు, సంరక్షణకర్త, తల్లి తిరుమలమ్మ	2-86	" వే.శ.పైడు
71/4సి	"	బల్లా వెంకటయ్య	0-39	"
71/4డి	"	-డిటో-	0-25	"
		మొత్తం:	17-02	

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

నగర తెలుగుదేశం పార్టీకి గట్టిదెబ్బ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : నగర తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు శ్రీ టి. కృష్ణారెడ్డిసహా కార్పొరేషన్ ఎన్నికలలో పోటీచేసిన ముగ్గురు పార్టీ నాయకులు అపజయంపాలయ్యారు. అలాగే భారతీయ జనతా పార్టీ నగరశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కరుణాకర్, యువజన సంఘాల రాష్ట్ర కార్యదర్శి శ్రీ యం. పాండురూడా కాంగ్రెస్ అభ్యర్థుల చేతులలో పరాజయం పలిచూచారు.

ఈ ఎన్నికలలో ఆసక్తికరమైన విషయం ఏమిటి అంటే కాంగ్రెసు (ఐ) పార్టీ నగరశాఖ కార్యవర్గం కనీసం అరుగురు నాయకులు ఘన విజయం సాధించారు.

మూసారాంబాగ్ డివిజను నుంచి పోటీ చేసిన నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డి 2608 ఓట్లు తెచ్చుకొని కేవలం ఐక్కడనుంచి పోటీచేసిన వి. జె. వి. నగరశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కరుణాకర్ 2696 ఓట్లు దాగా, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. ఎస్. రెడ్డి తన సమీప ప్రత్యర్థి శ్రీ కరుణాకర్‌పై 1221 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

తెలుగుదేశం నగరశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ బ్రహ్మచారి గౌలిపురా డివిజన్‌లో పరాజయం పొందగా, పార్టీ నగరశాఖ కార్యవర్గ సభ్యుడు శ్రీ ఆర్. రామకృష్ణారెడ్డి రామ్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెసు అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

శ్రీ రామకృష్ణారెడ్డి 11వ అసెంబ్లీ యెన్నికలలో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి వోడిపోయారు.

నారాయణగూడ నుంచి పోటీ చేసిన బి.జె.పి. నగర మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి పి. విజయలక్ష్మి తెలుగుదేశం అభ్యర్థి శ్రీమతి రాజం గణేశన్‌ను వోడించారు.

పద్మారావు నగర్ డివిజన్ నుంచి పోటీచేసి వోడిపోయిన రాష్ట్ర యువజనతా అధ్యక్షుడు శ్రీ యం. పాండు తన సదుపాయి రాజీనామా చేయడం గమనార్హం.

పోటీచేసిన కాంగ్రెసు పార్టీ నగర నాయకులలో అరుగురు గెలుపొందిన నగరశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కృష్ణారావు జవహర్ నగర్‌లో ఓడిపోయారు.

పంజాగుట్టలో నగర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నారాయణ, దోమల్‌గూడలో ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. మల్లేశ్, హిమ్మత్‌గంజ్ మోండాలో సంయుక్త కార్యదర్శి శ్రీ పద్మారావు, చిక్కడపల్లిలో కార్యదర్శి శ్రీ ఈశ్వరరెడ్డి, సోమాజిగూడలో కార్యవర్గం సభ్యుడు శ్రీ లక్ష్మణయాదవ్, రామ్‌నగర్‌లో ఉపాధ్యక్షుడు శ్రీ సయీద్‌బకర్‌హుస్సేన్ ఘనవిజయం సాధించారు.

ఇది యిలా ఉండగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు సైకిల్‌పై ప్రచారం చేసిన హిమాయత్‌నగర్‌పార్టీ అభ్యర్థి లలోక్ యాదవ్‌ను ట్యాబ్లెట్ పెట్టెలను గుంజుడని పోలీసులపై దౌర్జన్యం చేశారన్న ఆరోపణపై మొన్న అరెస్టు చేసిన విషయం తెలిసిందే. పైగా ఈ అభ్యర్థి నియోజకవర్గంలోనే అధికార పార్టీ నగరశాఖకార్యాలయం ఉండడంవిశేషం.

కొన్ని ఫలితాలు

ముల్లాన్ పాషా డివిజన్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీ ఉస్మాన్ షహీద్, జోసర్ గూడాలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. ఆర్. మల్లేశ్, రామ్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సయీద్ బకర్ హుస్సేన్, హుస్సేని ఆలంలో మజ్లిస్ అభ్యర్థి శ్రీ ఎం.ఎ. గఫార్, చార్మినార్ డివిజన్‌లో మజ్లిస్ పార్టీకి చెందిన శ్రీ పలాం గౌస్‌ఖాన్‌లు గెలుపొందారు.

దూద్‌బౌలిలో మజ్లిస్‌పార్టీ అభ్యర్థి శ్రీ ఎం.ఎ. బసీర్, ఎర్రగడ్డలో మజ్లిస్ అభ్యర్థి శ్రీ దానిమియా, విజయనగర్‌లో మజ్లిస్ అభ్యర్థి శ్రీ ఎం.ఎ. బసీర్ చింతలబస్తీలో మజ్లిస్ అభ్యర్థి శ్రీ కె. ప్రభాకరరావు, పత్తర్‌ఘట్టీలో మజ్లిస్ అభ్యర్థి శ్రీ అబ్దుల్లా బిన్‌హాలీదాలియా, జహోదీపురాలో మజ్లిస్ అభ్యర్థి శ్రీ గులాం సుహానుద్దీన్‌లిద్దరు ఎన్నికయ్యారు.

నీలాకాబ్‌బాగ్ శ్రీ ఎం.ఎ. నసర్ (మజ్లిస్) కార్పొరేటర్ శ్రీ యం. మస్కీన్ (మజ్లిస్) బోలక్‌పూర్ శ్రీ రహమత్ అలీ (ఇండిపెండెంట్) మెహిదీపట్నం శ్రీ కె. కృష్ణారావు (భా.జ.పా.) రహీంపురా శ్రీమతి ఉర్మిళాదేవి (కె. దే.) బాలాపేట శ్రీ కె. విశ్వనాథ్ (కె. దే) హసేడుపల్లి శ్రీరాచెర్లంటరావు(కె.దే) భాదీపురాలో అమేషా నూర్జాన్ (మజ్లిస్) గెలుపొందారు.



14వ తేదీబిందరు నుండి కోనూరు వెళ్ళే ప్రైవేటు బస్సు దొడ్ల పాలెంలోకు యివకల చెట్టుకు కొట్టుకుని ప్రమాదానికి లోనయినందున ముగ్గురు చనిపోయారు. 29 మంది తీవ్రంగాను, మరో 30కి పైగా స్వల్పంగా గాయాలకు లోనయినారు.

బాధఏమీలేదు:చంద్రబాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : హైదరాబాద్ నగరపాలక సంఘం ఎన్నికలలో తెలుగుదేశం పోటీచేయకపోవడం, మిత్రపక్షంతో సంబంధాలు తెంచుకున్నామనే వార్త ఏమీ తమకు లేదనీ, మన తత్వశక్తులతో తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందనీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. చంద్రబాబు నాయుడు నిన్న సాయంకాలం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పాడు.

ఎన్నికలలో తె. దే. పా. ఓటమి నంతోషంతో అంగీకరిస్తున్నామనీ, నగర పాలక సంఘంలో ఎవరు అధికారంలోకి వచ్చినా, తమపార్టీ నిర్మాణాత్మక సహకారాన్ని అందచేస్తుందనీ శ్రీ చంద్రబాబు అన్నాడు.

పోలింగ్ సరళింపు వార్డులు ఇచ్చి పోలింగ్ జరిపితేనే ఎన్నికలు న్యాయంగా జరిగి పవిత్రమవాడు ఎన్నిక అవుతాయని, అందుకుగాను ఎన్నికల కమిషనర్‌కు విజ్ఞప్తి చేయగలమనీ ఆయన అన్నాడు. పోలో వర్ధతి రాష్ట్ర మంతటికీ విస్తరించవలసిన తమకు అభ్యంతరంలేదని ఆయన చెప్పాడు.

తిరిగి పోలింగ్ జరపాలని డిమాండ్ చేసిన పార్టీలు తమ ధోరణి ఎందుకు మార్చుకొన్నవో ప్రజలు అర్థం చేసుకోవాలని శ్రీ చంద్రబాబు నాయుడు కోరాడు. ఈ ఎన్నికలలో వోటింగ్ సక్రమంగా జరుగలేదు కనుక ఎన్. టి. ఆర్ ప్రతిష్ఠ తగ్గిందనటానికి వీలులేదని ఒక ప్రశ్నకు శ్రీచంద్రబాబు బదులుచెప్పాడు. ఈ వేళకూడా తమపార్టీ కార్యకర్తలపై దౌర్జన్యాలు సాగుతూనే ఉన్నాయనీ, గూండాలు స్వైర విహారం చేస్తున్నారనీ, తమ కార్యకర్తలకు రక్షణ కల్పించాలనీ శ్రీ చంద్రబాబు పోలీస్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

మీడ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన తరువాత జరిగిన ఎన్నికలలో పార్టీఓటమి చెందటంపై మీ అభిప్రాయం ఏమిటని అడుగగా "మా సర్వశక్తులూ కేంద్రీకరించి ఎన్నికలలో పోరాడాము. అంతకంటే ఏమిచేయగలమూ" అని ఆయన అన్నాడు. నగరంలో రవుడీ శక్తులు కారణంగా ఇట్లా జరిగిందనీ, పోలీసులు శాంతిభద్రతలను కాపాడగలిగారు గాని, రిగ్గింగ్ నిరోధించలేకపోయారనీ శ్రీ చంద్రబాబు అన్నారు.

మేయర్ ఎన్నికలో కాంగ్రెసు [ఐ] వైఖరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : నగర మేయర్‌ను ఎన్నుకోవడంలో కాంగ్రెసు (ఐ) మజ్లిస్‌తో పొత్తు పెట్టుకుంటుందా అని రాష్ట్ర కాంగ్రెసు (ఐ) అధ్యక్షుడు శ్రీ వెంగళరావును ప్రశ్నించగా పార్టీ కార్యవర్గం ఈ విషయాన్ని చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటుందన్నారు.

అన్ని డివిజనులకు తిరిగి ఎన్నికలు జరపాలని మీ పార్టీ కార్యదర్శులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీ డి.మనుస్వామి ప్రకటన చేశారు. కదా అనో అతగ్గా మావారికి తెలియకోయిచ్చారు అని శ్రీ రావు చెప్పాడు.

పోలింగ్ ముందురోజు శ్రీ ఎన్. టి. ఆర్. ఆకాశవాణి, దూరదర్శన్‌లద్వారా ప్రజలకు విజ్ఞప్తిచేయడంవల్ల శ్రీ వెంగళ్రావు తీవ్ర ఆక్షేపణ తెలియజేశారు. ఇందుకు అనుమతించిన ఆకాశవాణి, దూరదర్శన్ అధికారులపై కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి వారిని సస్పెండ్ చేసేంతవరకు ఊరుకోనని ఆయన ఆవేశంగా అన్నారు.

ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా శ్రీ అర్జునరావు ప్రచార సాధనాలద్వారా విజ్ఞప్తి చేయాలి తప్ప ఎన్నికలలో పోటీ చేసే ఒక పార్టీ అధ్యక్షుడు ప్రసంగించడం శోచనీయమని ఆయనఅన్నాడు ఇందుకు ఢిల్లీలోగల ప్రచార సాధనాల అధికారులు అనుమతి ఇచ్చారని తెలిసిందనీ, ఈ విషయమై ప్రధానికి ఫిర్యాదు చేయదలిచామని ఆయనచెప్పాడు.

విధాన పరిషత్ హాలులో కార్పొరేషన్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 17: కార్పొరేషన్ సమావేశాలు జరపడానికి విధాన పరిషత్‌హాలును కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించిందని నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ అర్జునరావు నిన్న విలేఖరులకు తెలియజేశాడు.

అయితే కార్పొరేషన్ సమావేశాలకు హాలుతో పాటు మరికొన్ని కార్యాలయాల కోసం భవనాలను నిర్మించవలసి ఉంటుందని ఆయన చెప్పారు. ఇందుకు ప్రస్తుతంఉన్న కార్పొరేషన్ కార్యాలయం అనుకొని భవనాలను కట్టే ప్రతిపాదన ఉందని చెప్పారు.

నూతన కార్పొరేషన్ సమావేశం 30 రోజులలోగా జరిపి మేయర్‌ను ఎన్నుకోవలసి ఉంటుందని అందుకోసం కమిషనర్ స్థాయిలో నోటిఫికేషన్ జారీ చేయవలసి ఉంటుందని ఆయనచెప్పారు.

ఎస్.జి.పి.సి. అధ్యక్ష పదవికి త్రోహ్ రాజీనామా

అనంద్‌పూర్‌సాహెబ్, ఫిబ్రవరి 17: పంజాబ్‌ముఖ్యమంత్రి ఎస్.ఎస్.బర్నాలా ఆశీర్వాద అధ్యక్షుడు కూడా కనుక ఆయనకు తన రాజీనామాను సమర్పించానని ఎస్.జి.పి.సి. అధినేత శ్రీ జి.ఎస్. త్రోహ్ నిన్న వెల్లడించాడు.

తాను ఎస్.జి.పి.సి. అధినేత పదవికి రాజీనామా చేశానని, సిక్కువంథ్ సమైక్యత దృష్ట్యా ఈపని చేస్తున్నానని బ్రహ్మాండమైన సరబత్ ఖాల్సా మహాసభలో శ్రీ త్రోహ్ చెప్పారు.

నేను పార్టీకి విశ్వాసపాత్రుడైన కార్యకర్తను. పార్టీ ఉత్తరువులను, సూచనలను పాటిస్తాను అని ఆయన అన్నారు.

పబ్లిక్ రంగసంస్థల త్రైపాక్షిక బృందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : 7వ ప్రణాళికకు కేంద్ర పబ్లిక్ రంగ సంస్థల నుండి వనరులను సమీకరించడంలో ప్రభుత్వానికి సాయపడేందుకు కార్మిక మంత్రిత్వశాఖ కార్మికశాఖ కార్యదర్శి అధ్యక్షతన ఒక త్రైపాక్షిక బృందాన్ని ఏర్పాటు చేసింది.

భారత కార్మిక సమ్మేళనం సిఫారసుల మేరకు ఈ బృందం ఏర్పాటు చేయబడింది. దీనిలో అధికారవర్గాలున్నాయి. రు. 25000 కోట్ల పెట్టుబడిగల పబ్లిక్ రంగ సంస్థల నుండి ప్రణాళిక వనరుల సమీకరణలో ప్రభుత్వానికి సాయపడేందుకు, ఒక త్రైపాక్షిక సంఘం ఏర్పాటు చేయబడాలని ఆ సమ్మేళనం సిఫార్సు చేసింది.

17 మంది సభ్యులుండే ఆ బృందంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు ముగ్గురు పబ్లిక్ రంగసంస్థల ప్రతినిధులు ఏడుగురు. కార్మిక సంస్థల ప్రతినిధులు ఉంటారు. కార్మిక మంత్రిత్వశాఖ ప్రతినిధులు, పరిశ్రమల మంత్రిత్వశాఖలోని పబ్లిక్‌రంగశాఖ ప్రతినిధులు ప్రణాళికా సంఘ ప్రతినిధులు అందులో ఉంటారు.

ఈ బృందంలో భారత ఉక్కు సంస్థ (ఒకరు) బి హెచ్ ఇ ఎల్, హెచ్ఎంటి ఎల్ (ఒకరు) భారత ఎరువుల కార్పొరేషన్, జాతీయ ఎరువులసంస్థ, రాష్ట్రీయ రసాయనాల ఎరువుల సంస్థ (ఒకరు) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఆయిల్ ఇండియాలిమిటెడ్ (ఒకరు) ఎయిరిండియా, ఇండియన్‌ఎయిర్‌లైన్స్, అంతర్జాతీయ విమానాశ్రయసంస్థ(ఒకరు) కోల్ ఇండియా, జాతీయ ధర్మల్ పవర్ కార్పొరేషన్, నైవెలి లిగ్నైట్ కార్పొరేషన్ (ఒకరు), భారత సిమెంటు కార్పొరేషన్ (ఒకరు) ప్రతినిధులుగా ఉంటారు.

కార్మిక సంస్థల్లో ఐ. ఎన్. టి. యు. సి.కి 2 స్థానాలు, బి. ఎం. ఎస్., హెచ్. ఎం. ఎస్., సి. ఐ. టి. యు., ఎ. ఐ. టి. యు. సి. నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్‌కు ఒక్కొక్క స్థానం ఈ బృందంలో ఉన్నాయి.

పతాన్‌కోట వద్ద సినిమా హాలు యజమాని ఇల్లు ప్రేల్చ విఫల యత్నం

గుర్‌దాస్‌పూర్, ఫిబ్రవరి 17 : గుర్‌దాస్‌పూర్ జిల్లాలోని పతాన్‌కోట వద్ద ఒక సినిమాహాలు యజమాని ఇంటిని ప్రేల్చి నేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చేసిన ప్రయత్నం విఫలమయిందని పోలీసులు తెలిపారు.

దుండగులు ఆ యింటిపై రెండు చేతి బాంబులను, రెండు టి.యన్.టి. బాంబులను విసిరారు. ఇంటిలోని వారెవరూ గాయపడలేదని పోలీసులు చెప్పారు.

గతవారంలో ఈ యింటిని ప్రేల్చివేయాలని హెచ్-ఎన్-36 చేతిబాంబులు మూడింటిని, రెండు డెటోనేటర్లను పారిపెట్టారు. అని ప్రేలి ఒక ఖాళీ సిలిండర్ నిండి, వొక గదిని ధ్వంసం చేశాయి.

సినిమాహాలు యజమాని తనకు బెదిరింపు ఉత్తరాలు చాలా వచ్చాయని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

61మంది శ్రీలంక సైనికులు హతం

నుద్రాసు, ఫిబ్రవరి 17 : గత రెండు రోజులుగా జరిగిన తుపాకుల పోరాటలలో 61మంది శ్రీలంక సైనికులను తమిళ తీవ్రవాదులు చంపారని ఇక్కడి ఈలం వర్గాలు పేర్కొన్నాయి.

ముగ్గురు లెఫ్టినెంటులు, 8 మంది నాన్‌కమిషన్డ్ అధికారులు, ముగ్గురు సార్జెంట్‌లతో సహా 55మంది సైనికులను ఆపాన్కి 50 కి. మీ దూరంలోగల కురింజతీవు వద్ద హెలోసైటర్స్‌తో కాల్చివంపామని తమిళ ఈలం విముక్తి సంఘం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఒక హెలో శిబిరంపై ధాడి చేయటానికి సైనికులు 4 వాహనాలలో వచ్చారు. దాని తీవ్రవాదులు ఆటోమాటిక్ ఆయుధాలను,రాకెట్లతోనడుపబడు బాంబులను విసిరి వారిని నాశనం చేశారని ఆ ప్రకటన వెల్లడించింది.

మొన్న మన్నార్ సమీపంలోనిమూడు లోర్రీలవద్ద తమిళపోడలపై ధాడిచేసిన సైనికులను వారు త్రిప్పికొట్టి 6గురు సైనికులను వధించారని తమిళ ఈలం విముక్తి టైగర్లు (ఎల్.టి. టి. ఈ) ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

తిరుచ్చిలో విషవాయు నిర్గమనం : ఒకని మృతి

తిరుచనాపల్లి, ఫిబ్రవరి 17 : ఇక్కడి భారత డ్రగ్ ఫిడ్యుట్ పరికరాల సంస్థ (బి.హెచ్.ఇ.ఎల్)కు చెందిన, ఇండస్ట్రియల్ రీసెర్చ్ కేంద్రంలో కార్బన్ మోనాక్సయిడ్ టాంకు గదినుంచి వాయువు లేదా గ్యాస్ బయటపడగా ఒక వ్యక్తి మృతిచెందటం, ముగ్గురు తీవ్రంగా బాధితులు కావటం జరిగింది.

ఈ గ్యాస్ టాంక్‌ను పరిశోధన కేంద్రపు సిబ్బంది కార్మికులు లేదా ఉద్యోగులు శుభ్రంచేస్తూ వుండగా, గ్యాస్ బయటకు వచ్చింది.

తంగిచేలు, పాల్‌రాజ్, గోపాల్, కమూరుద్దీన్ అనే యీ ఉద్యోగులను ఆ సంస్థకి చెందిన అగ్నిమాపక సిబ్బంది గ్యాసు పొగనుంచి కాపాడి, తర్వాత బి. హెచ్. ఇ. ఎల్. ఆస్పత్రికి తరలించారు.

ఆస్పత్రిలో కమూరుద్దీన్ చనిపోయాడు. మిగిలిన ముగ్గురి పరిస్థితి విషమంగా వుంది.

తిరువారంబూరు పోలీసులు, కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు జరుగుతున్నది.

రామజన్మభూమి తీర్పు కొట్లాటలు : ఇద్దరి మృతి

షియోర్, ఫిబ్రవరి 17 : రామ జన్మభూమి తీర్పుపై యిరువర్గాలమధ్య చెలరేగిన కొట్లాటల్లో యిద్దరు మరణించి, 30 మంది గాయపడిన కారణంగా కనిపిస్తే కాల్చివేసే ఉత్తరువులతో 24 గంటల కర్ఫ్యూ విధించబడింది.

మొదటి సంఘర్షణలో తీర్పుకి అనుకూలంగా జరిగే ఊరేగింపుపై ప్రత్యర్థులు రాళ్ళు, కత్తులు, తుపాకులతో దాడిచేసి దుకాణాలు, వాహనాలు దోచుకొని తగులబెట్టారు.

ఇక్కడి చేవల మార్కెట్ వద్ద ఒక వ్యక్తి మృతిచెందగా మరో యిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఒక స్త్రీపైకి కత్తితీసినగా ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడినవారిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

కంటోన్మెంట్ ప్రాంతంలో అమిత ఉద్రిక్తత నెలకొంది కాని పరిస్థితి అదుపులో ఉంది.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్ వోరా, సీనియర్ పోలీసు అధికారులు, రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ జె పి శాస్త్రి అక్కడిపరిస్థితిస్వయంగా తెలుసుకోటానికి హుటాహుటన వెళ్ళారు.

జాండియాలాగురు శివసేన అధ్యక్షుని కాల్చివేత

అమృత్‌సర్, ఫిబ్రవరి 17 : జిల్లాలోని రెండు ప్రాంతాలలో తీవ్రవాదులు ఒక శివసేన నాయకుని కాల్చిచంపి, ఒక వ్యాపారిని తీవ్రంగా గాయపరిచారు.

ఇక్కడికి 18 కి.మీ. దూరానగల జాండియాలాగురువద్ద ఆ శాఖ శివసేన అధ్యక్షుడు శ్రీ చమన్‌లాల్(30)ని ముగ్గురు తీవ్రవాదులు కాల్చి చంపారు. ఆయన ఆ సమయంలో తన దుకాణాన్ని మూసివేయబోతున్నాడు. ఆయన అక్కడికక్కడే మరణించాడు.

రెండవ సంఘటనలో పోష్ బసంత్ ఎవెన్యూవద్ద స్టెన్‌గన్‌లుధరించిన యిద్దరు తీవ్రవాదులు స్థానిక వ్యాపారి శ్రీ సర్‌నామ్ అరోరా(35)పై కాల్పులు జరిపారు.

మరో రోజు వేచిచూడండి: కరుణాకరన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : కేరళ రాష్ట్ర శాసనసభకు మధ్యంతర ఎన్నికలపై మరొక రోజు సహనించండి అని ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇక్కడి సమావేశం కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ బృందం సమావేశానికి హాజరవటానికి శ్రీ కరుణాకరన్ నిన్న రాత్రి ఇక్కడకు విచ్చేశాడు. సమావేశం కేరళ రాజకీయ పరిస్థితిని చర్చించనున్నది.

ఎస్.ఆర్.టి.సి. సమ్మె

లించారు.

హిందూసాగరంలో అగ్ర రాజ్యాల పోటీ బెడద

ఐ. ఎన్. ఎస్. విక్రాంత్ నుంచి ఫిబ్రవరి. 17 : అగ్రరాజ్యాల పోటీలు, తగాదాలు సాగుతూ వుండటంతో హిందూమహా సముద్రం ఇంకా, కల్లోల ప్రాంతంగానే వుంటున్నదని, ప్రధానమంత్రి శ్రీరాజీవ్ గాంధీ నేడుహెచ్చరించారు. అయితే, ఆ తగాదాలకు మనం ఏ విధంగాను కారకులం కాదని ప్రధాని స్పష్టం చేశారు.

భారత నౌకాదళం అధికారిక మానాన్ని కులనూ ఉద్దేశించి ఐ. ఎన్. ఎస్. విక్రాంత్ రజతోత్సవాల సందర్భంగా, అయన మాట్లాడుతూ, నౌకాదళంకి ఇతోధికంగా బాధ్యత వుందనీ హిందూమహాసముద్రంలో శాంతి మండలం ఏర్పడేదాకా యిదిఅంతేలేనని, స్పష్టంచేశారు. భారత నౌకాదళకివున్న యుద్ధనౌకలలో విక్రాంత్ అన్నిటికంటె పెద్దది.

అగ్నేయఆసియాలో విమానవాహక నౌక యిది ఒక్కటే, సహాయపంత్రులు శ్రీయుతులు అరుణ్‌సింగ్, సుఖరామ్‌లతో పాటుప్రధానమంత్రి అనేక ఉత్సాహజనకమైన నౌకాదళ విన్యాసాలను తిలకించారు.

25 ఏళ్ళుగా ఈ వళాక నౌక ఒప్పిన అద్భుత సేవను ప్రధాని ప్రశంసించారు.

ఒక స్మారక తపాలా బిళ్ళను, సంస్మరణ సంచికను కూడా ప్రధాని విడుదల చేశారు.

దేశానికి స్వతంత్రత్వం వచ్చినప్పుడు, భారత నౌకాదళం చాలా చిన్నది, నౌకాదళాన్ని పెంపొందించే అవసరాన్ని గుర్తించిన పండితనెహ్రూ 15 ఏళ్ళలో నౌకాదళం శక్తిని అనేక రెట్లుపెంచారు. అని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి విజ్ఞప్తికి తెచ్చారు.

సముద్రాలపై అదుప

నిడదవోలులో లైన్స్ ప్రాంతీయ సమావేశం

నిడదవోలు, ఫిబ్రవరి 17 : స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కె. యన్. కె. లైన్స్ ఆడిటోరియంలో 324 ఎ1 లోని 3వ ప్రాంతీయ సమావేశం వైభవంగా జరిగింది. క్లబ్ అధ్యక్షులు శ్రీ నుంకవల్లి గణేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ గారపాటి వెంకటేశ్వరరావుకు స్వాగతమిచ్చారు. ప్రాంతంలోని 12 క్లబ్‌లనుండి విశేష సంఖ్యలో ప్రతినిధులు విచ్చేశారు. డి. డి. గవర్నరు శ్రీ వి. కనకరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీ వి. కనకరాజు

కోశాధికారి శ్రీ రొంగల చల్లారావు ప్రమాణపత్రం చదివారు. వనితాలియా సభ్యులు ప్రార్థన బృందగానం చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బూర్గు వల్లి లక్ష్మీపతి ప్రసంగిస్తూ నిడదవోలు క్లబ్ అన్ని రంగాలలోనూ అత్యున్నత పరిణామాలు సాధించిందని లైనింగే యిది గర్వకారణమని ప్రశంసించారు.

ఉపాధ్యక్షులు శ్రీ వి. కె. వి. రెడ్డి ముఖ్య అతిథి శ్రీ కనకరాజును సదస్యులకు పరిచయం చేశారు.

అనంతరం జోన్ చైర్‌మన్‌లు ముగ్గురు, మహిళా చైర్‌మన్ డా॥ కాంచన మాల, 12 క్లబులనుండి వచ్చిన క్లబ్బు అధ్యక్షకార్యదర్శులు తమ తమ క్లబుల కార్యకలాపాలు వివరించారు.

లైన్ శ్రీ కొత్తపల్లి ప్రసాద్ క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులిచ్చారు.

లక్కీడిప్పు నిర్వహించారు. వయోవృద్ధులైన శ్రీ గ్రంధి సూర్యరాజును సత్కరించారు.

అత్యుత్తమ జోన్ చైర్‌మన్‌గా డా॥ యం. ఎ. వర్మనాథం, క్లబ్బు అధ్యక్షులుగా ఆకిపీడుకు మోమెంటో అందచేశారు.

వివిధరంగాలలో అత్యుత్తమ సేవలందించిన లైను సభ్యులకు సుమారు 150 మొమెంటో లందచేశారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ కొత్తపల్లి రవికుమార్ వందనసమర్పణ చేశారు.

పత్రికా విలేఖర్లను సన్మానించారు. యీ సమావేశం సందర్భంగా వివిధరకాల స్టాల్సు తెరచి ప్రదర్శన నిర్వహించారు. (క)

కొవ్వూరు, భద్రాచలం రైలుమార్గానికి నిధుల కొరత

కొవ్వూరు, ఫిబ్రవరి 17: కొవ్వూరు-భద్రాచలం రైలుమార్గం నిర్మాణానికి సర్వే పూర్తి అయి చాలా కాలమైనా నిధులు పరిమితంగా వుండుటవలన నిర్మాణం ప్రారంభించబడలేదని, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వి. కె. శ్రీనివాసన్ అన్నారు.

కొవ్వూరు రైల్వేస్టేషన్ తనిఖీ నిమిత్తం ప్రత్యేక రైలులో శ్రీ శ్రీనివాసన్ యిక్కడకు వచ్చారు. స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీ వి. నాగేశ్వరరావు, ఆంధ్రా షుగర్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. నరేంద్రనాథ్ చౌదరి ప్రభృతులు శ్రీ నివాసన్‌కు స్వాగతం పలికారు.

కొవ్వూరు - రాజమండ్రిల మధ్య గోదావరి నదిపై నిర్మించదలచిన మూడవ రైలు బ్రిడ్జి నిర్మాణం కంటాక్టరు యిచ్చిందివలన ప్రస్తుతం ఆగిపోయిందని యిటీవల కొత్త కంట్రాక్టరును నియమించామని ఒక నెలలోపులో నిర్మాణపు పని ప్రారంభించబడునని శ్రీనివాసన్ చెప్పాడు.

నిడదవోలులో సర్పవరం రోడ్డుమీద గల రైల్వేగేటు స్థానే వంతెననిర్మాణంకు రైల్వేశాఖ సిద్ధంగా వుందని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంకోసం వేచివుందని కూడా శ్రీ శ్రీనివాసన్ తెల్పారు.

కొవ్వూరు స్టేషనులో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలని పలు సంఘాలు రైల్ మిల్లర్లు అసోసియేషను తరపున శ్రీ నార్కిమిల్లి రామచంద్రరావు: రైల్ సంఘంవారు, శ్రీ కంతమని శ్రీ హరిరావుతోపాటు పలు సంఘాలు శ్రీ శ్రీనివాసన్‌కు మెమొరాండం సమర్పించగా నిలుపుదలను గూర్చి పరిశీలిస్తామని హామీనిచ్చారు.

కొవ్వూరు నుండి బియ్యాన్ని ఎగుమతి చేయుటకు వ్యాగనులు సక్రమంగా సరఫరా చేయక పోవుటవలన పరిశ్రమలు రద్దవుతున్నాయని, అందువలన మిల్లర్లకు కావలసిన తక్కువ సంఖ్యలో కూడా వ్యాగనులను సరఫరా చేయాలని, ముందుగా రిజిష్టరు చేసికొని వ్యాగనలను సరఫరా చేయాలని కొవ్వూరు రైసు మిల్లర్ల సంఘ అధ్యక్షులు శ్రీ నార్కిడి మిల్లి రామచంద్రరావు, శ్రీ ఎన్. వెంకట్రాజు జనరల్ మేనేజరు శ్రీ శ్రీనివాసన్‌ను కోరగా వెంటనే తగిన చర్య తీసుకొంటానని హామీనిచ్చారు.

గోదావరి ఎక్స్‌ప్రెస్, కోణార్క్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లకు కొవ్వూరులో బెర్తులు పెంచాలని జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ కె. ఎస్. యం. జాన్, కాకినాడ-విజయవాడ పాసింజర్ ఫ్యాసింజరుకు డీజిలు యింజను వేయాలని, కోణార్కును కొవ్వూరులో నిలుపుదల చేయాలని, నట్టణ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ జి. ప్రసాదరావు, దాగల్లు రైల్వేస్టేషన్‌వద్ద దక్షిణ క్యాబిన్ వద్దనున్న రైల్వే గేటుకు గేట్‌మెన్ లేక పోవుటవలన రైతులు యిబ్బంది పడుతున్నారని, గేట్‌మెన్‌ను నియమించాలని మల్లవరంకు చెందిన శ్రీ కోదూరిచిన వెంకటరావు స్టేషను పరిసరాలలో చెట్లను నాటాలని శ్రీ కె. శ్రీ హరిరావు, కొవ్వూరులో మెయిలును నిలుపుదల చేయాలని పట్టణ ప్రెస్ యూనియన్ సమన్వయసంఘ అధ్యక్షులు శ్రీ సి. హెచ్. రామానుజాచారి నిడదవోలు నుండి భీమవరం వెళ్ళే 458. 528 నెంబర్లుగల రైళ్ళ వేళలు మార్చాలని శ్రీ రామమోహనరావు జనరల్ మేనేజరు శ్రీ శ్రీనివాసరావును కోరారు.

నిడదవోలు - రాజమండ్రిల మధ్య ప్రతి రోజూ భోగీలులేకుండా తిరుగుతున్న రైలు ఇంజనును గూర్చి విలేఖర్లు జనరల్ మేనేజరును ప్రశ్నించగా, రిపేరు నిమిత్తం తిరుగుతుందని. ఆ ప్రశ్నకు దాట వేయుటకు డివిజనల్ మేనేజరు ప్రయత్నించగా ప్రతి రోజూ రిపేరా? అని విలేఖర్లు ప్రశ్నించారు. ఆ యింజనుకు భోగీలు అమర్చి రాజమండ్రి-భీమవరం మధ్య నడపమనివిలేఖర్లుకోరారు. ఆ యింజను నిడదవోలులో భోగీలను వదిలిపెట్టి తొగ్గుకోసమై రాజమండ్రి వచ్చి సురల నిడదవోలు వెళుతుందని అలాకాకుండా భోగీలతోసహా రాజమండ్రి వచ్చి వెళ్ళితే ప్రయాణీకులకు సౌకర్యముగా వుంటుందని కోరారు. (క)

శ్రీ రేకపల్లి గాత్ర కచేరీ

అమలాపురం, ఫిబ్రవరి 17: ఇక్కడ ఇటీవల మూడురోజులపాటు శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు అత్యంత వైభవంగా శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ కోనసీమ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యాన జరిగాయి.

కార్యక్రమాలను, మధురగాయకరత్న, శ్రీ రేకపల్లి శ్రీనివాసమూర్తి పూజా కార్యక్రమంతో ప్రారంభించగా దాదాపు 200 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు. చివర రోజున ముగ్గురు కళాకారులకు సన్మానంజరిగింది. శ్రీ కొత్తలంక కామేశ్వరరావు (వాయులీనం), శ్రీ వనుపులేటి సత్యనారాయణ (సన్నాయి), శ్రీ మానేపల్లి సూర్యనారాయణ (దోలు) లను ప్రముఖ కవి శ్రీ కన్నెబోయిన వెంకటేశ్వరరావు సన్మానించారు.

ముఖ్యఅతిథి శ్రీ కన్నెబోయిన వెంకటేశ్వరరావు 1974 నుండి ప్రతి సంవత్సరం ఆంధ్ర వాగ్గేయ కళాకారులను సన్మానిస్తున్న శ్రీ రేకపల్లి శ్రీ నివాస మూర్తి కృషిని అభినందించారు.

అనంతరం ప్రముఖ సంగీత విద్వాంసులు "సంగీత సాహిత్య భూషణ" శ్రీ రేకపల్లి శ్రీనివాసమూర్తి గాత్ర సంగీత కచేరి అత్యంత ఆర్తిగా మూడు గంటల పాటు జరిగింది. "నీదావలే" కమాస రాగం, "మనవి ఆలకింప రాదటే" నళినీకాంత రాగం, "నిదయరాదా" వసంత భైరవి, "శ్రీరామ పాదమా" అమృతవాహిని రాగం, శివశివ అనరాదా పంతువరాళి రాగం, "నగుమోమూ కనలేమీ" అభేదిరాగం, నన్నువిడిచి కదరకురా "రీతిగౌళ రాగం" ప్రత్యేకుల నిలబడి ఖరహరప్రియ రాగం నీవల్ల గుణదోషమేమీ (కాపీరాగం) "హరిదాసులు వెరలిన" యమునా కళ్యాణిరాగం "క్షీరసాగర విహార" ఆనందభైరవి రాగం, "నీకా కళ్యాణమే వైలోగమే" శంకరాభరణం రాగం మొదలైన అనేక త్యాగరాజ స్వామివారి కీర్తనలు ఆలపించి, సాహిత్యభావం పోషిస్తూ పాడాడు. కచేరీ రసజ్ఞులను అలరించింది. (క)

నిడదవోలు ఓవర్‌బ్రిడ్జిలు : రైల్వే అధికారి వివరణ

నిడదవోలు, ఫిబ్రవరి 17 : దక్షిణ మధ్యరైల్వే జనరల్‌మేనేజరు శ్రీ వి. కె. శ్రీనివాసన్ రాకసందర్భంగా యేర్పాటైన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఈస్టు కోస్టు నిడదవోలులో ఆపాలని కోరగా, యిట్టి నిడదవోలులో 10వున్నవని. అట్లన్ని చోట్ల ఆపుతూపోతే బండికి 3 గంటలు ఆదనపుకాలం కావాలని అప్పుడుదాని సూపర్‌ఫాస్టు అర్థంపోతుందని చెబుతూ, నిడదవోలు జంక్షన్‌కనుక అవకాశం వుందేమో పరిశీలిస్తామన్నాడు.

వచ్చే ఏప్రిల్‌లో ప్రారంభంకానున్న విశాఖ-కాజీపేట లింకు యెక్స్‌ప్రెస్ నిడదవోలులో ఆపాలనికోరగా తప్పక ఆపుచేస్తామని చెప్పాడు.

నిడదవోలు రైల్వే వోవరుబ్రిడ్జిల విషయం ప్రస్తావించి, రోజుకు యెక్కువ గంటలు గేట్లు మూసివుండుటవల్ల వాహనాలరాకపోకలకుయెక్కువగాఅంతరాయం కలుగుతున్నట్లు తెలుపగా శ్రీ శ్రీనివాసన్ సమాధానమిస్తూ, తమశాఖ యీవిషయం కెప్పటో ఆమోదం తెల్పి సొమ్ము సంజూరుచేసిందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపుటలేదని. రాష్ట్రప్రభుత్వం అంగీకరిస్తే పనెంటనే ప్రారంభమవుతుందని చెప్పాడు. (క)

ప్రముఖ వాణిజ్యవేత్త రామచంద్రరాజు మృతి

పాలకొల్లు, ఫిబ్రవరి 17 : ప్రముఖ వాణిజ్యవేత్త, పశ్చిమగోదావరి జిల్లా బియ్యంమిల్లర్ల సంఘం మాజీ అధ్యక్షుడు, పాలకొల్లు మహిళాకళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీ భూపతిరాజు రామచంద్రరాజు నిన్న ఉదయం పద్రాను ఆసుపత్రిలో మరణించారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. ఈయన మృతికి సంతాప సూచకంగా పాలకొల్లులోను, జిల్లాలోని అన్ని బియ్యం మిల్లులను మూసివేశారు.

భీమవరంలో భారతీయ విద్యాభవన్ స్థానంలో ప్రముఖపాత్ర వహించారు.

మాజీ మంత్రి శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజు, జిల్లాబియ్యంమిల్లర్లసంఘం అధ్యక్షుడు శ్రీ కె. దర్మరాజు, పాలకొల్లు రైసుమిల్లర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు, పాలకొల్లు మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ సి హెచ్. సూర్యారావు, పోరాడుసమితి అధ్యక్షుడు శ్రీ పి. రామరాజు ప్రభృతులు శ్రీభూపతి రాజు మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు (క)

విశాఖ మున్సిపల్ రిజర్వాయర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 17 : అనేక సంవత్సరాలనుంచీ విశాఖ పాతనగరం పౌరులు విరీక్షిస్తున్న ఎ. వి. ఎన్. కాలేజీ వద్ద రిజర్వాయర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 63 లక్షలు మంజూరు చేసినట్లు పని త్వరలో ప్రారంభించబడుతుందని మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రసన్నకుమార్ మహంతి తెలిపాడు. దీనివలన అస్తవ్యస్తంగా పాతనగర ప్రాంతంలో వున్న నీటి సరఫరా పరిస్థితి మెరుగు అవగలదని కూడా శ్రీ మహంతి తెలిపాడు.

రానున్న వేసవిలో పట్టణంలో మంచి నీటి సరఫరా సమస్యను ఎదుర్కొనడానికి పటిష్టమయిన చర్యలు తీసుకోబడుతున్నాయని తెలియచేస్తూ ప్రస్తుతం పట్టణంలో 800 గొట్టపుబావులు వున్నాయని, వచ్చే వేసవిలోగా మరి 150 త్రవ్వే చర్యలు తీసుకోబడతాయని శ్రీ మహంతి తెలియచేశారు. పల్కాపురం నీటిసరఫరా పథకం వచ్చే సంవత్సరాంతానికి పూర్తి అవగలదని దీనివలన పల్కాపురం ప్రాంతానికి 10లక్షల గ్యాలన్లు, హిందుస్థాన్ నౌకానిర్మాణ కేంద్రానికి 10లక్షల గ్యాలన్లు నీరు రోజూ సరఫరా అవగలదని, దీనికి రూ 160 లక్షలు ఖర్చు అవగలదని. దీనికి నౌకానిర్మాణకేంద్రం వారు రూ 60 లక్షలు ఆర్థికసహాయం అందిస్తున్నారని శ్రీ మహంతి తెలియచేశారు.

బ్యాంకు పాస్ బుక్‌లు ఇచ్చి అప్పు పన్న బ్యాంకులో కట్టే పరికొత్తపద్ధతి అమలుపడుతున్నాం అని, దీనివలన బిల్ కలక్టర్ ఇళ్ళకి వెళ్ళి అప్పుపన్ను వసూలుచేసే పద్ధతి విరమించబడుతుందని కూడా కమిషనర్ శ్రీ మహంతి తెలియచేశారు.

శతక రచయిత

చింతా వైకుంఠశర్మ

నిడదవోలు, ఫిబ్రవరి 17 : స్థానిక డి. యస్. వో. వున్నతపాఠశాలలో తెలుగుపండితులుగా పని చేస్తున్న శ్రీ చింతా వైకుంఠశర్మ భక్తిరసమైన శతకాలు రచించాడు. తిరుప్పావై వ్యాఖ్యానంతో పువన్యాశంయిట నీకికి కరతలం మలకం.

దసుర్మాసంలో విశాఖపట్నం వి. హెచ్. పి. వి. దేవస్థానంవారి కోరిక మేర తిరుప్పావై పువన్యాలమలిచ్చి "పువన్యాసప్రవీణ" బిరుదుస్వీకరించాడు.

నిడదవోలు పౌరులు ఆయన పాండిత్యాన్ని గుర్తించి సన్మానాలు చేశారు.

వీరు బాలాత్రిపురసుందరీ శతకం, శ్రీ వెంకటేశ్వరశతకం, షిరిడిబాబా సుప్రభాతం, విశయగణపతి చరిత్ర, సుప్రభాతం, కోటశక్తి అమ్మవారి పూజా విధానం ఆదిగాగల అనేకపుస్తకాలు రచించి, భక్తుల ప్రశంశలందుకున్నారు.

స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అధ్యక్షులు శ్రీ వచ్చిపులను శ్రీశర్మను సత్కరించారు.

బార్యని వేధించిన భర్త అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 17: మరొక స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని, వేధిస్తున్నాడని శ్రీ కొల్లా రామారావు అనే వ్యక్తిపై ఆతడి భార్య పాత వెంకోజీపాలెంకి చెందిన బంగారమ్మ చేసిన ఫిర్యాదుపై పోలీసులు అరెస్టు చేశారు. తన అత్తమామలు కూడా తనని వేధిస్తున్నారని ఆ ఫిర్యాదులో ఆమె పేర్కొంది. ఆమె అత్తమామల్ని కూడా అరెస్టు చేశారు. మూడవ టౌన్ పోలీసు వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముక్తేశ్వరం కళాశాల ఆర్.ఎస్.ఎఫ్. కార్యవర్గం

అమలాపురం, ఫిబ్రవరి 17 : ముక్తేశ్వరం ఎస్.ఎన్.వి.ఆర్. కాలేజీలో ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ కాలేజీ శాఖ స్థాపించబడింది. శ్రీ పి. చక్రవర్తి అధ్యక్షత వహించాడు. తూర్పు గోదావరి జిల్లా రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు అయిన శ్రీ జి. సింహాద్రి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ స్టూడెంటు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ డి.వి. లోక్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఈ సమావేశంలో ఈ క్రిందివారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ వి.అంబేద్కర్, ఉపాధ్యక్షులు శ్రీ కె. నాగసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సత్యనారాయణ, కార్యదర్శి కె. సిద్ధార్థబాబు, కోశాధికారి శ్రీ పి. చక్రవర్తి. పరికొండలు కార్యవర్గ సభ్యులు, శ్రీ ఎం. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

ముమ్మిడివరం మండల భారత రిపబ్లికన్ పార్టీ కార్యవర్గం అధ్యక్షులు శ్రీ బళ్ళ చంద్రరావు, ప్రధానకార్యదర్శి శ్రీ బడుగు శ్రీరాములు, కోశాధికారి శ్రీ పి. వాసేలు.

కాపులేనికోస మండల భారత రిపబ్లికన్ పార్టీ కార్యవర్గం అధ్యక్షులు శ్రీ గిడ్డి దివాకర్, కార్యదర్శి శ్రీ యం. పంజీవరావు (క)

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వార పత్రిక, కలువదాల, దారంజని, ధారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
నగరి	—	చిత్తూరు
బాకరాపేట	—	"
శ్రీకాళహస్తి	—	"
అరగొండ	—	"
రొంపిచర్ల	—	"
పోడాం	—	"
పెనుమూడి	—	"

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రపత్రిక.

మచిలీపట్నం పురపాలక సంఘం
షార్టు టెండరు నోటీసు

ఇ. 1.4151/85 నెం.23/85-86

ఈ పురపాలక సంఘములోని రూ.1,45,350/- విలువ గల వివిధ పనులు నిర్వర్తించుటకుగాను సమోదు కాబడి అర్హత కల్గిన కాంట్రాక్టరుల నుండిసీలుచేసినటెండర్లు తేది27-2-86 సాయంత్రం గం. 4.00ల వరకు శ్రీ కమీషనర్‌చే కాని లేక వారి అనుమతి పొందినవారిచేకాని స్వీకరింపబడి రాబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరుగానున్న టెండరుదార్లు లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును.

టెండరు షెడ్యూలు ఖరీదు తేది.21-2-86లోగా పురపాలక సంఘ బజానాలో చెల్లించి షెడ్యూల్సు తేది. 25-2-86న పురపాలక సంఘ యింజనీరు గారి కార్యాలయము నుండి పొందవచ్చును.

టెండరు ధరావతు 2½ శాతము పురపాలక సంఘ బజానాలో చెల్లించిన రశీదు కాని లేక ఏదేని షెడ్యూలు బ్యాంకునుండి పొందిన క్రాసు చేసిన డిమాండు డ్రాఫ్టుకాని టెండరుతో జతపరచవలెను. చెక్కులు సరియు మని యార్డర్లు అంగీకరింపబడవు మిగిలిన 2½ శాతము దరావత్తు అగ్రిమెంటు ఇచ్చినప్పుడు చెల్లించవలెను.

రాబడిన అన్ని టెండర్లును కాని లేక ఏ ఒక టెండరును కాని ఏ కారణము ఉదహరింపకయే విరాకరించుటకు కాన్సిలు లేక కాంట్రాక్టు కమిటీ వారికి అధికారము కలదు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో పురపాలక సంఘ యింజనీరు గారి కార్యాలయమునుండి పొందవచ్చును.

సం. సి హెచ్. తిరుపతిరావు
కమీషనరు.

భూ సేకరణ ప్రకటన

ఇరిగేషన్ (ప్రాజెక్టు)శాఖ డిపార్టుమెంటు

గవర్నమెంటు మెమోనెం. 182/టిజిపి-86:1 తేది:13.2 86

5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 12-89 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే తెలుగుగంగ ప్రాజెక్టు ప్రధాన కాల్వగట్టు నిర్మాణం నిమిత్తం అవసరమై వుందని, భూ సేకరణ చట్టంలోని 3.7 విభాగాలకింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు (భూ. సే) యూనిట్ - II సంధ్యాలను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువును జారీచేయవలసిందిగా ఆదేశించవలయిందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగంక్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగం (1)/(2)వ ఉపవిభాగంక్రింద ఆంధ్రప్రదేశ్‌గవర్నరుగారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1) వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసినమీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ యూనిట్-II సంధ్యాల కార్యాలయంలో ఉండవచ్చు. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కర్నూలు గ్రామము : అహోబిలం
మండలము: ఆళ్ళగడ్డ రీట్ నం: బారో ఏరియా

సర్వేనం. లేక సబ్ డివిజను నం.	భూమి వివరము	పట్టాదార్ల పేరు అనుభవదార్ల పేరు	తీసుకొనవలసి యున్న భూమి విస్తీర్ణం ఎ.సెం.	సాగు లేక బీడు
184/3	స.పు	సుంకరి పెదనరసింహులు తండ్రి పెదనరసింహులు బేతంవర్ల రామనాథరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి వలి సాహెబ్, దస్తగిరి తండ్రి దుబ్బమోలాలిసాహెబ్	2-99	సాగు
135/1	దేవస్థానం భూమి	మేనేజర్, శ్రీ లక్ష్మీనరసింహ స్వామిదేవస్థానం.అహోబిలం	1-03	"
185/3	"	-డిటో-	1-37	"
183/1	స.పు	మూలెపాటి దత్తయ్య నాగిమల్లయ్య తండ్రిశంకరయ్య	0-64	"
82/3	"	మగాలి లాల్‌చెంగ్‌నాయక్ భోట్కా నాయక్ కిష్టా నాయక్ స్వామినాయక్, రామా నాయక్ తండ్రి చక్రా నాయక్	1-82	"
186/1	ఇనాం పుంజ	మేనేజరు మాదుగాండ లక్ష్మమ్మ దేవత	1-21	"
186/3	"	-డిటో-	2-04	"
187/3	స.పు	శీంం తిరుపాలురెడ్డి తండ్రి కబులిరెడ్డి	1-79	"
		మొత్తము :	12-89	

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

భూ సేకరణ ప్రకటన

ఇరిగేషన్ (ప్రాజెక్టు శాఖ) డిపార్టుమెంటు

జి ఓ.ఆర్‌టి నం.126(Irri) తేది : 13.2.86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన కర్నూలు జిల్లా, ఆళ్ళగడ్డ మండలము, అహోబిలం గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే తెలుగుగంగ ప్రాజెక్టు ప్రధాన కాల్వ లీట్ నం. 5 భవనాని వాగు మళ్ళింపు చేయుట మరియు ప్రధానకాల్వ ఏకతీరము నిర్మాణ నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 1923లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమయ్యింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2వ)ఉపవిభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ రెండవ విభాగము సంధ్యాలకు, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

(ఎ) ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ రెండవ విభాగము సంధ్యాలను ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలముగా నియమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు(4వ)ఉపవిభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: కర్నూలు మండలము: ఆళ్ళగడ్డ
గ్రామము: అహోబిలం రీట్ నం: 5

సర్వే నం. లేక సబ్ డివిజన్ నం.	భూమి వివరము	అనుభవదార్ల పేర్లు	తీసుకోవలసి యున్నభూమి విస్తీర్ణం ఎ. సెం.	సాగు లేక బీడు
31/3	స. పు.	గొల్ల నర్సన్న	2-98	సాగులాయకు ఎ.1-48 వే.శ.పైడు
34/4	"	విశ్వనాథము, పెద్దనరసింహులు	9-33	సాగులాయకు ఎ.5-00 వే.శ.పైడు
35/1/3	"	ఎదురూడు సుబ్బమ్మ భర్త రామనుబ్బుడు	0-69	సాగులాయకు
35/2ని	"	బొల్లా యాశోబు	0-38	"
35/3ని	"	మిద్దె బాలన్న	0-01	"
54/3ని	"	బిక్కల లక్ష్మమ్మ, వెంగమ్మ,శీలంనర్సిరెడ్డి	0-13	"
55/3ని	"	బైసానికృష్ణమూర్తి మైనరు సంరక్షణకర్తతల్లి తిరుపమంమ్మ	2-86	సాగులాయకు వే.శ.పైడు
71/4ని	"	బిల్లా వెంకటయ్య	0-39	"
71/4ఆ	"	-డిటో-	0-25	"
		మొత్తం :	17-02	

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్ 3_287/86 తేది : 30_1_86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, కోట మండలం, వంజివాక గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఇంటివివేశనస్థలములు నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ [సవరణ చట్టం] 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు [1]వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయంగురించి అందుకు సంబంధించినవారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4వ విభాగపు [2]వ ఉప విభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు కోట మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారం మిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4) ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా, నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : కోట గ్రామము : వంజివాక

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణము (ఎకరా)	సాగు భూమి లేక బీడు
21/10	మెట్ట	యరటపల్లి కోటారెడ్డి	0-38	సాగు
11	"	గంజి రామసుబ్బయ్యశెట్టి	0-13	"
12	"	యరటపల్లి కోటారెడ్డి	0-21	"
13	"	అంబటి రామమ్మ	0-44	"
14	"	-డిటో-	0-08	"
		మొత్తం :	1-24	

[సం.] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్.3_11634/85 తేది : 30_1.86

5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ. 5-03

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. మాఘమాస శు. నవమి : మంగళవారం

1986 వ సం. ఫిబ్రవరి 18: మంగళవారం. శు. నవమి : సా. 5-16. రోహిణి: సా. 4-12. వర్జ్యం: ఉ. 7-12 మొదలు 9-00 వరకు. రా. 10-24 మొదలు 12-10 వరకు.

1986వ సం. ఫిబ్రవరి 19 : బుధవారం. శు. దశమి : సా. 7-23 మృగశిర : సా. 6-48. వర్జ్యం : రా. 3.55 మొదలు 5-39 వరకు.

శ్రీ క్రోధననామ సం. మాఘమాస శు. నవమి : 18-2-1986 మంగళవారం

రైతులకు దగ్గరగా మార్కెట్ యార్డ్‌లు

మన రైతులు పండించే పంటలకు గిట్టుబాటుధర వచ్చేటట్లు చేయటానికి మన రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ యార్డుల నిర్మాణం చేపట్టనది. వ్యవసాయోత్పత్తుల వ్యాపారాన్ని క్రమబద్ధీకరణ చేయటం కోసం 1966వ సంవత్సరంలో "ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తుల మరియు పశుగణ మార్కెట్లు" చట్టాన్ని చేయటం జరిగినది ఈచట్టం ద్వారా ధాన్యము, మినుములు, ప్రత్తి, మిర్చి, అరటి, మామిడి మొదలగు ఆహార, వాణిజ్య పంటలను ప్రకటిత పదుకులుగా నిర్ణయించాడు.

ఈ మార్కెట్ యార్డులవలన రైతులకు అనేక ప్రయోజనములు కలుగుతుంది. వాటిలో వేలంపద్ధతి వలన నాణ్యతగల పదుకులకు ఎక్కువ ధర, వెంటనే సొమ్ము చెల్లింపు, అచ్చితమైన తూకం మొదలగునవి ముఖ్య ప్రయోజనములు. అంతే కాకుండా వివిధ రకాల పదుకులు యార్డుకి రావటంవలన వ్యాపారస్తులకి కొనుగోలు అవ్వటం తగ్గుతాయని అన్నిరకాల లావాదేవీలు సమోదు కావటంవలన ప్రభుత్వానికి పన్నులు పూర్తిగా వసూలు అవుతాయి.

పైన చెప్పిన అనేకరకాలప్రయోజనాలను దృష్టిలోవుంచుకొని ఇప్పటికి 599 మార్కెట్ యార్డులను నిర్మించి వాటి నిర్వహణకు 222 మార్కెట్ కమిటీలను మన ప్రభుత్వం ఏర్పాటు చేసినది. ప్రతికమిటీలోను రైతులు వ్యాపారస్తులు అధికారులతోకూడిన 18 మంది సభ్యులుంటారు. రైతే రాజు అనేభావన కలిగించటానికి రైతు ప్రతినిధిని మాత్రమే కమిటీ చైర్మన్‌గా ఎన్నుకుంటారు. లేని పక్షంలో ప్రభుత్వమే ఒక రైతుని చైర్మన్‌గా నామినేట్ చేస్తుంది.

అనేక ముఖ్యమైన వ్యాపార కేంద్రాలలో యార్డుల నిర్మాణంజరిగి సవ్వటికి, వ్యాపార క్రమబద్ధీకరణ ప్రభుత్వము ఆశించినంతగా లేదు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యాపారస్తులకుమధ్యసంబంధాలకుముందుగానే వ్యాపార ఒప్పందం జరగటం వలన రైతులు యార్డులకు రాలేకపోవుచున్నారు. దీనికి ముఖ్య కారణం మన దళారులు వ్యవసాయ తరుణంలో రైతులకు తగిన సహాయం చేయలేక పోవటంవలన వ్యాపారస్తులే రైతులకు ఉపయోగపడుచూ ముందుగానే వ్యాపార ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామాల నుండి పదుకును దూరంగా వున్నయార్డులకు రవాణా చేయటం కూడా ఒక సమస్యగానే వున్నది. రైతులను ప్రోత్సహించటానికి ప్రతి రెవిన్యూ మండలానికి రెండు యార్డులను నిర్మించి, వారికి స్వతంత్ర కమిటీలు త్వరగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనావున్నది. అనేక సంవత్సరాలుగా కొన్ని కమిటీలకు చైర్మన్‌లను ఎన్నుకోవటంలేదా నామినేట్ చేయటం కూడా జరగకపోవటంతో ఆ ప్రాంతాలలో రైతులను ప్రోత్సహించినవారులేదు.

యార్డులందు సదుపు అమ్ముడుపోనివరంలో పదుకునిల్వ చేసుకోవటానికి వీలుగా అన్నచోట్ల గోదాముల నిర్మాణంజరుగుతున్నది. ఈ సంవత్సరము గోదాముల నిర్మాణం కోసం మన రాష్ట్రప్రభుత్వము 42 కోట్ల రూపాయలు కేటాయించినది. నిల్వచేసిన పదుకుపై "స్వల్పకాలిక ఋణసదరకం" కూడావున్నది. దీని ద్వారా 90 రోజుల కాలానికి పదుకు విలువపై 75 శాతం లేదా పదివేల రూపాయలు ఋణం పొందవచ్చును. దీనిపై మొదట 30 రోజుల కాలానికి వడ్డీ మినహాయింది మిగిలిన కాలానికి 6 శాతం వడ్డీమాత్రమే వసూలు చేయబడుతుంది కాని మన రాష్ట్రం మొత్తంమీద గత సంవత్సరం 184 మంది రైతులు రు. 15.99 లక్షలు మాత్రమే ఋణంగా పొందటం చాలా దాదాకరమైన విషయం. 1985-86 సంవత్సరమునకు రు. 3.10 కోట్లు ఈ వరకం క్రింద కేటాయించాడు. ఈ సౌకర్యాన్ని ఎక్కువమంది ఉపయోగించుకోవటంకోసం మనరాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రేడియో, దినపత్రికల ద్వారా ఎక్కువ ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనావున్నది

ధరలు మందగించిన సమయంలో రైతులను ఆదుకోవటానికి భారత అహారసంస్థ వాడు శాశ్వతంగా తమ కొనుగోలు కేంద్రాలను యార్డులందు ఏర్పాటు చేయవలసిన అవశ్యకత ఎంతైనావున్నది ఈవిధమైన ఏర్పాట్లు వలన రైతులకు మూడు అవకాశములు లభించుచాయి. అవి 1) గిట్టుబాటు ధరకు వ్యాపారస్థునికి అమ్మకం. 2) భారత అహారసంస్థ ద్వారా కనీస మద్దతుధర లేదా 3) స్వల్పకాలిక ఋణ సౌకర్యం. ఈ అవకాశాలను దృష్టిలో వుంచుకొని రైతులు ఉత్సాహవంతంగా మార్కెట్ యార్డులకువచ్చే అవకాశమున్నది.

మార్కెట్ యార్డులవలన రైతులే కాకుండా వ్యాపారస్తులు, కొనుగోలుదారులు ప్రభుత్వముకూడా ప్రయోజనాలు పొందే అవకాశమున్నది. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో త్వరిత గతిన మన రాష్ట్రప్రభుత్వంమార్కెట్ యార్డులను నిర్మించవలసిన అవశ్యకత ఎంతయినా వున్నది.

-కొండపల్లి రామకృష్ణారెడ్డి

డెయిలీ సీరియల్

కార్పొరేట్ కృష్ణ

ఇచ్ఛాపురపు రామచంద్రం

(గత సంచిక తరువాయి)

42 ఇంతవరకూ ఆ విషయంలో టెలిఫోన్ మోగలేదు. (అమెరికాలో టెలిగ్రామ్ వొచ్చినా ఆ విషయం ముందుగా టెలిఫోన్‌చేసి అడ్రస్‌కి చెబుతాడు. భారతదేశంలో కూడా కొన్నిచోట్ల కొన్ని సందర్భాలలో యిలా చేయడం ఉంది.)

మార్గరేట్ గదిలోంచి... భారంగా... తమాసాగా... ఏదో పాట! భావ తెలియడంలేదు. భావం తెలియడంలేదు. కాని- వినకుండా ఉండలేనితనం... వినాలనిపించే అశక్తుడనేతనం... తనలోకి తీయగా హాయిగా తీసుకోగలిగేతనం... ఆ తంతంలో... నోటీస్ (స్వరాలు)లో ఆ ప్రత్యేకత. తాగబోతూన్నవాడల్లా గ్లాసు పట్టుకుని అలాగే ఉండిపోయాడు అతను- ఆ పాట (మంగళంవల్లిది... ఎక్కడి మానవజన్మం బెత్తిన...)లో కలసిపోతూ...కరగిపోతూ...బావా... మనసులో తేలుకొండిలా ఆ ప్రశ్న.

వొ మాటకి పెసేజ్ వెళ్ళిందా? అది వెళ్తే... తనకి ఆ వర్తమానంతెలియకపోయినా భరవాలేదు. కాకపోతే మరో నలభై తొమ్మిదిగంటల నెర్వస్ టెన్షన్.

అతను కుర్చీలోంచి లేదాడు. అడుగులు తడబడ్డాయి. మార్గరేట్ గదివేపు నడిచాడు. తలుపు ఎగ్గరకి వెడుతున్న కొద్దీ పెద్దగా వినిపిస్తున్నపాట. అతను తూలి పడబోయి తలుపుని ఆసరా చేసుకుని ఆగాడు. చేతు ఫినిష్‌కల అందమయిన తలుపు. (అమెరికా యిళ్ళు- చుట్టూ కాంక్రీట్‌లో నిర్మించబడినా- గడులు (అపార్ట్‌మెంట్స్)- అన్నీ కర్రతోనూ చెక్కతోనే కడతాడు. వాటికి టేక్ ఫినిష్ ఉంటుంది. జపాన్- చేకు కలపని మిషన్లలో మన డెకొలమ్ షీట్లలా తయారుచేస్తుంది. దాదాపు దళసరి కాగితంలా ఉండే యీ చేకు షీట్‌ని- ఫినిష్‌గా అందంగా తయారుచేస్తారు. తలుపులకీ గోడలకీ అందమూ సహజత్వమూ వొస్తాయి.)

కొన్నిక్షణాలు ఆ చల్లని తలుపుకి తల అన్చి...

ఆ స్పర్శ హాయిగా ఉంది. ఆ సంగీతం యింకా హాయిగా ఉంది. అప్పుడు తనకి గుర్తు వొచ్చింది. తలను ఎత్తి- ఆత్రంగా తలుపుని పరిశీలించాడు. కీ హోల్ (తాళపు రంధ్రం) కనిపించింది. కన్నుని అక్కడపెట్టి ఆత్రంగా గదిలోకి చూశాడు. గదిలో... చీకటి! ఏమీ కనిపించలేదు. మార్గరేట్! నువ్వు ప్రతికే ఉన్నావా? నిద్రపోతున్నావా? ఏంచేస్తున్నావ్? నువ్వీ గదిలోకి వెళ్ళకోకి ఎన్ని గంటలయిందో తలుసా? నాకేమిటో భయంగా ఉంది. నువ్వు ఏమయినా తింటున్నావా? ఆరోగ్యం ఎలా ఉంది? ప్లీజ్ .. ఒక్కసారి తలుపు తీయవూ? వొద్దు మాగీ... యిలా వొద్దు. నీ... మీ...ఉన్నతమయిన ప్రేమని నేనర్థం చేసుకున్నాను. చాలా గౌరవం కలుగుతోంది. మీ ప్రేమని...వనమాలిని... రక్షించడానికి నేనేం చేయడానికయినా సిద్ధమే. నా ప్రాణాలిమ్మన్నా ఆనందంగా యిస్తాను. నన్ను అర్థం చేసుకో... నాపట్ల సానుభూతి చూపు... నన్ను నీ దగ్గరకు రానీ. నీ తక్కనే ఉండనీ. నేను నీకేవిధమయిన అసౌకర్యమూ కలిగించను. నీవంటి ప్రేమమూర్తితో కొన్నాళ్ళయినా గడిపినందుకు నా జీవితం ధన్యమయింది. చాలు... మాగీ! నువ్వు వనమాలికోసం మరణిస్తే... నేను నీకోసం మరణిస్తాను. మాగీ! ఐలవ్‌యు సోమచ్...

21

పొలిటి బ్యూరో... కె.జి.బి. ప్రముఖులతో సమావేశమయ్యాడు రష్యా అధినేత. నికితకి రష్యన్ ప్రెసిడెంట్-పార్టీ ఎలాచెబితే అలా నడుచుకోవాల్సిన... ప్రవర్తించవలసిన... మాటలాడవలసిన కీలుబొమ్మ మాత్రమే. అతని పొలిసీని... నిర్ణయాలను అన్నిటినీ కాపాడేది పొలిట్ బ్యూరో మాత్రమే. అందుకే పొలిట్ బ్యూరో చీఫ్... టెలిఫోన్ చేసినప్పుడు ... వెళ్ళలోతున్న టూర్‌ని వాయిదా వేసుకుని అత్యవసర సమావేశానికి హాజరయ్యాడు ప్రెసిడెంట్.

మాస్కోనగరం- అప్పుడే మంచుతెరలనుంచి తొంగి చూస్తూ- అవగుంఠనంలోంచి కనిపించీ కనిపించని అందాలతో అత్యంత అందంగా ఉంది. రోడ్డు మీద పేడుకున్న కొంచెం మంచుని కార్మికులు పారలవంటి పరికరాలతో తొలగిస్తున్నారు. పొగమంచు (పొగ) మరీ దట్టంగా ఏమీలేదు. అందుకే- విశాలమయిన ఆ రోడ్లమీద కొంచెం వాహనాలు కనిపిస్తున్నాయి.

కె.జి.బి. చీఫ్ చెప్పిందివిని నమ్మలేనట్లు...అపరిమితాశ్చర్యంతో చూశాడు ప్రెసిడెంట్. అతనిముందు ఒక రిపోర్ట్ ఉంది.

"మీకు తెలుసు... కె.జి.బి. సమర్థత. ముఖ్యంగా... మన ప్రత్యర్థులైన అమెరికాలో- అన్ని రాష్ట్రాలలోనూ- చాలా సమర్థవంతులయిన యువకులని నియమించాం. ఒక విచిత్రమేమిటంటే... యీ పరిహాస్యాన్ని అక్కడి కె.జి.బి కి అందజేసిందొక అమెరికన్! మామూలు మనిషికాదు. డాక్టర్... వైద్యవృత్తిలో ఉన్న డాక్టర్! అందుకు కారణం... మన పార్టీ సిద్ధాంతాలు. కమ్యూనిజంలోని గొప్పతనం. మార్క్స్ ..లెనిన్-ఏంజెల్స్.. వీళ్లు వ్రాసినవి మహాగ్రంథాలు. ఇవి- ప్రపంచ సాహిత్యమే. పెట్టుబడిదారీ వ్యవస్థలోని లోపాలన్నీ యిప్పుడు అమెరికాలో ఒక్కొక్కటీ అనుభవంలోకి వస్తున్నాయి. అందుకే ఆ ప్రజలకు అంతరాంతరాలలో అసంతృప్తి కలుగుతూంది. తత్ఫలితంగా- వాళ్లు కమ్యూనిజం వేపు... ప్రజాస్వామ్యం వేపూ మొగ్గుతున్నారేమో! విడుదోగం ..పెరిగింది... వంటి యీతి బాధలు అమెరికన్లని ఆందోళన పడుస్తున్నాయి. దేశం ధనవంతమయితేచాలదు; ప్రజలు ధనవంతులయితేనే వ్యవస్థ సుస్థిరంగా ఉంటుంది. మనవయితే అమెరికన్లకి కమ్యూనిజమంటే బ్రహ్మరాక్షసే. కాని...యిప్పుడు...వారు ఎదిగారు. అక్కడి జీవితవేగం... భద్రతారాహిత్యం... ఎక్కడికో తెలియని పరుగు... విమర్శకొచ్చుతున్న నిశ్శబ్దత్వం... యివన్నీ..."

ప్రెసిడెంట్... పొలిట్‌బ్యూరో చీఫ్ వేపు చూశారు. "మీ సూచన బాగానే వుంది కాని..." ఒక్కసారిగా... కొంచెం వొద్కా తీసుకుని..." అమెరికా దాహాటంగాకాక రహస్యంగా చేస్తున్న యీ ప్రయోగపు పూర్వాపరాలు..."అన్నాడు

"కె.జి.బి. రిపోర్టు సమగ్రంగా ఉంది. దాన్ని శంకించనక్కర్లేదు."సూటిగా అన్నాడు ఆ శాఖ చీఫ్.

"సరే... కాని... మనం కలుగజేసుకుంటే..."

"సర్!... కలుగజేసుకోకపోతే-భారతదేశంలో ముఖ్యమైన ఒక నగరం.. విశాఖపట్నంలోని...మూడు లక్షలమంది ప్రజలు... భారతీయులు మన మిత్రులు.. వాళ్ళని రక్షించడం మన విధి..."

"నిజమే. అది కాదనను... కాని...మనం అమెరికాతో కయ్యానికి కాదు దువ్వినట్లు బొరుందేమో! వాళ్ళదొక ప్రయోగం... దానికర్థం లగిలడం... రేపెట్టమంటి ఎలు వొస్తుందో? సోవియట్ రష్యా ప్రపంచంలో శాంతి కాముకత్వాన్నే ప్రోత్సహిస్తుంది. దానిమీద జురదంజలే అవకాశం రాకూడదు. మన శాంతి ప్రియత్వానికి మచ్చ ఏర్పడితే... పార్టీ ప్రతిష్ఠ..." తలవంచుకున్నాడు.

"ఐతే భారతదేశం... విశాఖనగర వాస్తవ్యులయిన భారతీయులు సామ్రాజ్యవాదులయిన అమెరికన్ల ముందు బలిపశువులు కావలసిందేనా? ఆ- పెట్టుబడిదారీ వ్యవస్థ రూపొందించిన టెక్నలాజికల్ డివైస్‌కి - అమాయకులు.. శాంతిప్రియులు... మన భారతీయులు... సుమారు మూడు లక్షలమంది భారతీయులు.. వృద్ధులు...పెద్దలు...యువకులు...యువతులు...బాలురు.. బాలికలు.. శిశువులు. నిస్సహాయంగా నశిపోవలసిందేనా? ఈ పరిస్థితిని రక్షించలేకపోతే- రష్యా అగ్రరాజ్యం అనే పేరు... వైజ్ఞానిక ప్రగతి సాధించిన దేశమనే ప్రతిష్ఠా...! ఉద్రేకపడ్డాడు టెల్యియ రెండేళ్ళ పొలిట్‌బ్యూరో చీఫ్. ఈ మధ్య అతని ఆరోగ్యం కొంచెం చెడింది బ్లడ్‌ప్రెషర్‌తో బాధపడుతున్నాడు.

ప్రెసిడెంట్ తలవంకించాడు ... "భారతదేశం రక్షింపబడవలసిందే సోవియట్ రష్యా ప్రతిష్ఠ నిలబడవలసిందే."

పొలిట్‌బ్యూరో చీఫ్ విడునవ్వు నవ్వాడు. "థాంక్యూ ప్రెసిడెంట్."

"థాంక్యూ..."

కె.జి.బి. చీఫ్ యిడువరివంకా అయోమయంగా చూశాడు.

ప్రెసిడెంట్... పొలిటిబ్యూరో తయారుచేసి ఉంచిన కాగితాల మీద సంతకాలు పూర్తి చేశాడు. వాటి చూపుకుని లేచాడు. అదే క్షణంలో పక్క రూంలోంచి, మాస్కో విమానాలయానికి టెలిఫోన్ వెళ్ళింది- అతను బయలుదేరుతున్నాడని. ప్రెసిడెంట్ వెళ్ళగానే కె.జి.బి. చీఫ్ అడిగాడు... "అమెరికాకు ఎలా గుణపాఠం నేర్పగలం, మనం రంగంలోకి దిగకపోతే?"

(ఇంకావుంది)

తమిళనాడు రాజకీయాలలో సంచలనం

తమిళనాడులో చలనచిత్ర ప్రముఖుల రాజకీయాలలోనే చెప్పుకోతగిన సంచలనం కనపడుతుంది. మాజీ వెండితెర నాయకుడు శ్రీ రామచంద్రన్, మాజీ చలనచిత్ర నాయిక శ్రీమతి జయలలిత, మాజీ చలనచిత్ర ప్రముఖుడు- ఈయన నిర్మాణంలో నిపుణుడుగా వర్ణించబడుతూ ఉంటారు- శ్రీ వీరప్పన్ (అఖిల భారత) అన్నా ద్రావిడ మున్నేట్ర కళగమ్ యొక్క రాజకీయ రంగస్థలంమీద నిర్వహించేపాత్రలు వాటిని తిలకించే వారందరికీ వినోదం కలిగించేట్లుగా ఉన్నాయి. శ్రీ రామచంద్రన్ తమ పార్టీలో తిరుగులేని నియంతగా వ్యవహరించగలుగుతున్నారన్న వ్యాఖ్య తరుచు వినపడేదే కాని ఇటీవలి కాలంలో ఆయన మాటకి ఎదురు చెప్పేవారు లేదా ఆయన చెప్పినట్లు చెయ్యనివారు కొందరు ఉన్నట్లు వార్తలు సూచిస్తున్నాయి. కొంతకాలం కింద శ్రీ రామచంద్రన్ తమ వారసులుగా శ్రీమతి జయలలితే ఉండాలని చెప్పినట్లు తోస్తుంది. శ్రీ రామచంద్రన్ వలుకుబడి ఎంత అధికంగా ఉన్నప్పటికీ పార్టీ పెద్దలు కొందరు శ్రీమతి జయలలిత ఆధిక్యాన్ని స్వీకరించలేదుట. ఆమెతో ప్రత్యక్షంగా తలపడిన వారిలో ప్రథముడు తమిళనాడు మంత్రి శ్రీ వీరప్పన్. వీరి ఇద్దరి విరోధమూ చలనచిత్రాల నిర్మాణం కాలం నాటిదిట.

శ్రీ రామచంద్రన్ అనారోగ్యమే కావచ్చు, శ్రీమతి జయలలితకి తగినంతగా పలుకుబడి లేకపోవటమే కావచ్చు- శ్రీ వీరప్పన్ వర్గం పెరుగుతూ వచ్చింది. ఈ పరిణామాన్ని పసికట్టిన శ్రీ రామచంద్రన్ ప్లేటు ఫిరాయించి శ్రీమతి జయలలిత అభిమానుల సంఘాలు రద్దుకావాలని ఒక పక్క ఆదేశిస్తూ మరొకపక్క శ్రీ వీరప్పన్‌ని సమాచారశాఖ మంత్రిగా నియమించారు. అ.భా.అ.ద్రా.ము క.కి ఆమె ప్రచార-కార్యదర్శిగా ఉంటున్నారు కాబట్టి ఆమెని వ్యతిరేకించేవారు సమాచారశాఖ మంత్రి కావటం ఆమె ప్రతిష్ఠకి దెబ్బకిందే లెక్క అని రాజకీయ వ్యాఖ్యాతలు అంటున్నారు. ఒకప్పుడు నేటి కాంగ్రెసు—ఐ వారు శ్రీ రామచంద్రన్‌ని శ్రీ కరుణానిధికి వ్యతిరేకం కావటానికి తోడ్పడ్డారు. వారు ఇప్పుడు శ్రీమతి జయలలితని అదే విధంగా వినియోగించటానికి ప్రయత్నిస్తున్నారేమో తెలియటం లేదు. శ్రీయుతులు రామచంద్రన్, రామారావు, అమితాబ్ బచన్, సునీల్‌దత్, శ్రీమతి వైజయంతిమాల రాజకీయాలలోసాధించిన, సాధిస్తున్న విజయాలు భారతదేశంలో రాజకీయాలకి వస్తున్న పరిణామాలని తెలుపుతాయి. శ్రీమతి జయలలిత ఏమి విజయం సాధిస్తారో వేచిచూడాలి.

అక్రమ విజయం

ఫిలిప్పయిన్స్‌లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల ఎన్నికలు ముగిశాయి. ఎక్కువ మంది ఎదురు చూసినట్లే శ్రీ మార్కోస్ మళ్లీ గెలిచారు. ఆయనకి 108 లక్షల వోట్లు పడితే ఆయనతో పోటీచేసిన శ్రీమతి అక్వినోకి సుమారు 93లక్షల వోట్లుపడ్డాయి. ఈ ఎన్నికలలో చాలా మోసాలు జరిగినట్లు ఆరోపించని వారు తక్కువ. ఫిలిప్పయిన్స్ చర్చిప్రముఖులు అక్రమాలుజరిగాయని స్పష్టంగా చెప్పేశారు. అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు శ్రీ రీగన్‌కి శ్రీ మార్కోస్ చేస్తున్నదంతా ఇబ్బందికలిగిస్తున్నట్లు తోస్తుంది: గతంలో, ఇప్పుడూకూడా అ.సం.రా. బాసట ఉన్నవారు బాగుపడరని చమత్కరించే వారికి కొదువలేదు. శ్రీ మార్కోస్ ఈ రకం వ్యాఖ్యకి ఒక ప్రత్యక్ష నిదర్శనం అనుకోవాలి.

పాశ్చాత్యదేశాలలో తప్ప తక్కిన చోట్ల రాజకీయవాదులు పదవులని పట్టుకుని వేళ్లాడుతారన్నవ్యాఖ్యకి కూడా ఈయన ఒక నిదర్శనంఅనుకోవచ్చు. శ్రీ మార్కోస్ పాలనలో శ్రీమతి అక్వినో భర్త హత్య చెయ్యబడ్డారు. నేరం వెనుక అధికారంలో ఉన్నవారి హస్తమే ఉన్నట్లు ఎందరో అనుమానిస్తున్నారు. ఎన్ని అక్రమాలు చేసి అయినా కుర్చీలో కూర్చునేందుకు ప్రయత్నించే శ్రీ మార్కోస్ వంటివారు చివరికి తమకే కాకుండా అందరికీ కష్టాలు తీసుకు వస్తారనటంలో సందేహంలేదు.

"అస్పృశ్యులా ?"

ఆర్యా. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చరిత్రను ఇటీవల చలన చిత్రంగా రూపొందించిన విషయము. అది పసూళ్ళలో సందడి నాన్ని కలిగించిన సంగతి అందరికీ తెలిసే ఉంటుంది.

ఈ చిత్రంలో కక్కా అనే అతను మాదిగవాడు. ఇతడే "కులం మాదిగా, మతం పీరిరా" అని స్వయంగా పాడాడు కూడా, పోతే ఈ కక్కాడిని వీరబ్రహ్మేంద్రస్వామి ఓదారుస్తూ "వంచమదనని కింబదరిదరిని కలత చెందకో కక్కా" అని అంటాడు. అంటే మాదిగలు పంచములని అనుకోవలసి వస్తుంది.

వాస్తవానికి పంచములు అంటరానివాడు కాదు. వాడు దర్మకాయులు! "కారావలో నిషాదాత్తు దర్మ కారః ప్రమాయతే అహింతికో విషాదేన వైదేహ్యామే వజాయతే.

అని మనుస్మృతి. వైదేహికి, విషాదునికి పుట్టినవాడు పంచముడని అనుకోవచ్చు. బ్రాహ్మణ స్త్రీకి, వైశ్యునికి పుట్టినసంతతి వైదేహకులుగా పరిగణింపబడినాడు. నిషాదుడు శూద్రుని క్రిందే వస్తాడని తోస్తుంది (!) ఇకపోతే బ్రాహ్మణ స్త్రీకి, శూద్రునికి పుట్టినవాడు చండాలుడు! వీరినే అస్పృశ్యులుగా భావించడం జరుగుతోంది.

వేదవేత్తైన అస్పృశ్యులను, పంచములను ఒకటే అన్నట్లు వీరబ్రహ్మేంద్ర స్వామిచిత్రంలో చెప్పటం పొరపాటేమో అనిపిస్తుంది.

అంటరానితనం నేరం. దానిని పాటించేవారు మనుషులుకానే కారని నిశ్చయించే వారిలో నేనూ ఒకడిని!

లేఖలు

విషయపరిశీలనా దృష్టిలోనే ఈ సందేహాన్ని వ్యక్తం చేయడం జరుగుతోంది. వర్ణవ్యవస్థ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను సూచించేది కాదనీ; తెలుపు, ఎరుపు, పసుపు, నలుపు రంగువారిని సూచించేదనీ కొంతమంది అంటారు. ఇదెంతవరకు వాస్తవమో విజ్ఞుల మూలంగా తెలుసుకోగోరుచున్నాను.

డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు, లక్ష్మీ నరసింహసదనం, 2/13 బ్రాడీపేట, గుంటూరు - 522 002.

ఆశ్చర్యం

ఆర్యా. రాష్ట్రపతి,రాజ్యసభచైర్మన్, డిప్యూటి చైర్మన్, లోక్‌సభ స్పీకర్, డిప్యూటిస్పీకరు మంత్రులు,పార్లమెంటు సభ్యుల జీతములు, అలవెన్సులు పెంచడానికి ఉద్దేశించిన బిల్లులను, లోక్‌సభ ఏ విధమైన చర్చ లేకుండా ఆమోదించటం ఆశ్చర్యం.

2. ఏ బిల్లుపైన, ఏ విధమైన చర్చ లేకుండా 5 బిల్లులు, ప్రవేశపెట్టడము ఆమోదించడము, అంతా 15 నిమిషములలో పూర్తిఅగుట మరింత ఆశ్చర్యం.

3. ప్రభుత్వ పక్షము, ప్రతిపక్షము అనేతేడా లేకుండా అందరు సమైక్యంగా వ్యవహరించడం మహామహాశ్చర్యం.

4. అధిక ధరలు, పడిపోయిన రూపాయి విలువల ప్రభావంవైనందిన జీవితంలో గుర్తించి, తమ, తమ జీతభత్యములు పెంచుకున్నారు.మరి ఇతరుల విషయంలోకూడా ఈ ఉత్సుకత చూపించుట మానవ ధర్మము గదా!

5. ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలు దాదులు, ముఖ్యంగా నాన్‌గవర్నమెంటు, రిజైర్డ్ టీచర్లు 1.4.61కి పూర్వంవాడు. వయస్సు 80 సంలు, పింఛను నెలకు రు. 100 మాత్రమే. డి. ఏ. లేదు. 1-4-61 - 1-4-73 మధ్యవాడు, వయస్సు 70 సంలు పింఛను నెలకు రు. 100+82.50. డి.ఏ తీసుకుంటూ అర్థిక దుస్థితిలో నున్నారు. అధిక ధరలు. పడిపోయిన రూపాయి విలువలు తట్టుకునేస్థితికి, పింఛను పెంపుదల, ఇప్పటైనా ఆశించవచ్చునా?

అంత బహవాచారి, ఉపాధ్యాయుడు, ఆం. ప్ర. వా. గ. రి. టీ. సం., యాకమూరులోడు. ఉయ్యూరు.

ఆత్మ విమర్శ అవసరం

ఆర్యా. ఈ మధ్య ప్రజానాయకులు ప్రజల యొక్క సమస్యల పరిష్కార మార్గాలను విస్మరించి, ఒక పార్టీ అంతరంగిక విషయాల్లో మరో పార్టీవాడు జోక్యం కల్పించుటని విమర్శల వర్షంతో ఒకరిపై మరొకరు బురద చల్లుకుంటున్నట్లుగా ఉంది.

రాష్ట్ర రాజధాని నగరంలో ఏర్పడ్డ "మంచి నీటి సమస్య"కు ముఖ్యకారణం మూడుపార్టీ బదేండ్ల కాంగ్రెసు పాలనే అని ఇప్పటి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బన చంద్రబాబు నాయుడుగారల యొక్క విమర్శల వరంవర, తాను ఒకప్పుడు కాంగ్రేసు పార్టీలోని ప్రముఖులతో ఒకరిగ ఉండి. మంత్రి పదవులుకూడా చేపట్టి ఇప్పుడు కాంగ్రేసు రాష్ట్రంలో అనధికార పార్టీ కాగానే పార్టీ ఫిరాయింపుతో చేపడుదురువు తున్నట్లు మాట్లాడడం నీమాత్రం సబబు కాదు.

ప్రకృతి వైపరీత్యం వల్ల ఏర్పడ్డ ఈ నీటి సమస్యకు మూడేళ్ళ తెలుగుదేశం పాలనయే కారణమని, నీటి సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, సమ్మెలు చేపడతామని కాంగ్రేసు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావుగారి విమర్శల బురద ఎంత వరకు సమంజసమైనది? ఆందోళనలు, సమ్మెలద్వారా నీటి సమస్యను పరిష్కరించగలరా?

అసలు ఒక్క తుంగభద్ర ప్రాజెక్టు ముఖ్యమంత్రినేనని మరిచారా? అదే పాలనలో సరియైన పథకాలే చేపట్టి నట్లయితే ఇప్పుడు ఈ మంచినీటిసమస్య ఎందుకు ఉంటుంది? నాయకులు ఎదుటి పార్టీని విమర్శించేముందు తాము ఆత్మ విమర్శ చేసుకుంటున్నట్లు లేదు. అనావృష్టి వల్ల ఏర్పడ్డ ఈలాంటి సమస్యలను పరిష్కరించడానికి శాశ్వత విధానాలనుగూర్చి ఆలోచించాలి.

ఏ నరసింహులుగారో.వి. శ్రీనివాసు దువ్వాక (మెదక్)

దినఫలం

18-2-1986 మంగళవారం శక సం. 1907 - మాఘం - 29

మేషం: దినమంతా శ్రమిస్తారు. ప్రయోజనం శూన్యం. అందుకుతోడు వ్యాపారపు చిక్కులు, దానికితోడు ధనధావం ఎదురవుతుంది. అప్పులు రాబట్టుకోవాలి. గ్రహించండి.

వృషభం: దూరపు బంధువులో, కావలసినవారో యింటికిరానున్నారు. పనిమందిలో పేరు ప్రతిష్ఠలు అతిశయిస్తాయి. రాజకీయంగా సదవకాశమున్నది, గమనించి శ్రమించండి.

మిథునం: పరాయివారి పెత్తనం మీ వ్యాపారాన సాగనీయకండి. "కాయితాలు" వ్యాపారం లాభించదని తెలిసీ అందులో చిక్కుకొన్నారు. వృత్తియందు అడ్డంకులు రాగలవు.

కర్కాటకం: మారిన వ్యక్తులతో పరిచయం, మాత్మ విషయాలు గ్రహించడం, పుణ్యకార్యాచరణానికి అవకాశం, వ్యవహారరీత్యా మేలు జరిగే దినం.

సింహం: ధనలబ్ధికి, బంధుప్రీతికి, శుభకార్య ప్రస్తావనలకు, ఎంతో కాలంగా ఆశించిన వాహనప్రాప్తి, వైజ్ఞానికంగా మేలు చేకూరటం గమనించగలుగుతారు.

కన్య: ప్రతిభ రాణించగల దినం. శుభకార్యములకు అలవాలం. వక్రబుద్ధి పలాయనం అందుకోగలుగుతారు. వ్యవహారరీత్యా మీకు జరిగే దినంగా భావించి శ్రమించండి.

తుల: రాజకీయంగా మీ అభీష్టం నెరవేరుటకు ఎలాంటి ఆటంకం లేదు. ప్రత్యర్థుల గొడవ అధికం. మాతన వ్యక్తులతో తగాదాలు రాకుండాకూడా చూచుకోవాలి.

వృశ్చికం: అధికవ్యయ సూచక దినం. ఎంత ఆదాయమున్నా చాలక యిబ్బందిపడుతారు. వయోవృద్ధులు మరీ జాగ్రత్తపడాలి, కారణం అనుకూల గ్రహస్థితి గాదు.

ధనుస్సు: అధికారమందు అభివృద్ధి చేకూరగల దినం. ఏమయినా మీది దారి వ్యాపారం అయితే పనిపాటల చేసేవారిపై శ్రద్ధతో అజమాయిషీ చేయవలె. జాగ్రత్త!

మకరం: ఎంతోకాలంగా వేచియున్న వాహనం చేకూర్చుకోగలుగుతారు. సంతోషదాయకమేగా! కాని అంతకన్న అతి ముఖ్యమైన పనిని వెనుకకు నెట్టడం జరిగేదిగా!

కుంభం: అసలు వ్యవహారం తప్ప తక్కిన వ్యవహారాలకొరకు వృథా కాలక్షేపం చేస్తారు. అధికారులవలన ఏదో మేలు చేకూడుతుంది, నూతనాంశాలు గ్రహిస్తారు.

మీనం: నిపిర రంగాలలో శ్రమించేవారికి, ముఖ్యంగా వ్యాపారరీత్యా మేలు పొందదలచినవారికి అనుకూల దినం. ఉత్తమ పథ్రదాయకం, గ్రహ

గ్రంథసమీక్ష

మహర్షుల చరిత్రలు

గ్రంథకర్త అష్టావధాని విద్వాన్ శ్రీ బులుమ వెంకటేశ్వరులు, ఎం. ఏ. డెమ్మీ 16+154 పుటలు. వెల రూ 3-50 ప్రకాశకులు. కార్య నిర్వహణాధికారి, తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

గ్రంథకర్త వేంకటేశ్వరులు గారు సంస్కృతాంధ్రాంగ్ల భాషలలో పండితులైన విద్వాంసులు. బహుళ గ్రంథకర్తలు పేరుపొందిన కవులు. సనాతన దర్శనపట్ల అర్ష సిద్ధాంతాల పట్ల ప్రగాఢమైం అభివివేశం. అందరికీ అర్ష సంప్రదాయాలలోనూ ఆధ్యాత్మిక విషయాలలోనూ ఆసక్తి కలిగించుటకు ఇట్టి గ్రంథాలను చాలా వ్రాసి ప్రకటించారు. ఈ మహర్షుల చరిత్రలు ఇది వరకే ఎన్నో ముద్రణలను పొంది ఎంతో ప్రచారం పొందినది దీని ప్రాశస్త్యాన్ని గ్రహించి తిరుమల-తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారులు దీన్నిముద్రించి అందచేస్తున్నారు. ఆధ్యాత్మిక ప్రగతిపట్ల అభిరుచికల వారికి, అభివివేశం అర్థించదలచినవారికి మహర్షుల జీవిత చరిత్రలు మాత్రమే కాకుండా వారు ప్రతిపాదించిన ధర్మతత్వాలూ అందించిన సందేశాలూ అనుశీలించడం ప్రదాన కర్తవ్యం. విశ్వజనీనాలైన మహర్షుల చరిత్రలు వేదాల నుంచీ, అష్టాదశ పురాణాల నుంచీ, ఇతిహాసాల నుంచి సంగ్రహించి ఒక చోటనుకు చేర్చి అందించడంలో విశేష పరిశ్రమ, కూలంకష వైదుష్యం. విశిష్ట ప్రతిభ అవసరం" అని టి.టి.డి కార్య నిర్వహణాధికారులు గ్రంథకర్తనుగురించి దీని వైశిష్ట్యాన్ని గురించి వివరంగా చెప్పారు.

ఇందులో అగస్త్య మహర్షి మున్నగు 12గురు మహామునులను గురించి పెక్కు ఉప శీర్షికలలో ఆసక్తికాంశాలు సులభ శైలిలో వివరించబడినవి. ఆయా మహర్షులను గురించి గ్రంథాంతరా పేక్ష లేకుండా పూర్తిగా తెలిసికొనుటకు ఈ గ్రంథం మిక్కిలి ఉపయోగిస్తుంది.

అర్ష సంప్రదాయాల పట్ల ఆదరం కలవారందరూ దీన్ని వరించి ఆనందింపగలరు.

శ్రీరామగాయత్రీ తత్త్వము

కూర్చరి. శ్రీ పి వి. గోవిందరావు, ఎడ్వొకేటు. 4/13 ద్రాడీపేట గుంటూరు

గోవిందరావుగారి దైవభక్తులు. విశేషించి శ్రీరామ భక్తులు అయిన శ్రీమద్రామాయణంలోని అయోధ్యాకాండలో ప్రధాన ఘట్టాలలోని శ్లోకాలను ఏర్చి, తాత్పర్యం వ్రాసి అప్పుడప్పుడు కరపత్రాల రూపములో డెమ్మీ సైజులో ప్రకటించారు. వీటితోపాటు వివిధ దేవతలను గురించి మంత్రసిద్ధంగా ఉన్న శ్లోకాలూ, వాటి తాత్పర్యాలు కూడా ఇయ్యబడినవి. ఈ కరపత్రాలన్నీ కాండముల క్రమంలో కూర్చబడి యీ పుస్తక రూపంలో ప్రకటించబడింది. దీనిని ఆయన, పోస్టు ఖర్చులు భరించినవారికి ఉచితంగానే అందచేస్తారు. ఇవి వేర్వేరు సమయాల్లో ముద్రితాలు కావడం వల్ల కొన్నింటలో శీర్షికలు సంస్కృతంలోనూ, కొన్నింటలో తెలుగులోనూ కానవస్తున్నవి. సంస్కృతంలోని శీర్షికలు సరియైన పద్ధతిలో లేవు స్తోత్ర శ్లోకాలు, ఇయ్యబడినవే తిరిగి తిరిగి యివ్వడంకానవస్తున్నది

దీనికి శ్రీరామ గాయత్రీ తత్త్వమనే పేరు పెట్టబడినదే గాని, ప్రత్యేకంగా గాయత్రీ తత్త్వాన్ని గురించిన కరపత్రం యిందులో చేర్చబడలేదు. దాన్ని చేర్చడం మరచిపోయి ఉంటారు. ప్రతీకరపత్రం చివరా, గోవిందరావుగారి హోదా, చిరునామా ఇయ్యబడి ఉన్నవి. దీనిని ఒక పుస్తకమని అనుటకంటె కరపత్రాల సంపుటం అనుటయే ఉచితమనితోస్తున్నది. దీనివల్ల గోవిందరావుగారి ప్రగాఢ దైవభక్తి, శ్రీమద్రామాయణంపై ఆయనకు గల అత్యధిక గౌరవం తెలుస్తున్నవి.

"ఆంగీరస"

ఆంధ్రప్రదేశ్ ఇయర్ బుక్ (1985)

ఆంధ్రప్రదేశ్ ఇయర్ బుక్ 1985 మొత్తం 600పుటలతో ముద్రింపబడింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పూర్తి వివరాలు వున్నాయి. ప్రత్యేక పథకమెంట్‌గా 200 పుటలలో భారత దేశానికి సంబంధించిన వివరాలు వున్నాయి.

ఆంధ్రప్రదేశ్ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక వివరాలు. సహజ వనరులు అటవీ సంపద, నదులు, సరస్సులు. భూకతమార్గాలు, వరిపాలన, జిల్లాలవారి వివరాలు కూడా అనేకం వ్రాయబడినాయి. దీనిలో తాజా సమాచారం ఎంతో వున్నది.

ఈ గ్రంథంలోనే అనుబంధంగా వున్న భారతదేశం అనే రెండవ భాగంలో కూడా అన్ని రాష్ట్రాల పరిస్థితులు, చరిత్ర అయా రాష్ట్రాలలోని వివిధ రంగాలకు సంబంధించిన విశేషాలు వివులీకరించబడినాయి. ఇది విద్యార్థులకు, ఎరికలవారికే గాక సాధారణ పాఠకులందరికీ ఉపయుక్తంగా వుంది.

ఈ పుస్తకం లభించుచోటు- డాటా న్యూస్ పీచర్స్. టు. ఆర్. త్రిస్టోర్స్ బ్యూన్ బర్డింగ్స్. గన్‌పౌండ్రి, హైదరాబాద్-500001.

శ్రీ సాయీ మనసము

రచయిత-కీ॥శే॥ శ్రీ బావట్ల హనుమంతరావు, ప్రచురణ కర్త-బావట్ల వేంకట పార్థసారధి. శ్రీ సాయీ నిలయమ్ చెరువు (పోస్ట్)522116. మూల్యము రు10-00

షిర్డి సాయిబాబా భక్తి సామర్థ్యాలు, మహత్యాలను గురించి బావట్ల హనుమంతరావు గారు చాలా గ్రంథాలు వ్రాశారు. వారి కుమారుడు వేంకట పార్థసారధి ఆ వ్రాతప్రతులను అచ్చువేయించి, భక్తజనుల కందజేస్తున్నారు. ఆ వరుసలో శ్రీసాయీ మనసము (మూడు సర్గములు) ఒకటి ఉత్తర భారతం సంగతేమో కానీ దక్షిణ భారతంలో షిర్డి సాయిబాబా భక్తులు అసంఖ్యాకంగా వున్నారు. స్మరించినంత మాత్రాననే షిర్డి సాయిబాబా భక్తులనమ గ్రహిస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష సాక్షి లెందరో కలరు. ఆంధ్ర దేశంలో 23 పుటల యీ పుస్తకంలో మూడు సర్గలున్నాయి. పద్య రూపంలో వున్నప్పటికీ మలభరంగా అర్థమవుతాయి.

"సాకారుడవో. లేక నిరాకారుడవో,
మజేమి యగుదువో యెరుగన్
నాకగునే త్రిపుర. జనుడను
సాయీ! నీకరుణజనియించినాయినాథా!"

ఈ విధంగా సాగింది. యా భక్తకవి రచన. షిర్డి సాయిబాబా భక్తుల నిత్య పారాయణ గ్రంథంగా దక్కుగా ఉపయోగపడుతుంది. ఇదంతా ఈశ్వరవాదులకు పంపిణీ చేసిన పంగతి

కల్కి

అంగ్లమూలము-గురు బ్రహ్మ స్వామి జగదీశ్వరానంద అనువాదము- హరి మృత్యుంజయ శర్మ. మూల్యము- రు 5 ప్రతులకు-హరి మృత్యుంజయ శర్మ కేరాక్-లలితా ప్రింటింగ్ అండ్ బైండింగ్ వర్క్స్ 1-1-1167/6/1 2 లింక్ నగర్ హైదరాబాదు-500044.

వరమేశ్వరుని పది అవతారములలో చిట్టచివరి అవతారము కల్కి అని హిందూ మతం చెబుతుంది. మరి ఆ మతమే కారణం లేనిదే పరమేశ్వరుడవతరించదని చెబుతుంది, "అధర్మాన్ని అణచి, వైదిక మతాన్ని పునరుజ్జీవింప జేసి, కృతయుగ ధర్మాన్ని పునఃప్రతిష్ఠింపజేయుటకు, కలియుగాంతమునందు అపర బ్రహ్మము కల్కి అవతారమూర్తిగా యీ పృథ్వియై పొడకట్కరిస్తాడని" హిందువులో కొందరి విశ్వాసం. కల్కిని గురించిన ప్రస్తావన మన మత గ్రంథాలలో వున్న మాట నిజమే. అయితే మరి కల్కి ఎప్పుడు అవతరించుతాడు? కర్కాటక రాశిలో పుష్యమీ నక్షత్రమందు సూర్యచంద్ర బృహస్పతుల కూటమి జరిగినపుడు కల్కి జన్మిస్తాడని సమాధానం. 1941 అక్టోబరు 16వ తేదీన కల్కి దేవుడవతరించాడట. ఇటువంటి అపక్షికరమయిన పెక్కు అంశాలున్న పుస్తకం ఇది. నమ్మశక్యమే వచ్చే నష్టం లేదు. నమ్మకపోతే కలిగే ప్రయోజనమూ లేదు.

-వి.ఎస్. అవధాని

సృష్టికర్తలు

అల్లం రాజయ్య కథలు. యుగ ప్రచురణలు: హైదరాబాద్ వెల: 5.00.

ఈ 104 పేజీల "సృష్టికర్తలు"లో అదిగాక మరోరెండు కథలున్నాయి. కథలు విప్లవాత్మకమైనవి. రైతు సహజ స్థితికి దర్పణాలు. తెలంగాణాకు గ్రామాలలోని అమాయక రైతులను కామందులు ఎలా కాల్చుకు తింటారో, ఎదురు తిరిగితే ఎలా నాశనం చేస్తారో అంతా వాస్తవికంగా రచయిత చిత్రీకరించాడు. ముఖ్యముగా కరీంనగర్- అదిలాబాద్ రైతాంగ పోరాటాల అంతరార్థాన్ని, పంథా నిర్మాణం, పంథాక్షణ, నిర్వంధం, గుండె నిబ్బరతా, ప్రతిఘటనాతత్వం ఒక క్రమంలో వున్నాయని దామెర రాములు "తనమాట"లో అన్న మాటను ప్రతి చదువరీ వొప్పుకుంటాడు.

విప్లవ పోరాట క్రమానికి యీ కథలు సజీవ రూపకల్పనలు.

పుస్తక ప్రచురణకర్తలు మేలురకమైన కాగితం ఉపయోగించి, తత్పలితంగా పుస్తకం ఖరీదు అయిదు రూపాయలు పెట్టకుండా ఓ రకం మామూలు కాగితమే వాడి ధర కాస్త తగ్గించి వుండి వుంటే బాగుండేది,

సాహిత్యమంటే బతికే బతుకే అయినా అది పొలాలు, పంట చేలు...ఆ పంట భూముల కోసం బువ్వ కోసం విముక్తి కోసం జరిపే జీవన్మరణ పోరాటాలే కానక్కరలేదు. గ్రామాలలో, పట్టణాలలో పండు...పొలాలు మినహాయించినా... బోలెడు బతికే బతుకు వుంది. ఏ సమస్య అయినా, వస్తువయినా మనిషి జీవితానికి సంబంధించి వుంటే అది దక్కని కథ— సాహిత్యం అయి తీరుతుంది.

-భూపతిరాజు

రేపల్లెలో శ్రీశృంగేరి జగద్గురువులు

రేపల్లె, ఫిబ్రవరి 17 : శృంగేరి జగద్గురువు శ్రీ భారతీ తీర్థ మహాస్వామి పరివార సమేతంగా ఇక్కడి రా చూడు జమీందారుల కోటలో విడిదిచేసి శృంగేరీ శారదాపీఠ స్థిత చంద్రమౌళీశ్వరస్వామికి పురజనుల సమక్షమున అభిషేక పూజలొనరించారు. దర్శనభాగ్యకలతను, దైవశక్తిని పెంపొందించుకొను మార్గమును సుబోధకంగా తాకికో ప మా సమూలతో తెలియజేశారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు. (క)



స్థాయి పెరిగిన మచిలీపట్నం అర్బన్ బ్యాంకు

ఆరున్నర దశాబ్దాలుగా మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు పని చేస్తున్నా, గత నాల్గు సంవత్సరాలుగా పురోగమిస్తూ, 84-85 సం॥లో 83-84 సం॥రానికంటె రెట్టింపులాభంకూడా తెచ్చుకుని "ఎ" తరగతిలో వచ్చింది.

1920 మార్చి 4న స్థాపించబడిన ఈ సంస్థ 1966లో బచ్చుపేటలో ఒక శాఖను ఏర్పాటు చేసుకుంది. యిప్పుడు మరో శాఖను కూడా త్వరలో తెరవబోతున్నట్లు బ్యాంకు అధ్యక్షులు శ్రీ టి.ఎల్. పెరుమాళ్లు తెలిపారు.

1981-82లో పేరు ధనం. రు 4.94 లక్షలు, 82-83లోరు.5 66. 84-85లో రు. 7.12. 85-86లో సవంబరు ఆఖరు నాటికి రు 8 06 లక్షలు కాగా, అదే సంవత్సరాలలో డిపాజిట్లు రు. 29.65. రు. 35.54. రు. 42.38. రు. 50 65. రు. 54.62 లక్షలుకాగా, రావలసిన అప్పులు రు. 29.02. రు. 32.10. రు.43.36. రు.54.13. రు. 56.57. అప్పులు మొత్తం రు.43 05. 51 03 రు. 61.99. రు. 75.45. 81.19 కాగా లాభాలు 0.64 0 89. 1.13. 2.16. రు. 1.50లుగా వుంది.

ప్రతి డిపాజిటరుకు రు. 30వేల వరకు డిపాజిట్ ఇన్సూరన్సు క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషను రక్షణ ఏర్పాటు చేశారు. యితర బ్యాంకులమీద 1 శాతం అదనంగా వడ్డీ యిస్తున్నది ఈ బ్యాంకు. ప్రతి మూడుమాసాలకు వడ్డీ చెల్లిస్తున్నారు. కొద్దిపాటి వడ్డీ తగ్గింపుతో నెలవారి వడ్డీ కింద అవకాశం కూడా ఏర్పాటు చేయబడిందని అధ్యక్షులు చెప్పారు.

ఏక్‌పరు డిపాజిట్లు, భాగ్యలక్ష్మీ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లలో పాటు, 4 మంది 12 శాతం వడ్డీ క్యాష్ వర్టిఫికెట్లు 6 శాతం వడ్డీతో పేవింగ్సు డిపాజిట్లు, కరెంటు డిపాజిట్లు, వరలక్ష్మీ డిపాజిట్లు కూడా ప్రవేశపెట్టారు.

పిల్లల ఉన్నతవిద్య, వివాహాలు, గృహ నిర్మాణాలు వగైరా దీర్ఘకాల ప్రయోజనాలకై పొదుపు చేయు డిపాజిట్లకు అనుకూలంగా 12 నెలలనుండి 120 నెలల వ్యవధిలో వడ్డీతో చెల్లించే కొన్ని పథకాలున్నాయి- బంగారునగలపై ఋణాలు కూడా యిస్తున్నారు.

అన్ని బ్యాంకులకంటే ఒక శాతం వడ్డీ అదనంగా యిస్తూ, సహకార సంస్థలు డిపాజిట్ చేస్తే మరో ఒక శాతం వడ్డీ అదనంగా యిస్తున్నాడు.

సామాన్య మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలకు ఈ బ్యాంకు ఒక కామధేనువుగానే భావిస్తున్నాడు- జామీను అప్పులు యిండ్ల స్థలాలమీద అప్పులు, రిజిస్ట్రేషన్ మీద కూడా ఋణాలు యివ్వటంతో బ్యాంకు పనిచేసే వేళల్లో మంచిరద్దీగానే వుంటుంది.

శ్రీ తోటలక్ష్మి పెరుమాళ్ళు

రిజర్వు బ్యాంకు సలహా మేరకు ప్రయారిటీ సెక్టార్ ఋణాలు. వ్యాపారాలకు వివిధ వృత్తులకు, పరిశ్రమలు, గృహ పరిశ్రమలకు 1986లో ఋణాలు అందచేసేందుకు నిర్ణయించాము. ప్రస్తుతం వున్న బ్యాంకు భవనంపైన మరో అంతస్తు నిర్మాణం- అందులో పేస్టీలాకడ్తుతెద్దామని, జాకట్టుఅప్పులు రు 10 వేలు. జామీను అప్పులు రు.3 వేలు. అర్జంటు రుణం రు. 200కు పెంచబోతున్నామని బ్యాంకు అధ్యక్షులు శ్రీ లక్ష్మి పెరుమాళ్లు వివరించారు.

84 మార్చిలో తోటలక్ష్మి పెరుమాళ్లు అధ్యక్షులుగా, బి.వి. సుబ్బారావు ఉపాధ్యక్షులుగా, వి. ఎస్. జీవేశ్వరరావు (సాయిబాబు). కె ఎస్. నాందారరావు. జి. కృష్ణారావు (జి కె). ఎస్. నరసింహారావు (పెదబాబు), ఎం. నాగేశ్వరరావు. కె. రామచంద్రరావు. మీర్జా కాల్పే హుస్సేను పాలకవర్గంగా ఎన్నికయినాక బ్యాంకును సామాన్య- మధ్య తరగతి వర్గాలకు మరింత చేరువుగా తీసుకు వచ్చేందుకు సర్వశక్తులు వినియోగిస్తున్నారు.

ప్రారంభంలో అద్దె భవనంలో వుండే ఈ బ్యాంకు 1957లోనే స్వంతభవనం కూడా సమకూర్చుకున్నది.

సహకారవంపూలంపే సదభిప్రాయం లేని ప్రస్తుతకాలంలో ప్రగతిపథంలో నడుస్తున్న ఈ సంస్థ మరింత అభివృద్ధి కాగలదని ఆశిద్దాం.

- పిడుగురామలింగయ్య

బ్యాంకు సొంతభవనం

హనుమాన్‌జంక్షన్‌లో తపాలా కార్యాలయ నూతన భవనం

నూజివీడు, ఫిబ్రవరి 17: యిక్కడికి సమీపంలోని హనుమాన్ జంక్షన్‌లో, అయిదులక్షల యాభైవేల రూపాయల వ్యయంతో నిర్మించిన తపాలా శాఖ నూతన భవనానికి పోస్టుమాస్టరు జనరల్ శ్రీ వి. సైదులుచే ప్రారంభోత్సవం జరిగింది

నూజివీడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మాదల వెంకటేశ్వరరావు, గుడివాడ పోస్టలు సూపరింటెండెంటు శ్రీ కె. వరప్రసాద్, బావుపాడు వర్సంచి శ్రీ ఎ. లక్ష్మీనారాయణ, బావుపాడు మండల కె.డి. నాయకులు శ్రీ గోగినేని వెంకటాద్రి, అం. ప్ర. తూర్పు డివిజన్ పోస్టలు డైరెక్టరు కుమారి యశోదర ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కె. డి. నాయకులు శ్రీ గోగినేని వెంకటాద్రి పి.యం జి. శ్రీ సైదులుకు ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు. (క)

మానికొండలో కుష్టు నివారణ దినోత్సవం

మానికొండ, ఫిబ్రవరి17 : గాంధీజీ వర్ధంతి సందర్భంగా గ్రామంలో జాతీయ కుష్టు నివారణ దినోత్సవం స్థానికుల సహకారంతో సర్పంచ్ శ్రీ గోగినేని కోటేశ్వరరావు అధ్యక్షతన జరుపబడింది ముఖ్య అతిథి డా॥ వేమూరి రామోహనరావు కుష్టువ్యాధి నివారణకు గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు.

కేపరపల్లి కుష్టు నివారణ కేంద్రం వైద్యాధికారి డా॥ వాడవల్లి సేతుమాధవరావు ప్రసంగించారు. కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీఅధ్యక్షులు శ్రీ కొల్లి వెంకటేశ్వరరావు, తమ విరాళంగా కొనుంకు స్టీలు పళ్లెములు, గ్లాసులు అందజేశారు. కుష్టునివారణ కార్యకర్త శ్రీ కోమటి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

అనంతరం కేపరపల్లి కుష్టునివారణ కేంద్రం నిబ్బంది కుష్టువ్యాధిపై "పోలో ఎర్రిడికేషన్" సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు. (క)

బాపట్లలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

బాపట్ల, ఫిబ్రవరి 17 : సద్గురు త్యాగరాజస్వామి వారి ఆరాధన ఉత్సవాలు శ్రీ గాయత్రీ సంగీత కళాశాల ఆధ్వర్యములో ఆరు రోజులు శ్రీ త్యాగరాజ భక్త బృందం ఆధ్వర్యంలో నవాహ్నికంగా శ్రీ భావవారాయణ స్వామి దేవస్థానంలో జరిగాయి.

గాయత్రీ కళాశాలవారి కార్యక్రమంలో శ్రీమతి సి. హెచ్. సూర్యప్రభ, కె. నగరాజకుమారి, సి.హెచ్. శకుంతలాదేవి, సంగీత కళాశాల విద్యార్థినులు కచేరీలు చేశారు.

శ్రీ త్యాగరాజ భక్త బృందం నిర్వహించిన ఉత్సవాల్లో శ్రీ చెరుకూరి శ్రీశైలం బృందం నాదస్వర కచేరి, ప్రముఖ విద్వాంసులు శ్రీ దుడ్డు దక్షిణామూర్తి భాగవతార కచేరీ, శ్రీమతి యం. ఎ. మంగమ్మ గాత్రం, దేశరాజు. కామేశ్వరి గాత్ర కచేరీలు, శ్రీ ప్రభ్యా ఆంజనేయ శర్మ, శ్రీ గుంటుపల్లి రామమూర్తిగార్ల గాత్రం, శ్రీమతి వి.యస్. లక్ష్మీరావు. త్యాగరాజ ఉపదారక్తి రచనల గానం, రేపల్లె శిష్టాల రాజశేఖరం సప్త తంత్ర వాయులిన వాద్య కచేరీ, కుమారి పిల్లుట్ల అనసూయ వీణా కచేరి, శ్రీ ప్రభావ సుబ్రహ్మణ్య శాస్త్రి హరికథ గానంతో సభలు ముగిశాయి. కళాకారులందరిని సభ నిర్వాహకులు శ్రీ చెరుకూరు శ్రీశైలం సన్మానించారు. (వి)

వీరవాసరంలో స్పీడ్‌బ్రేకర్ల ఆవశ్యకత

వీరవాసరం, ఫిబ్రవరి 17 : నిత్యం వందలాది విద్యార్థులు, ప్రయాణీకులతో రద్దీగావుండే ఇక్కడి బస్‌స్టాండ్ సెంటర్లో స్పీడ్‌బ్రేకర్లులేక, వాహనాలు వేగంగా వెళ్ళడంతో స్థానికులు తీవ్ర ఆందోళన పడుతున్నారు. పాలకొల్లు, భీమవరం రోడ్లను కలిపే బ్రహ్మణచెర్వు రోడ్డునుంచి వచ్చే వాహనాలు స్పీడ్‌గా రావడంతో టర్నింగ్‌లోవున్న దుకాణాలను వాహనాలు ఢీకొనే ప్రమాదముంది. బ్రహ్మణ చెర్వు వీరవాసరం రూటులో లారీలు వెళ్ళడం నిషేధం అయినా లారీలు నిత్యం ప్రయాణం చేస్తుంటాయి. బస్‌స్టాండ్ సెంటర్లో పాలిటెక్నిక్, ప్రైవేట్ కాలేజ్, సేవాశ్రమ ప్రింటర్స్‌వద్ద జూనియర్ కాలేజీ, హైస్కూలు వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయమని పంచాయితీ ప్రజలు ఎన్ని విజ్ఞప్తులుచేసినా ఆర్. అండ్ బి. అధికారులు పట్టించుకొనుటలేదు. (క)

'బందరు-పెదపట్నం బస్సులు పెంచాలి'

బందరు, ఫిబ్రవరి17: "బందరునుండి పెదపట్నానికి వున్న రెండు ఏటిఓబస్సులు మాత్రమే తిరగటంతో ప్రయాణీకులు నానాఅగచాట్లకు గురవుతున్నారు కనీసం ఈ బస్సుల సంఖ్య నాల్గుకు పెంచితే తప్ప ఈ రూటులోని గ్రామీణులకు సౌకర్యాలు ఏర్పడవు. ప్రైవేటు బస్సులకు అనుమతించకపోతే ఆర్ టి.సి. బస్సులయినా ఈ రూటులో వెంటనే తిరిగేందుకు అధికారులు చర్యలీతుకోవాలని" పెదపట్నం సర్పంచి శ్రీ పీతల ఏసేజు కోరుతున్నారు. (వి)

నిజం తెలుసుకో !

నిజం తెలుసుకో
నిలదీసి అడుగనేర్చుకో !
ఏ కులానికా కులంలో
మేమే గొప్పోళ్ళమంటూ
గొప్పగాను చెప్పుకుంటూ
గొంతులు కోస్తుంటారు—

కులంపేరు చెప్పుకుంటూ
పదవులన్నీ పట్టుకుంటూ
పనికిరాని పనులు చేస్తూ
భ్రష్టులుగను జీవిస్తూ
గొంతులు కోస్తుంటారు-

నాయకులని చెప్పుకుంటు
నామాలను పెట్టుకుంటూ
గోతులలో తోచుకుంటూ
కులాన్నంత దోచుకుంటూ
గొంతులు కోస్తుంటారు—

-సర్దార్ కె. ఎన్. మూర్తి

బుట్టాయగూడెం ప్రాంతంలో పొగాకు పంటకు చీడ

బుట్టాయగూడెం, ఫిబ్రవరి 17 : బుట్టాయగూడెం చుట్టుప్రక్కల ప్రాంతాలలో పొగాకు మీద లద్దెపురుగు తేనె మంచు మొదలగు చీడపురుగులు కనబడుతున్నాయని. అందువల్ల లద్దెపురుగులు ఆకులను తినేసి నష్టం కలుగచేస్తున్నాయని. ఈ పురుగులను చేబులతోనే నివారించ వచ్చని, లద్దెపురుగును ఎండోసల్ఫాన్ 35 శాతం ఇ.సి. 30 లీటర్లు, 20 లీటర్ల నీటిలో 50 శాతం తడ్డుతో ఏ నీటిలో కలిపి స్ప్రేచేయాలని వ్యవసాయ ఉపసంచాలకులు శ్రీ అప్పారావు పొగాకు రైతులకు తెలియజేశారు.

పురుగు నివారణకు థియోమిటాన్ 25 ఇసి అనే రసాయన్ని ఎకరానికి 125 మిల్లీ మీటర్లు పొట్టన స్ప్రే చేసి నివారించ వచ్చునని ఆయన తెలిపారు. రైతులు ప్రస్తుత స్థితిలో చాలా మేర్కొని పై మందులను ఉపయోగించ వలసినదని ఆయన కోరారు. (క)

రెచ్చగొట్టే సినిమాలు

అతడు పైట్లు, ఓ నాలుగు డ్యూయెట్లు, రెండు క్లబ్బు సాంగ్స్, ఓ రేప్‌సీన్ అన్నీకలిపి కలగాపులగంగా ఓ వదహారు రీళ్లు లాగించేస్తే సినిమా తయారవుతోంది. పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్లుగా, ఏదో కాస్త రిలీఫ్‌గా ఉంటుందికదాఅని సినిమాకి వెళ్తే ఎదురయ్యేది తలనొప్పి. వాస్తవిక జీవితాన్ని ప్రతిబింబిస్తూ, నిత్యం మనం జీవితంలో ఎదుర్కొనే సమస్యలూ, కారణపడే సంఘటనలతో వచ్చే సినిమాలు చాలాతక్కువ. సినిమా ఎంత చెత్తగా ఉన్నా, అశ్లీల దృశ్యాలూ, చవకబారు హాస్యం ఉన్నా చాలా సినిమాలని మహిళా చిత్రాలని వర్ణించడం ఓ రివాజైపోయింది మహిళా చిత్రమంటే ఎంతో క్లాసుగా ఉంటుందని వెళ్తే మిగిలేది తలనొప్పే. సినిమాలు చూసే జనం ఆ హీరోల్లాగా ప్రవర్తించాలనుకోవడం. వారిని అనుకరించడం చాలా శోచనీయమైన విషయం. సినిమాల ప్రభావం అంతగా ఉంటుంది ప్రజలమీద. సినిమా అనేది విజ్ఞానదాయకంగానో, లేక వినోదదాయకంగానో ఉండాలిగాని ప్రజల్ని రెచ్చగొట్టేవిగా ఉండకూడదని నా అభిప్రాయం.

-ఎం.ఎస్.ఎల్. జోగేశ్వరి
వీరవల్లి, (విశాఖపట్నం)

శైలిలో మార్పు

నేటి సమాజములో వస్తున్న మార్పులకు అద్దంపట్టేవిధంగా నేటి సినిమాలలో చిత్రీకరణ శైలిలో మార్పు నెమ్మదిగా ప్రవేశిస్తున్నట్లు ఇటీవల వస్తున్న చిత్రాలనుబట్టి అర్థమవుతున్నది.

చిత్ర నిర్మాణములో వ్యాపార దృష్టి పెరిగిపోయింది. ప్రజల బలహీనతలను ఆధారం చేసుకొని ఎక్కువగా సెక్సును, అసహ్యకరమైన దృశ్యాలను చూపెడుతున్నాడు. కొన్ని చిత్రాల్లో మాత్రం ప్రజల సమస్యలను ఆధారంగా చిత్రించి తగు పాళ్ళలో శృంగార హాస్యాన్ని అందించడం జరుగుతోంది.

-ఎల్. సి. హెచ్. రాజేంద్రరాజు
పావినేనివల్లి (ప్రకాశం)

పొగరాని పొయ్యిల నిర్మాణంలో శిక్షణ

బాపట్ల, ఫిబ్రవరి17: ఇక్కడకు సమీపంలోని పిట్టలవాని పాలెంలో సమాజ - గ్రామీణాభివృద్ధి సంస్థ ("కార్డ్స్") ఆధ్వర్యంలో "అగ్రోఫ్రెండ్ సెల్స్ అండ్ ఇంప్లిమెంట్సు లిమిటెడ్" సహకారంతో "పొగరానిపొయ్యిలని ద్వాణశిక్షణాశిబిరం" గ్రామ సర్పంచ్ శ్రీ గోకరాజు సర్వరాజు అధ్యక్షతన జరిగింది ఈ సభలో ప్రధాన ఉపన్యాసకులు అగ్రో ఫ్రెండ్‌సెల్ అండ్ ఇంప్లిమెంట్స్‌లిమిటెడ్(ఆపిల్)జిల్లాఅసిస్టెంట్ మేనేజర్ శ్రీ జి. హరనాథ్‌బాబు మాట్లాడుతూ గోబర్‌గ్యాస్, పొగరాని పొయ్యి, గాలిమర, సోలార్ కుక్కర్ వంటి ఇంధన వనరులు తమ సంస్థ ప్రజలకు అందిస్తున్నదన్నాడు. ముఖ్య అతిథి సమితి అధ్యక్షులు శ్రీ డి. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, "కార్డ్స్" సంస్థ మంచి కార్యక్రమాన్ని చేపట్టింది. మహిళలు పొగరానిపొయ్యి నిర్మాణాన్నే పాటు కుటుంబ నియంత్రణ, పొదుపు పరిసరాల పరిశుభ్రత శిశు సంక్షేమంపై గూర్చి వివిధ ప్రచారంచేయాలన్నారు.

సంస్థ ఫీల్డు-కో-అర్గనైజరు శ్రీ కె. బాలకోటి, సంస్థ మేనేజరు శ్రీయం. జోసెఫ్‌కుమార్, శ్రీ దాని మత్తయ్య చేబ్రోలు సాల్మన్ ప్రభృతులు మాట్లాడారు. శ్రీ జి.దీనబాబు వందన సమర్పణ చేశారు. (వి)

కైకలూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం

కొండూరు ఫిబ్రవరి17: అకాల వర్షాల వల్ల తడిసిపోయి రంగుమారినధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయుటకుగాను ఇక్కడిప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో కైకలూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇటీవల హోంశాఖ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రారంభించారు.

నాటి సభకు ముఖ్య అతిథిగామాజీశాసన మండలి సభ్యులు శ్రీ కమ్మూరి విఠల్ రావు పాల్గొన్నారు. గుడివాడ డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ ఎస్. గయాజుద్దీన్ వందన సమర్పణ చేశారు.

తెనాలి పాఠశాలకి నూతన భవనం

తెనాలి, ఫిబ్రవరి 17 : స్థానిక వివేకానందలోని శ్రీకృష్ణదేవరాయ విజ్ఞాన సమితి హైస్కూలు నూతనభవనాన్ని డా॥ పాటిబండ్ల దక్షిణామూర్తి ప్రారంభించారు. సభకు ముఖ్యఅతిథిగా డిప్యూటి ఎడ్యుకేషనల్ ఇన్‌స్పెక్టర్ బి. వెంకట్రావుయ్యు పాల్గొన్నారు. కరస్పాండెంటు దొడ్డపనేని ధర్మారావు నివేదిక సమర్పించారు.

నా సమస్య శీర్షికకు కూపన్

ఆంధ్ర పత్రిక చదివేవారు "నా సమస్య" శీర్షికతో తమకి ఎదురయ్యే సమస్య గురించి రాసి పంపితే వేయాలనుకుంటున్నాము. రచనతో పాస్‌పోర్టు సైజు ఫొటో పంపితే పంపవచ్చు. రచనతో ఈ క్రింది కూపన్‌ను జతపరచాలి

పేరు.....

చ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మార్కెటింగ్ శాఖ, విజయవాడ.

టెండరు నోటీసు

నెం. 7/85-86, తేది : 10-2-86

ఈ దిగువ తెలియపర్చిన పనులకు ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ ఇరిగేషన్ డిపార్టుమెంట్ మరియు పంచాయితీరాజ్ డిపార్టుమెంట్‌లకు చెందిన IV మరియు V వ తరగతి రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి వేర్వేరుగా సీలు వేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (మార్కెటింగ్) విజయవాడ వారిచే కోరబడుచున్నవి. టెండర్లను యీ దిగువ తెలియపర్చిన ఆ యా డివ్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (మార్కెటింగ్) లకు 6-3-1986 సాయంత్రం 3-00 గంటలలోగా వారి ఆఫీసులకు అందునట్లు పంపవలెను. పదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు ఆయా డివ్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (మార్కెటింగ్) వార్లచే వారి కార్యాలయంలో హాజరైన టెండర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

షెడ్యూలు

వ. నెం.	పని పేరు	నుమారు పని విలువ	ధరావతు సొమ్ము 2½% వంతున	ధరావతును డి.డి. రూపంలో చెల్లించవలసిన వర్సన్-ఇన్-ఛార్జి వివరం
	గుంటూరుజిల్లా :			
1.	పత్తెనవల్లి మార్కెట్‌యార్డులో పశువుల షెడ్ నిర్మాణము	రూ. 106000	రూ. 2650	చేర్మన్, వ్యవసాయ మార్కెట్‌కమిటి పత్తెనవల్లి
2.	పత్తెనవల్లి మార్కెట్‌యార్డులో కానిటరి బ్లాకు నిర్మాణము	77000	1925	-డిటో-
3.	పత్తెనవల్లి మార్కెట్‌యార్డులో ప్రస్తుతమున్నరోడ్డుపైన రెండు వరుసలు రాతికంకర పరచుట	96000	2400	-డిటో-
4.	పత్తెనవల్లి మార్కెట్‌యార్డులో ఓపెన్ ప్లాట్‌ఫారంలోని గోదాముకు స్టీలు ట్యూబులర్ ట్రస్సెస్‌లు మరియు జి సి ఐ రేకులు సరఫరాచేసిబిగించుట	77000	1925	-డిటో-
5.	దావట్ల మార్కెట్ యార్డులో ఆఫీసు భవనము నిర్మాణము	404000	10100	చేర్మన్, వ్యవసాయ మార్కెట్‌కమిటి దావట్ల
6.	దావట్ల మార్కెట్‌యార్డులో రైతుల విశ్రాంతి భవనము నిర్మాణము	250000	6250	-డిటో-
7.	దావట్ల మార్కెట్‌యార్డులో వెటర్నరి డిస్పెన్సరి నిర్మాణము	119000	2975	-డిటో-
8.	దావట్ల మార్కెట్‌యార్డులో పశువులషెడ్ 25మీ × 7.5మీ. స్టీలుట్యూబులర్ ట్రస్సెస్‌లు సరఫరా చేసి బిగించుట	55000	1375	-డిటో-
9.	భట్టిప్రోలు మార్కెట్‌యార్డులో రూరల్ గోడవున్ నిర్మాణము	390000	9750	చేర్మన్, వ్యవసాయ మార్కెట్‌కమిటి రేపల్లె
10.	రేపల్లె మార్కెట్ యార్డులో గోడవున్ నిర్మాణము	407000	10175	-డిటో-
11.	దుగ్గిరాల మార్కెట్‌యార్డులో జనరేటర్ రూము నిర్మాణము	43000	1075	వర్సన్-ఇన్-ఛార్జి, వ్యవసాయ మార్కెట్‌కమిటి తెనాలి
12.	చిలకలూరిపేట్ట మార్కెట్ యార్డులో రైతుల విశ్రాంతి భవనము నిర్మాణము	262000	6550	చేర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, చిలకలూరిపేట
13.	చిలకలూరిపేట మార్కెట్ యార్డులో ప్రస్తుతమున్న రోడ్డుపైన రెండు వరుసలు రాతి కంకర పరచుట	70000	1750	-డిటో-
14.	పిడుగురాళ్ళ మార్కెట్‌యార్డులో ప్రహరీగోడ నిర్మాణము.	154000	3850	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, పిడుగురాళ్ళ.
15.	పిడుగురాళ్ళ మార్కెట్‌యార్డులో గోడవున్ నెం.1(30మీ × 15మీ) నిర్మాణము.	412000	10300	-డిటో-
16.	పిడుగురాళ్ళ మార్కెట్‌యార్డులో గోడవున్ నెం.2 నిర్మాణము.	412000	10300	-డిటో-
17.	దాచేపల్లి మార్కెట్‌యార్డువద్ద ప్రహరీగోడ నిర్మాణము. (మాచెర్ల రోడ్డువైపు సౌండిగల్ రోడ్డు ముందు భాగము)	274000	6850	-డిటో-
18.	(ఎ) దాచేపల్లి మార్కెట్‌యార్డు వద్ద ప్రహరీగోడ నిర్మాణము. (సెంట్రల్ వేర్‌హౌసింగ్ స్టీల్డువైపు మరియు ఇండస్ట్రియల్ ఎస్టేట్ వైపు)	260000	6500	-డిటో-
18.	(బి) దాచేపల్లి మార్కెట్‌యార్డులో వ్యవసాయగోడవున్‌నిర్మాణము.	325000	8125	-డిటో-
19.	దాచేపల్లి మార్కెట్‌యార్డులో పశువుల షెడ్ నిర్మాణము.	122000	3050	-డిటో-
20.	దాచేపల్లి మార్కెట్‌యార్డులో వేయింగ్ షెడ్‌కు స్టీలుట్యూబులర్ ట్రస్సెస్‌లు ఆర్.ఎస్.జె. రూఫ్స్ సరఫరాచేసి బిగించుట మరియు జి.సి.ఐ. రేకులతో పై కప్పు వేయుట.	117000	2925	-డిటో-
21.	దాచేపల్లి మార్కెట్‌యార్డులో కానిటరి బ్లాకులు నిర్మాణము.	76000	1900	-డిటో-
22.	వేమూరు మార్కెట్‌యార్డులో ఆఫీసు-కం-గోడవున్‌నిర్మాణము.	396000	9900	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, తెనాలి.
23.	తెనాలి మార్కెట్‌యార్డులో గోడవున్ నిర్మాణము.	396000	9900	-డిటో-
24.	వినుకొండ మార్కెట్‌యార్డులో షాపు-కం-గోడవున్ నిర్మాణము.	390000	9750	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, వినుకొండ.
25.	వినుకొండ మార్కెట్‌యార్డులో రూరల్‌గోడవున్‌కు సవరించిన అంచనా.	336000	8400	-డిటో-
26.	వినుకొండ మార్కెట్‌యార్డులో వంప్‌సెట్‌తో బోర్‌వెల్ ఏర్పాటు చేయుట.	20000	500	-డిటో-
27.	వినుకొండ మార్కెట్‌యార్డులో కానిటరి బ్లాకు నిర్మాణము.	73000	1825	-డిటో-
	కృష్ణా జిల్లా :			
28.	కైకలూరు మార్కెట్‌యార్డులో రైతుల విశ్రాంతి భవనము నిర్మాణము.	384000	9600	చైర్మన్/ వర్సన్-ఇన్‌ఛార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటి, కైకలూరు
29.	కైకలూరు మార్కెట్‌యార్డులో కవర్డ్‌ప్లాట్‌ఫారం నిర్మాణము.	223000	5575	-డిటో-
30.	గంపలగూడెంమార్కెట్‌యార్డులో నీటి కుళాయిలు 2 నెంబర్లు నిర్మాణము.	13000	325	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, తిరువూరు.
31.	గంపలగూడెం మార్కెట్‌యార్డులో 6" బోరు. హెండ్‌పంపుతోసహా వేయుట.	17200	430	-డిటో-
32.	గొల్లపూడి మార్కెట్‌యార్డులో 150 ఎం.ఎం. వ్యాసం గల బోరువెల్ ఏర్పాటు చేయుట.	32000	800	చైర్మన్/ వర్సన్-ఇన్‌ఛార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటి, విజయవాడ.
33.	నందిగామ మార్కెట్‌యార్డులో ముళ్ళతీగె కంచె వేయుట.	66000	1650	చైర్మన్/ వర్సన్-ఇన్-ఛార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటి, నందిగామ.
34.	కంచికచర్ల మార్కెట్‌యార్డులో ముళ్ళతీగె కంచె వేయుట.	32500	815	-డిటో-
35.	కంచికచర్ల మార్కెట్‌యార్డులో డ్రైయింగ్ ప్లాటుఫారం నిర్మాణము.	105000	2625	-డిటో-
36.	కంచికచర్ల మార్కెట్‌యార్డులో అక్షన్‌ప్లాట్‌ఫారం నిర్మాణము.	224000	5600	-డిటో-
37.	కంచికచర్ల మార్కెట్‌యార్డులో ప్రహరిగోడ నిర్మాణము.	297000	7425	-డిటో-
38.	కంచికచర్ల మార్కెట్‌యార్డులో ఆఫీసు-కం-గోడవున్ నిర్మాణము.	367000	9175	-డిటో-
	పశ్చిమగోదావరి జిల్లా :			
39.	పడాల మార్కెట్‌యార్డులో పశువుల నీటి కుళాయిలు 2 నెంబర్లు నిర్మాణము.	18400	460	చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, తాడేపల్లిగూడెం.
40.	పడాల మార్కెట్‌యార్డులో క్యాంటీన్‌భవనము నిర్మాణము.	252000	6300	-డిటో-
41.	పెనుగొండ మార్కెట్‌యార్డులో పశువుల షెడ్ నిర్మాణము	139000	3475	చైర్మన్/ వర్సన్-ఇన్-ఛార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటి, తణుకు.
42.	పెనుగొండమార్కెట్ యార్డు ముందుభాగములో ప్రహరీ గోడ నిర్మాణము	183500	4590	-డిటో-
43.	అత్తిలి మార్కెట్ యార్డులో పశువుల షెడ్డు నిర్మాణము	149000	3725	-డిటో-
44.	అత్తిలి మార్కెట్ యార్డులో ముందుభాగములో ప్రహరీగోడ నిర్మాణము	198000	4950	-డిటో-
45.	ధర్మాజీగూడెం మార్కెట్ యార్డులో రైతుల విశ్రాంతి భవనము నిర్మాణము	23000	5750	చైర్మన్, వ్యవసాయ మార్కెటు కమిటి, చింతలపూడి
46.	ధర్మాజీగూడెం మార్కెట్ యార్డులో కానిటరిబ్లాకునిర్మాణము	20000	500	-డిటో-
47.	ధర్మాజీగూడెం మార్కెట్ యార్డులో పశువుల షెడ్డు నిర్మాణము	126000	3150	-డిటో-
48.	ధర్మాజీగూడెం మార్కెట్ యార్డులో నీటి సరఫరాకొరకు బోరువెల్ మోటారుతో సహా ఏర్పాటు చేయుట	47500	1188	-డిటో-
49.	ధర్మాజీగూడెం మార్కెట్ యార్డులో ప్రహరి గోడ నిర్మాణము	99000	2475	-డిటో-
50.	జంగారెడ్డిగూడెం మార్కెటు యార్డులో కానిటరి బ్లాకు నిర్మాణము	20000	500	చేర్మన్/ వర్సన్-ఇన్-ఛార్జి, వ్యవసాయ మార్కెటు కమిటి, పోలవరం
51.	జంగారెడ్డిగూడెం మార్కెటు యార్డులో పశువుల షెడ్డు నిర్మాణము	142000	3550	-డిటో-
52.	జంగారెడ్డిగూడెంమార్కెటు యార్డులో ఉత్తరవైపున ముళ్ళ తీగ కంచె ఏర్పాటు చేయుట	62000	1550	-డిటో-
53.	ఏలూరు మార్కెటు యార్డులో పశువులషెడ్డు నెం.1నిర్మాణము	160000	4000	చేర్మన్/ వర్సన్-ఇన్-ఛార్జి, వ్యవసాయ మార్కెటు కమిటి, ఏలూరు
54.	ఏలూరు మార్కెటు యార్డులో పశువులషెడ్డు నెం.2నిర్మాణము	160000	4000	-డిటో-
55.	ఏలూరు మార్కెటు యార్డులో వ్యవసాయగోడవున్‌నిర్మాణము	368000	9200	-డిటో-
56.	ఏలూరు మార్కెటు యార్డులో కల్వర్టు నెం. 2 నిర్మాణము	59000	1475	-డిటో-
57.	ఏలూరు మార్కెటు యార్డులో వేయింగ్ షెడ్డు నెం. 2కు పై కప్పు వేయుట	115000	2875	-డిటో-

షరతులు :

1. టెండరు షెడ్యూళ్ళను పశ్చిమ గోదావరిజిల్లాకు సంబంధించిన పనులకు డివ్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) రాఘవాచారిపేట, రామచంద్రరావుపేట, ఏలూరు వారి నుంచిన్నీ మరియు కృష్ణా జిల్లాకు సంబంధించిన పనులకు డివ్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) 15/74, అశోక్‌నగరు, విజయవాడ - 10 వారి నుంచిన్నీ మరియు గుంటూరు జిల్లాకు సంబంధించిన పనులకు డివ్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (మార్కెటింగ్), ఓల్డు మార్కెటు యార్డు, గుంటూరు (ఆం. ప్ర.) వారి నుంచిన్నీ రు. 52/- లకు డిమాండు డ్రాఫ్టును కట్టి 3-3-86 నుంచి 4-3-86 వరకు అన్ని పనిదినములలోనూ ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

2. టెండరు షెడ్యూల్సు సరఫరా నిమిత్తం దరకాస్తు ఫారమును టెండరు పెట్టుటకు తమకు గల అర్హతను రుజువుపర్చే పత్రాలతో సహా పై తెలియపర్చిన ఆయా డివ్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్) వార్లకు దాఖలుచేసుకొనవలెను. పదరు దరకాస్తుతోపాటు కమీషనరు పర్ డెవలప్‌మెంట్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, ఏ. పి. హైదరాబాద్ వారి పేర్న ఏదేని షెడ్యూలు ద్వాంకుపై రూ 52/- లకు డ్రా చేసిన డిమాండు డ్రాఫ్టును (ఈ మొత్తం తిరిగి యివ్వబడదు) జతపర్చవలెను. టెండరు షెడ్యూలు దరకు సక్రమంగా డి డి జతపర్చకున్నను, తమ రిజిస్ట్రేషన్ తాలూకు సరియైన రుజువులు జతపర్చకున్ననూ పదరు దరకాస్తులు నిరాకరించబడును.

3. టెండరు షెడ్యూళ్ళకు దరకాస్తులు స్వీకరించు అఖరు తేదీ: 25-2-86.

4. షరతులతో కూడిన టెండర్లు నిరాకరించబడును. ఏ టెండరు నైననూ లేదా అన్ని టెండర్లను పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుట లేదా నిరాకరించుటకు లేదా పనిని విభజించి పలువురు టెండరర్లకు అప్పజెప్పుటకు కమీషనర్ పర్ డెవలప్‌మెంట్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, ఏ. పి. హైదరాబాద్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్). విజయవాడ వారిచే హక్కు రిజర్వు చేసుకొనబడినది.

5. పరిశ్రమల శాఖచే ధృవీకరించబడిన చెల్లుబాటులో వున్న ఎస్. ఎస్. ఐ. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కలిగియున్నవారికి, మెకానికల్ పనులకు టెండరు పెట్టినపుడు దరావతు చెల్లించుటలో మినహాయింపు యివ్వబడినది. అయితే అంగీకరించబడిన టెండర్లు వారు ఎస్. ఎస్. ఐ. యూనిట్‌కు చెందినవా చెందకపోయిననూ, నిర్ణీత దరావతు సొమ్మును చెల్లించవలసి యుండును. ఇతరులకు యిటువంటి మినహాయింపులు అనుమతింపబడవు.

6. దరావతు నిమిత్తం డిమాండు డ్రాఫ్టులను చేర్మన్ లేదా సంబంధిత వర్సన్-ఇన్‌ఛార్జీ, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ పేర్న ఏదేని షెడ్యూలు ద్వాంకుపై డ్రా చేసి, టెండరు షెడ్యూలుకు జతపర్చవలెను.

7. తగినంత ధరావతు జతపర్చకున్నను, సక్రమంగా చెల్లించకున్నను, టెండర్లు నిరాకరించబడును.

8. పనులు పూర్తిచేయవలసిన కాలము : 1 నుంచి 4, 6 నుంచి 8, 11 నుంచి 14, 17 నుంచి 21, 26 నుంచి 27, 29 నుంచి 36, 39 నుంచి 54, 56 నుంచి 57 పనులకు 3 మాసములు మరియు 5, 9, 10, 15 నుంచి 16, 22 నుంచి 25, 28, 37 నుంచి 38, 55 పనులకు 4 మాసములు.

9. 10%(-) కంటే తక్కువ కోట్‌చేసిన టెండరు 10%(-)కు తక్కువ మొత్తమునకు, కోట్‌చేసిన పర్సంటేజికి గల తేడాకు సమానమైన మొత్తంను అదనపు సెక్యూరిటి డిపాజిటుగా చెల్లించవలెను.

[సం] పి. వి. యన్. శాస్త్రి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
(మార్కెటింగ్), విజయవాడ.

DIPR No. 592/Advt-I/C2/86.

పత్రికలపై శిక్షు తీవ్రవాదుల ఆగడాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : పంజాబులోని తీవ్రవాదులు, అఖిలభారత విద్యార్థి సమాఖ్య సభ్యులు పత్రికా విలేఖరులను, సంపాదకులను వేధించడం పట్ల భారత సంపాదకుల గిల్డు తీవ్రఆందోళన వ్యక్తం చేసింది.

నిన్న ఇక్కడ జరిగిన గిల్డు వార్షిక సమావేశం తీవ్రవాదుల వేధింపుచర్యల పట్ల ఆందోళన ప్రకటించింది.

చంపవలసిన వారిపేర్ల జాబితాను చిక్కు విద్యార్థి సమాఖ్య విడుదల చేయడాన్ని ఒక తీర్మానంలో ఖండించాడు.

శిక్కువిద్యార్థి సమాఖ్య చర్యపత్రికా స్వాతంత్ర్యాన్ని కోసేవాడు ఖండించాలని సమావేశం విజ్ఞప్తిచేసింది.

పత్రికలను బెదిరించే తీవ్రవాదుల ఆగడాలపట్ల పాఠకులు అప్రమత్తంగా వుండాలని కూడా ఆ తీర్మానంలో కోరారు.

శిక్కువిద్యార్థిసమాఖ్య జనవరి 26న ఒక జాబితాను విడుదలచేసిందనీ, ఆ జాబితాలోని వ్యక్తులు ఒక వర్గానికి శత్రువులని ముద్రవేశారని, ఈ రకమైన వేధింపులు పత్రికా స్వేచ్ఛకే భంగకరమని గిల్డు పేర్కొన్నది.

జర్నలిస్టులపై లెనిపోని నిందలు వ్యాపింప చేస్తున్నారని, దీని వల్ల వారికి ప్రాణాపాయం కలుగవచ్చునని సమావేశం పేర్కొన్నది.

పత్రికలపై పదారకాలుగా వత్తిడులు వస్తున్నాయనీ ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలో ఇవి హెచ్చుగా వున్నాయనీ గిల్డు విచారం వ్యక్తం చేసింది.

పత్రికలు తమ కర్తవ్యాన్ని నిర్వహించాలనీ, ప్రభుత్వాలుగానీ, వ్యాపార సంస్థలుగానీ, విదేశీ సంస్థలుగానీ, రకరకాలుగా తీసుకువచ్చే వత్తిడులకు తలొగ్గరాదని ఒక తీర్మానంలో కోరాడు.

ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ అత్యవసరమైందని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యను సంపాదకుల గిల్డు అభినందించింది.

ఎడ్ల బండిని లారీ ఢీ : వ్యక్తి మృతి

పెద్దాపురం, ఫిబ్రవరి 17 : జగ్గంపేట సరిహద్దు గ్రామమైన రామవరం వద్ద జాతీయ రహదారిపై రోడ్ ప్రమాదంలో ఆదుగొల్లు వెంకన్న (18) అనే యువకుడు మృతిచెందాడు, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.

బూరుగుపూడి నుండి జగ్గంపేట వస్తున్న రెండెద్దుల బండిని వెనుక వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. బండిమీద వున్న వెంకన్న అక్కడికక్కడే మృతిచెందగా అతనితో వున్న పాటంశెట్టి ఎరకన్న తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చాడు. బండిని ఢీకొన్న లారీ ఆపకుండా పోయిందని, దానిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు జగ్గంపేట ఎస్.ఐ. శ్రీ యం.ఎ. అలీషా తెలిపాడు. పెద్దాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. కృష్ణారావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరుగుతుంది. (క)

యలమంచిలిలో మున్సిపల్ సిబ్బంది సమ్మె

యలమంచిలి, ఫిబ్రవరి 17 : ఆంధ్రప్రదేశ్ మునిసిపల్, పంచాయితీ వర్కర్సు ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఇక్కడి కార్మికులు ఈనెల 14నుండి నిరవధిక సమ్మె మొదలుపెట్టాడు.

తమ 15 కోర్కెలను రాష్ట్రప్రభుత్వం అంగీకరించనందున ఈ సమ్మె చేయడం జరిగిందని ఇక్కడి పంచాయితీవర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ ఈరిగిల గణ్ణాలు అన్నాడు.

తదనంతరం కార్మికులు జరిపిన పూరేగింపుకి యూనియన్ అధ్యక్షుడు శ్రీ సేనాపతి చినసత్యనారాయణ నాయకత్వం చేపట్టాడు. (క)

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 3-229/86 తేది: 30-1-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, కోట మండలం, కొత్తపాలెం గ్రామంలో వున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే ఇంటి నివేశన స్థలములు నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టంద్వారా సవరించిన విధంగా 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎడుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు కోట మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికార మిస్తున్నాడు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4) ఉపవిభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరంవున్న దృష్ట్యా, నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నాడు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : కోట గ్రామము : కొత్తపాలెం

సర్వే నెం.	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణము (ఎ.సెం.)	సాగుభూమి లేక బీడు
748	మాగాణి	వేణుంబాక చంద్రశేఖరరెడ్డి	0-73	సాగు
750-బి2	"	-డిటో-	0-76	"
బి1	"	-డిటో-	0-53	"
ఎ	"	వేణుంబాక వెంకటరామిరెడ్డి	0-18	"
749-2	మెట్ట	-డిటో-	0-03	"
749-2	"	వేణుంబాక కోటారెడ్డి	0-25	"
749-1	"	-డిటో-	0-01	"
		మొత్తం :	2-49	

[సం.] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్ 3-285/85 తేది : 30-1-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, కోట మండలం, కోట గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే యింటి నివేశస్థలములు నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894. భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎడుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరుజిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4వ విభాగపు (2) వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు కోట మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నాడు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4) ఉప విభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరంవున్న దృష్ట్యా నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నాడు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలం : కోట గ్రామము : కోట మజరా కొక్కుపాడు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం (ఎ.సెం)	సాగుభూమి లేక బీడు
564/బి1	మెట్ట	పి. చంద్రశేఖరరెడ్డి	0-59	సాగుభూమి
బి2	మెట్ట	పలగాటి శేషమ్మ	0-37	"
ఎ5	మెట్ట	పి. చంద్రశేఖరరెడ్డి	0-26	"
సి1	మెట్ట	-డిటో-	0-16	"
ఎ6	మెట్ట	-డిటో-	0-25	"
		మొత్తం :	1-63	

[సం] జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

బాలల "బాలరంజని" తప్పక
మాసపత్రిక చదవండి

దక్షిణ మధ్య రైల్వే
పబ్లిక్ నోటీసు

తిరుపతి మరియు రాయచూరుల వద్ద నిర్ణీత సర్వీస్‌ఛార్జీలు చెల్లింపు పద్ధతిపై ప్రయాణీకుల తరపున టిక్కెట్లు కొనుగోలు చేయుటకు, రిజర్వేషన్ ఏర్పాటు చేయుటకు గాను "రైల్ ట్రావెలర్స్ సర్వీస్ ఏజెంట్లు"గా నియమింపబడుటకు వ్యక్తులు/సంస్థలనుండి దరకాస్తులను డివిజనల్ రైల్వే మేనేజర్, దక్షిణమధ్యరైల్వే, గుంతకల్ వారు ఆహ్వానిస్తున్నారు.

ఏజెంటుగా నియమింపబడుటకు గాను నియమ నిబంధనలలో ప్రధానమైనవి కొన్ని ఈ క్రింద యివ్వబడినవి.

(1) దరకాస్తుదారుడు జాతీయ ఇన్‌కంటాక్సు క్లియరెన్సుసర్టిఫికేట్ కలిగి యుండవలెను. క్రిమినల్ కేసులో గాని, అవినీతి కేసులో గాని శిక్షింపబడియుండకూడదు.

(2) టిక్కెట్ల కొనుగోలు చేయుటకు, రిజర్వేషన్ ఏర్పాటు కోసం నిర్ణీత సర్వీసు ఛార్జీలకు మించి దరకాస్తుదారులు వసూలుచేయకూడదు.

(3) పట్టణంలో అన్నివసతులతోకూడిన బాలినంత వసతిని, తగిన సంఖ్యలో ఖాతాదారులు వచ్చి వెళ్ళేందుకు వీలుగా అన్ని సౌకర్యములతో కలిగియుండవలెను.

(4) లైసెన్సు ఫీజు రు. 1200-/ లు, సెక్యూరిటి డిపాజిటు రు. 5000/-లు ముందుగా చెల్లిస్తూ, వాటితోపాటు రు. 15000/- లకు బ్యాంకు గ్యారంటీ యివ్వగలవారికి మూడుసంవత్సరముల కాలమునకు లైసెన్సు మంజూరు చేయబడును. పై డిపాజిట్లపై ఎటువంటి వడ్డీ చెల్లింపబడదు.

"రైల్ ట్రావెలర్స్ సర్వీస్ ఏజెంట్లు"గా నియమింపబడదలచిన వ్యక్తులు/పార్టీలు/సంస్థలు దరకాస్తుపార సమానాను, ఇందుకు సంబంధించిన నియమ నిబంధనలను స్వయంగా వచ్చి డివిజనల్‌రైల్వేమేనేజర్ / (కమర్షియల్)వారి కార్యాలయం, గుంతకల్ నందు తేది 5-3-1986 న అటోవుగా ఏవని దినమూండైనా ఆఫీసు వేళలో పొందవచ్చును.

దరకాస్తుల స్వీకరణకు చివరి తేది: 15-3-1986.

బై ఆర్డర్.

డివిజనల్ రైల్వే మేనేజర్,
గుంతకల్.

Pub. 562 / 85-86

Andhra Pradesh State Electricity Board
"సర్వీసు లైను ఖరీదు"

1. వినియోగదారులు చెల్లింపవలసిన సర్వీసు లైను ఛార్జీల గురించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఈ క్రింది విధంగా విశదీకరింపదలచుకున్నది.

2. ఎలక్ట్రిసిటీ బోర్డు నుండి సప్లయి పొందడానికి వినియోగదారులు ప్రభుత్వ భూమిపై 100 అడుగులకు మించి నెలకొల్పిన లైనుకు మరియు వినియోగదారుని ఆవరణలో నెలకొల్పిన పూర్తి లైనుకు సర్వీసు లైను ఛార్జీలు చెల్లింపవలసి వుంటుంది. ఇది 1910 ఎలక్ట్రిసిటీ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం దాలాకాలంగా భారతదేశంలో చట్టబద్ధంగా పాటింపబడుతున్నది.

3. దీని గురించి వినియోగదారులలో కొందరు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. వినియోగదారులు లైనుకు ఖరీదు చెల్లించినవుడు అది లైన్సు యొక్క స్వంత ఆస్తి కాబట్టిదని కొందరు అనుకుంటున్నారు. లైను అవసరం గురించి వినియోగదారుడు అభ్యర్థన పెట్టుకొని సర్వీసు లైను ఏర్పరిచినపుడు ఆ సర్వీసు లైనుతో ఎంత భాగానికైన అతను చెల్లించడనే విషయంలో సందేహం లేకుండా సదరు సర్వీసు లైను లైసెన్సీచే నిర్వహింపబడుతుందనే విషయం సదరు చట్టంలో స్పష్టం చేయబడివున్నది.

4. ఈ సూత్రం ఎన్నో ఎక్కువగా వుంటున్నది. బ్రిటన్‌లో కొంచెం తక్కువ స్థాయిలో ఉదారమైన విధంగా అనుసరింపబడుతున్నది. 'వలంటీర్ లోన్ కంట్రిబ్యూషన్ స్కీమ్" అనే పేరుతో దాగా ప్రచారంలో వున్నటువంటి ఈ పథకాన్ని వినియోగదారులు అది స్వచ్ఛందమైనదికాదని పొరపాటు స్వభావంగలదిగాను విమర్శిస్తూ వచ్చారు. ఇప్పుడు ఈ పథకం కొనసాగింపునకు చట్టంలో పొందుపరచబడిన అంశాలను అమలు చేయడం పట్ల బోర్డులో వ్యతిరేకత ఏమీ లేదు.

5. ఆర్థిక వనరుల సేకరణలో ఇబ్బందుల దృష్ట్యా బోర్డు "వాలంటరీ లోన్ స్కీము" అవలంబించింది. సప్లయి విస్తరణకు సంబంధించి పెట్టుబడి ఖర్చులు బోర్డుచే సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్ కంటె మించిపోవడం వలన విస్తరణకు అగు పూర్తి ఖర్చుకు సమాంతరమైన మొత్తాన్ని వినియోగదారుల నుండి రుణాలుగా పొందాలని ఇందులో ఉద్దేశింపబడుతుంది. వీలయినంత ముందు తేదీ నుండి సప్లయి విస్తరణపొందే ఉద్దేశ్యంతో వినియోగదారులు మొత్తాలు చెల్లించారు. వీరు చెల్లించిన మొత్తంను రుణాలుగా 5 ఏండ్ల పిదప వాటిని 6% మామూలు వడ్డీ (సంవత్సరానికి) తో వాపసు చేయడం జరిగింది. ఈ స్కీము స్వచ్ఛందమైనది కాదనియును తగిన వడ్డీ లభించే రుణం కాదనియును విమర్శకు గురయింది. కనుక బోర్డు 'వాలంటరీ లోన్ స్కీము'ను రద్దు చేసింది. చట్టంలోని నిబంధనల ప్రకారం వ్యవహరించాలనియును మరియు చట్టంలో ఉద్దేశించిన విధంగా "సర్వీసు లైను ఛార్జీలు" వసూలు చేయాలని కూడా బోర్డు నిర్ణయించింది. సర్వీసు లైనులో డిస్ట్రిబ్యూషను మెయిన్ నుండి వినియోగదారుని సప్లయి లభించు పాయింటు వరకు గల అన్ని పోల్స్, ఫిటింగ్స్ వగయిరా చేరివున్నాయి.

6. ఇది ఆర్ టి సి అయా ప్రాంతాలలో వినియోగదారులను మీరే బస్సు కొనుక్కుని, కార్పొరేషన్‌కు ఛార్జీలు చెల్లింపండి అని అడిగినట్లుగా వుందని కొందరు వినియోగదారులు వాదిస్తున్నారు. ఇది ఎంత మాత్రం నిజం కాదు. ఇది తప్పుడు ప్రోపగండా అవుతున్నది. ఆర్‌టిసి కి నిర్దేశిత బస్ స్టాప్‌లు ఉంటాయి. ఆ ప్రదేశాలలో ప్రయాణికులు కావాలనుకుంటే బస్సును ఆపగలరు. ప్రయాణికుడు ఆర్ టి సి వి తన ఇంటి వరకు రోడ్డు వేయమని అడగడం కాని లేదా తన ఇంటి దగ్గర బస్సు స్టాపు పెట్టమని అడగడం కాని లేదా తన ఇంటి వరకు బస్సును తీసుకొని రమ్మని అడగటం కాని ఎట్టి పరిస్థితులలోను జరగని పని. ఇది లాభదాయకమైతే మరియు అవసరమైతే అతను బస్ స్టాప్ నుండి తన నివాసం వరకు సౌకర్యం పొందటానికి అదనపు డబ్బు చెల్లించదగినదే జరగాలి.

సెక్రటరీ,
ఎ. పి. స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు
హైదరాబాదు-49.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao, at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3. Editor S. Radhakrishna
Phones : Business : 61247, 61248. Editorial : 75667.

ఎన్.టి.ఆర్. పదవిలో కొనసాగరాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : హైదరాబాద్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ పెద్దఎత్తున దౌర్జన్యం అధికార దుర్వినియోగానికి పాల్పడి నప్పటికీ ప్రజలు ఇచ్చిన తీర్పు తర్వాత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఒక్క నిముషంగూడా అధికారంలో ఉండకూడదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళ్రావు అభిప్రాయపడ్డారు.

శ్రీ వెంగళరావు ఆదివారం సాయంత్రం పత్రికా విలేకరితో మాట్లాడుతూ శ్రీ రామారావు రాజీనామా చేయాలని తాను డిమాండ్ చేయడం లేదనీ అయితే నైతిక విలువలు పాటించాలంటే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు.

ఈ ఎన్నికల ఫలితాలు శ్రీ ఎన్. టి. ఆర్. మూడేళ్ళ పరిపాలన చూసిన తర్వాత ప్రజలు ఇచ్చిన తీర్పు అని శ్రీ వెంగళరావు అంటూ నగరపాలక సంస్థకు నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగి ఉంటే తెలుగుదేశం పార్టీకి అయిదు సీట్లు కంటే ఎక్కువవచ్చి ఉండేవి కావన్నారు.

ఈ ఎన్నికలలో అధికార దుర్వినియోగం హద్దులు లేకుండా చేయబడిందనీ అధికార పార్టీ కోట్లాది రూపాయలు మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చు చేసిందనీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో జరిగిన తీరు చూస్తే పిల్లి పైప్స్‌లో మార్కోస్ జరిపిన ఎన్నికలు గుర్తు వస్తాయని ఆయన అన్నారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ పట్ల చూపిన అభిమానానికి హైదరాబాద్, సికిందరాబాద్ ప్రజలకు శ్రీ రావు ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా కాంగ్రెస్ వాదులంతా సమైక్యంగా పనిచేసి తనకు తోడ్పడినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముందుముందుకూడా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పటిష్టం చేసేందుకు వారు సహకరించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓడిపోతుందనే భయంతోనే శ్రీ ఎన్. టి. ఆర్. ఓట్ల లెక్కింపును ఆపించి తిరిగి ఎన్నికలు జరిపించాలనే అభిప్రాయానికి వచ్చారని శ్రీ వెంగళ్రావు ఆరోపించాడు.

ఈరోజు ఉదయం 7-45 గంటలకు నగరపాలకసంస్థ ప్రత్యేక అధికారి శ్రీ అర్జున్‌రావు తనకు పోస్ట్ చేసి తిరిగి ఎన్నికలు జరిపించే విషయంపై ముఖ్యమంత్రి మీ అభిప్రాయం తెలుసుకోమని చెప్పారని ఆయన అన్నారు.

ఓట్ల లెక్కింపు ఆపడానికి వీలులేదని లెక్కింపు జరిగి తీరవలసిందేనని, లేకపోతే నగరంలో అల్లకల్లోలం ఏర్పడి రక్తపాతం వస్తుందని చెప్పారని ఆయన అన్నారు.

ఒకసారి ఎన్నిక జరిగాక ఓట్ల లెక్కింపును నిలిపివేసి తిరిగి ఎన్నికలు జరిపే అధికారం ఎవరికీ లేదని ఆయన చెప్పారు.

చాలీచాలని తిండితో ఆహారసమృద్ధి

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 17: ఆహార రంగంలో చైనా, భారతదేశాలు అహార స్వయం సమృద్ధిని సాధించినప్పటికి రెండు దేశాల ప్రమాణాలు మాత్రం వేర్వేరుగా ఉన్నాయని వరల్డ్ వాచ్ సంస్థ అధ్యక్షులు శ్రీ లెస్టర్ బ్రౌన్ ప్రపంచ పరిస్థితిపై తమ సంస్థ వార్షిక నివేదికలో అన్నారు.

భారతదేశంలో తలసరి సగటు ఆహారం 185 కిలోగ్రాముల ప్రమాణంఉన్న స్థితిలో దిగుమతులు నిలిపివేసింది. ఇది కనీసావసరంకన్న కొద్దిగా మాత్రమే ఎక్కువ ప్రమాణంఅని ఆయనఅన్నారు.

చైనాలో తలసరిసగటుఆహారం 290 కి.గ్రా.లు ప్రమాణం ఉన్న స్థితిలో దిగుమతులు నిలిపివేసింది. దీనివల్ల పౌష్టికాహార లోటు చాలా వరకు తగ్గిపోతుంది అనిఆయన చెప్పారు.

స్పష్టమైన ఆర్థిక దోరణులు లేని మండలాలలో భారతభూఖండం ఒకటి. కొందరి దృష్టిలో అక్కడ పరిస్థితిదారుణే ఉంది. మరి కొందరి దృష్టిలో గందరగోళంగా ఉంది అని కూడా ఆయన అన్నాడు.

భారతదేశంలో శీఘ్రప్రగతికి అవసరమైన ఆర్థిక ప్రాతిపదిక ఏర్పడినప్పటికి, ఏటా 160 లక్షల అధిక జనాభా వల్ల ఆర్థిక, సాంఘిక అభివృద్ధి కార్యక్రమాలకు విమానంకట్టుతోంది అని ఆయన అన్నారు.

ప్రపంచంలో సైనిక వ్యయాన్ని గురించి ఆయన సమీక్షిస్తూ-1985లో ప్రపంచవ్యాపితంగా జరిగిన 94000 కోట్ల డాలర్లసైనికవ్యయం మానవాళిలో సగంఉన్న నిరుపేద జనాభా మొత్తం ఆదాయంకన్నా ఎక్కువ అని అన్నాడు.

ఏలెక్కనచూచినా ఈనాడు ప్రపంచ అర్థికస్థితిలో సైనికవ్యయం ఒకతరం క్రిందటికన్నా చాలా ఎక్కువైంది అని కూడా ఆయన అన్నాడు.

తృతీయ ప్రపంచం తీసుకున్న 80000కోట్ల విదేశీఋణంలో ఎక్కువ భాగం ఎన్నడూ తిరిగి చెల్లింపబడదని ఆపస్థ అన్నది.

విశాఖలో 21 నుంచి 'నగర పరిశుభ్రతా వారోత్సవం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 17 : విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు ఈ 21 నుంచి 28 వరకు నగర పరిశుభ్రత వారాన్ని పాటిస్తారని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ డి. వి. సుబ్బారావు నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు. ఈ వారోత్సవంలో సేవాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు అయిన రోటరీక్లబ్‌లు లయన్స్ క్లబ్‌లు, ఎన్. ఎస్. ఎస్.. కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు పాల్గొంటాయని ఆయన వివరించారు.

ప్రభుత్వంలోఅల్లిపురం, కొప్పరితోట, కోటవీధి, కల్లుపాకలు వంటి మురికివాడలను పరిశుభ్రంచేసే పనిని ఈ వారోత్సవాలలో చేపడతారని, వివిధ ప్రాంతాలలో వెయ్యి చెత్తకుండీలను ఏర్పాటు చేస్తారని, ఈ 21న ఈ వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని తెల్పుతూ నగరంలో ఊరేగింపు జరుగుతుందని, దీనిలో తమతో పాటు నగరంలోని ముఖ్యవ్యక్తులు కూడా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. నగరంలో పరిశుభ్రత పాటించటంలో ఆసక్తితగ్గకుండా ప్రజలను వుంచే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు శ్రీ సుబ్బారావు తెలిపారు.

అమెరికాతో ఆయుధాలఒప్పందం లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : రక్షణ పరికరాలను ఉత్పత్తి చేయడానికి అమెరికా సహకారం స్వీకరించే అలోచన భారతదేశానికి లేదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

అమెరికా నుండి అధునిక యుద్ధ సామగ్రిని ధారాళ దిగుమతి చేసుకోవచ్చునని వాషింగ్టన్, న్యూయార్క్ నుండి వెలువడిన వార్తలు నిజంకాదని ఈ వర్గాలు వారు పేర్కొన్నారు.

తేలికపాటి యుద్ధ విమానాల కోసం అమెరికా నుండి ఇంజన్లను దిగుమతి చేసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయం శాస్త్రీయ ఏర్పాటు మాత్రమేనని, మన దేశంలో ఎల్. సి. ఏ. ఇంజన్ తయారీ పూర్తి కాగల దశలో వుందని వారు తెలిపారు.

తేలిక రకం యుద్ధ విమానానికి దిగుమతి చేసుకునే ఇంజన్‌అమర్చి 1987-88 లో పరీక్షించడం జరుగుతుందనీ, ఈ ఇంజన్‌లను సరఫరా చేస్తానని అమెరికా ముందుకువచ్చిందని బ్రిటన్, ఫ్రాన్స్ రష్యా దేశాలు కూడా ముందుకు వచ్చాయనీ వారు పేర్కొన్నారు.

1991 నాటికి దేశీయమైన ఇంజన్ సిద్ధం అవుతుంది. 1994 నాటికి ఈ విమానం భారతవిమానదళంలో చేరుతుంది.

20 మంది సభ్యులుగల అమెరికా రక్షణశాఖబృందం ఫిబ్రవరి 20న ఇక్కడికి వస్తున్నారు.

అయుధాల కొనుగోలుపై ఒప్పందం జరిగేఅవకాశంలేదు. కానీ కంప్యూటర్లు, రాడార్లు వంటి వాటిపై ఒప్పందం కుదరవచ్చు.

నిన్నటి మిత్రులే నేడు శత్రువులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17. సి.పి.ఎం. తప్ప ఇతర మిత్రపక్షాలన్నీ శత్రుపక్షాలుగా మారి ఈ నెల 19వ తేదీన ప్రారంభయయ్యే శాసనసభ బడ్జెట్ సమావేశాలలో తెలుగుదేశం పార్టీపై ధ్వజమెత్తే అవకాశం వుంది.

15వ తేదీన నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున రిగ్గింగుకూ దౌర్జన్యానికి పాల్పడిందని సిపిఎం తప్ప ఇతర రాజకీయ పక్షాలు ఆరోపించిన దృష్ట్యా. ఈ సమావేశంలో రిగ్గింగ్ విషయమే ప్రధాన అంశంగా వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. రిగ్గింగ్ విషయంపై జనతా, సి. పి. ఐ, బి, జె, పి. పార్టీలతో పాటు మజ్లిస్. కాంగ్రెస్ పార్టీలు కూడా ప్రభుత్వంతో తలపడే అవకాశాలున్నాయి. కార్పొరేషన్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓటమితో పాటు, రాజకీయపరంగా కూడా ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు పెక్కు సమస్యలు సృష్టించే సూచనలు కనిపిస్తున్నాయి.

అయితే మిత్రపక్షాలను దూరంచేసుకున్నందుకు ఎటువంటి బాధలేదనితెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ప్రకటించగా, అదే రకమైన అభిప్రాయాన్ని మిత్రపక్షాల నాయకులు వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌పై ఫిరాయింపులను ఇంతకాలంగా ఉతికి ఎండబెట్టే నగరంలో రాజకీయంగా బలపడిన తమపార్టీ శ్రీ రామారావు తీవ్ర ద్రోహం కారణంగానే కార్పొరేషన్ ఎన్నికలలో ఓటమి ఎదుర్కోవలసి వచ్చిందని బి. జె. పి. నాయకులు అభిప్రాయపడుతున్నారు గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశంతో సీట్ల ఒప్పందం కుదుర్చుకున్నందున ఆపార్టీ "అప్రజాస్వామికచర్య"లను ఇంతకాలం కొంతవరకు సహించామనీ, ఇక "మొహమాటం" లేకుండా అటువంటి చర్యలను త్రిప్పికొడతామని ప్రతినాయకులొకరు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల పుణ్యమా అని తెలుగుదేశంతో తెగతెంపులు అవడంవల్ల కాస్తహాయిగా వున్నదనికూడా ఆయన వ్యాఖ్యానించారు.

తెలుగుదేశంపార్టీ కార్పొరేషన్ ఎన్నికలలో రిగ్గింగ్‌కు పాల్పడిందనీ, బయట ప్రాంతాలనుంచి కార్యకర్తలనువగరంలో దించిందన్న ఆరోపణలతోపాటు, పార్టీ శాసనసభ్యుడొకరు ఇద్దరు అభ్యర్థులు అరెస్టు కావడంవంటి అంశాలు శాసనసభలో ప్రస్తావనకు వచ్చినపుడు కూడా అధికారపార్టీ ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కోవచ్చు.

జంటనగరాలలో మంచినీటి సమస్య, రాష్ట్రంలో కరువుపరిస్థితి విజయవాడ, విశాఖపట్నం ఎన్. పి. ఆర్ కు కమీషనర్ హోదా కల్పించడానికి ఉద్దేశించిన వివాస్పదమైన పోలీసుబిల్లువంటి విషయాలు చర్చకు వచ్చినపుడుకూడా ప్రభుత్వం విపక్షాలకు గురయ్యే అవకాశం లేకపోలేదు.

ఈనెల 21న బడ్జెటు సమర్పణ

రాష్ట్రగవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి 19వ తేదీన సభలో ప్రసంగిస్తారు. గవర్నర్ ఉపన్యాసానికి ఈనెల 3వ తేదీన జరిగిన సమావేశంలో మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 19వ తేదీన ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సమావేశాలు ప్రారంభమౌతాయి.

అదే రోజు శాసనసభ కార్యక్రమాల సలహా సంఘం సమావేశమై ఎజెండాను ఖరారు చేస్తుంది.

ఈ నెల 21వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ వి. మహేంద్రనాథ్ పూర్తి బడ్జెట్‌ను సభకు సమర్పిస్తారని భావిస్తున్నారు.

ఇదే సమావేశాలలో రాజ్యసభకు ఆరుగురు సభ్యులను కూడా ఎన్నుకుంటారు.

పోలీసు బిల్లుతో సహా ఆరుపెండింగ్ బిల్లులు, గతంలో జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే రెండు బిల్లులు కూడా ఈ సమావేశంలో చర్చకు వస్తాయి.

సేహోర్ అల్లర్లపై దర్యాప్తు

భోపాల్, ఫిబ్రవరి 17 : సేహోర్ పట్టణంలో నిన్న జరిగిన అల్లర్లపై ఉన్నతాధికార దర్యాప్తుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు ఆదేశించింది.

నిన్నజరిగిన అల్లర్లలో ముగ్గురు మరణించారు. దాదాపు 30 మంది గాయపడ్డారు.

అల్లర్లు జరిగిన దరిమిలా పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

అయోధ్యలోని రామజన్మభూమి ఆలయం తెరవాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఈ పట్టణంలో అల్లర్లు చెలరేగాయి.

పట్టణంలో పరిస్థితి నేడు అదుపులో వున్నట్లు అధికారులు తెలిపారు.

రామ జన్మభూమిపై కోర్టు తీర్పును హర్షిస్తూ పట్టణంలో నిన్న ఊరేగింపు జరిగిందనీ, ప్రదర్శకులు కొందరు కొన్ని దుకాణాలను బలవంతంగా మూసి వేయించడంతో అల్లర్లు ప్రారంభమయ్యాయని పోలీసులు చెప్పారు.

పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు లాఠీఛార్జీ చేశారు. తరువాత గాలిలోకి కాల్పులు జరిపారు.

మృతుల బంధువులకు 20వేల రూపాయల చొప్పున, బాగా గాయపడిన వారికి 5వేల రూపాయల చొప్పున యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది, దెబ్బతిన్న దుకాణాలకు, ఇళ్ళకు ఆర్థిక సహాయం ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్ వోరా పోలీసు ఉన్నతాధికారులతో సేహోర్ పట్టణంవెళ్ళి, శాంతిని కాపాడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

(శ్రీకాకుళం, ఫిబ్రవరి 17 : మార్చి 2వ తేదీ వరకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల వారికి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తామని మణీన్ రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి శ్రీ పి. సీతారామయ్య తెలియజేశారు. ఈ పోటీలు స్థానిక ఇందోర్ స్టేడియంలో జరుగుతాయని, పోటీలో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి సదుపాయాలు కల్గిస్తామని పేర్కొన్నాడు.

ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు పి. సీతారామయ్య, కార్యదర్శి, మణీన్ రిక్రియేషన్ క్లబ్, న్యూకాలనీ, శ్రీకాకుళంకు ఈ నెల 25 లోపుగా దరఖాస్తు చేయాలని కోరారు. (క)

ఖరంపురంలో సాంస్కృతికోత్సవాలు

ఖరంపురం, ఫిబ్రవరి 17 : ఉత్కళాంధ్ర కళా పరిషత్తు అధ్యర్యాన స్థానిక ప్రకాశం హాల్లో కూచిపూడి నృత్యం, సినిమా పాటల అంత్యాక్షరి పోటీ, రాగలహరి, "పద్మవ్యూహం"నాటిక ప్రదర్శనలతో సాంస్కృతిక కార్యక్రమాలు చాలా పెద్దఎత్తున జరిగాయి. తొలి రోజు శ్రీమతి సి. కుమారి, (తుని) కుమారి మన్నార్ (రాజమండ్రి)ల కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది.

వీరి నృత్యానికి శ్రీమతి రాజ్యలక్ష్మి గానం చక్కని శోభను కలిగించింది. ఈ కళాకారులకు ప్రముఖ కళాపోషకులు డా॥ యన్. యస్. శర్మ మెమెంటోలు నందజేసి, నాట్యాచార్యులను శాలువలతో సత్కరించారు.

రెండోరోజు జరిగిన "అంత్యాక్షరి" సినీ పాటల పోటీ చాల చక్కగా నిర్వహించారు శ్రీ యన్. రంగాచారి.

ఈ అంత్యాక్షరి పోటీ చాలమందిని ఆకర్షించింది. ఇందు యువతీ-యువకులు పలువురు పాల్గొన్నారు. శ్రీ కాంతారావు, రాఘవరావుపంతు అనుభవజ్ఞులేకాక గీత, రాజ్యలక్ష్మి శ్రీను బ్రహ్మానందం క్రొత్తవారు పాల్గొని శ్రోతలనెంతో ఆకర్షించారు.

సాయంకాలం "గీతమాలిక" కార్యక్రమంలో శ్రీమతి రంగాచారి-శ్రీరంగాచారి శ్రీ కాంతారావు శ్రీ రామారావు ఆర్కెస్ట్రాతో కమ్మని గానాన్ని వినిపించి రసజ్ఞుల మన్ననలందుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ దర్శపురి కృష్ణమూర్తి. కళలు-ప్రాధాన్యత. పోషణ గూర్చి ప్రసంగించి కళాకారులను అభినందించారు. పోటీలలో నెగ్గినవారికి బహుమతులు - మెమెంటోలు అందజేశారు. శ్రీ యన్. వి. శ్రీను దర్శకత్వాన "పద్మవ్యూహం" నాటిక చాలా బాగా ప్రదర్శించారు. శ్రీ యన్. వి. దర్శకత్వాన్ని అందరూ వలదన సమర్పణ గావించారు. (క)

పార్టీనుంచి నల్లూరు కాంగ్రెస్ నాయకుల బహిష్కరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : హైదరాబాద్ నగర పాలక సంఘ ఎన్నికలలో సైదాబాదు డివిజన్‌లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నేరానికి నలుగురు కాంగ్రెస్ నాయకులను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ఆదేశాలపై పార్టీనుండి బహిష్కరించారు.

17వ వార్డు అధ్యక్షుడు శ్రీ డి. నాగభూషణం, నగర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కిషన్‌రావు, నగర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ బి. మల్చింద్ర, 16వ వార్డు ఉపాధ్యక్షులు శ్రీ పూసల వెంకటేశంలను పార్టీ నుండి బహిష్కరించినట్లు శ్రీ వెంగళరావు ఒక ప్రకటనలో తెలిపారు.

కల్తీ పదార్థాలపై విశాఖ స్త్రీలకి శిక్షణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 17 : కల్తీ ఆహార పదార్థాల్ని గుర్తించడంలోనూ, దొంగతూకాల్ని, కొలతలని కనిపెట్టడంలోనూ, స్త్రీలకి ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించడానికి విశాఖ వినియోగదారుల సంఘం నిర్ణయించినట్లు సంఘం కార్యదర్శి శ్రీ బి. విట్టల్‌రావు తెలియ చేశారు. విశాఖలోని గ్రామీణ విద్యాపీఠం వారు ఈ శిక్షణ తరగతుల నిర్వహణలో సహకరిస్తారు.

శ్రీ వేణుగోపాల, సీతారామస్వామిదేవస్థానములు
పీరవాసరం, పశ్చిమగోదావరి జిల్లా

టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, తీపవరం తాలూకా, పీరవాసరం గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల సీతారామస్వామివారి దేవస్థానములు ఈ దిగువ తెలుపబడిన పనిచేయుటకు అనువుగల కాంట్రాక్టర్లు వద్ద నుండి సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ క్రింది సంతకము చేసినవారికి ది. 17-3-86 సంవత్సరము. తేదీన మధ్యాహ్నము గం. 12-00 ల వరకు టెండర్లు స్వీకరించబడును.

పదవ టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షములో అదే రోజున సాయంత్రము గం. 4-00 లకు తీపవరం డివిజన్ ఎండోమెంట్సు ఇనస్పెక్టరు వారి సమక్షములో తీపవరంలోని వారి కార్యాలయములో టెండర్లు తెరవబడును. ప్రతి టెండరుదారు ఈ క్రింది ప్రకారం దరావత్తు చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి వద్ద నుండి సక్రమమైన రసీదు పొంది టెండరు ఫారములో జతపరచి సంపవలెను. డిపాజిట్లు లేని టెండర్లు తిరస్కరింపబడవు. పనికి సంబంధించిన ఎస్టిమేట్లు, రూల్సు, షరతులు, వగైరా వివరములు దేవస్థానము ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. ఏ కారణము తెలుపక ఏమైనను ఏ ఒక్క టెండరునైనను మొత్తము అన్ని టెండర్లను తిరస్కరించుటకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి అధికారము కలదు.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం రూ.	దరావత్తు రూ.	పనిచేయు కాలము
1.	4 షాపులు కట్టుబడి	92,000/-	4,600/-	90రోజులు

పీరవాసరం
తేది : 13-1-1986 } [సం.] కొత్తపల్లి రామరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తాడేపల్లిగూడెం పురపాలకసంఘము
ఆర్.ఓ.సి. నెం. 70/86-ఎ1 తేది: 11-2-86

వేలం నోటీసు

1986-87 సంవత్సరమునకు శ్రీ బ్రహ్మానందరెడ్డి మునిసిపల్ మార్కెట్టు ఏరియాలో ఈ క్రింద నుదహరించిన వారి నుండి దుసుములు వసూలుచేసుకొనే హక్కు గురించి 5-3-1986 తేదీ బుధవారం మధ్యాహ్నం గం. 2-30 లకు తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయమునందు శ్రీ కమీషనరువారిచే గాని లేక వారి అనుమతిపొందిన మరియొక అధికారిచేగాని బహిరంగముగా పాటలు వేయబడును. కావున పాటలలో పాల్గొనదలచిన వారు వేలం నోటీఫికేషనునందలి షరతులకు లోబడి పాటలలో పాల్గొనవచ్

కాంగ్రెస్ ఎం.పి.ల విచారం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : ఇటీవల పెంచిన ధరలపట్ల కాంగ్రెసు పార్లమెంటుసభ్యులు పలువురు విచారంవ్యక్తం చేస్తున్నారు. ఈనెల 19న జరిగే కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో విరంతా తమ ఆందోళనను వ్యక్తం చేయగలరని తెలుస్తోంది.

ఇప్పటికూడా మాట్లాడకపోతే తమ నియోజకవర్గ ప్రజలు ధరల పెరుగుదలపై మీరెందుకు మౌనంగా వున్నారని ప్రశ్నించిన తప్పవట్టవలసిన పనిలేదని వారు భావిస్తున్నారు.

ఎన్నికలు జరిగిన ఏడాదిలోనే ధరలను పెంచడంపట్ల పార్లమెంటుసభ్యులు అసంతృప్తి ప్రకటిస్తున్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంకూడా ఫిబ్రవరి 19న జరుగుతుంది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 : ఫ్రెంచి విదేశీవ్యవహారాంశాల ప్రధానకార్యదర్శి శ్రీ ఆంద్రేలోప్ నేడు విదేశాంగ విధాన ప్లానింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ జి. పార్థసారథితో చర్చలు జరిపారు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 3-13151/84 తేది: 30-1-86

5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన సుమారు 3—86 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే యింటి నివేశస్థలముల నిమిత్తము అవసరమై ఉందని. భూసేకరణ చట్టంలో 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు పెళ్లకూరు మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసిందిగా అదేశించడమయినదని నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 6 వ విభాగం క్రింద యిందుమూలముగా ప్రకటిస్తున్నారు.ఆ చట్టంలోని 17 వ విభాగపు (1) వ ఉపవిభాగం క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1) వ ఉపవిభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి 15 రోజులు మరిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకొన వలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆభూమి ప్లానును పెళ్లకూరు మండల రెవిన్యూ కార్యాలయములో ఉంచడ మయింది. దానిని కార్యాలయ్యోపని వేళలలో ఏ సమయంలో నైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : పెళ్లకూరు గ్రామం : కానూరు

సర్వే నెంబరు	భూమియొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణం ఎ. సెం.	పాగుభూమి లేక బీడు
184/13	మెట్ట	(1) కల్లూరు చింతయ్య (2) Ch. చింతయ్య	0-31	బీడు
184/14	మెట్ట	(1) -డిటో- (2) -డిటో-	0-60	బీడు
184/15	మెట్ట	(1) -డిటో- (2) -డిటో-	0-44	బీడు
184/17బి	మెట్ట	మన్నే ముత్తేరి గురవయ్య	0-63	బీడు
184/19	మెట్ట	-డిటో-	0-22	బీడు
184/20	మెట్ట	కరకొల్లు కృష్ణయ్య	0-22	బీడు
184/21	మెట్ట	-డిటో-	0-23	బీడు
184/22	మెట్ట	సంక్రాంతి కృష్ణయ్య	1-21	బీడు
		మొత్తం :	3-86	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 3-11635/85 తేదీ : 30-1-86

నమూనా 2-ఎ

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, కోట మండలం అల్లంపాడు గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే యింటి నివేశన స్థలములు నిమిత్తం అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరు వారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894. భూసేకరణ చట్టములోని 4 వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు కోట మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) వ ఉపవిభాగం క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా, నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : కోట గ్రామము : అల్లంపాడు

సర్వే నెం.	భూమి యొక్క వివరము	అనుభవదారు పేరు	భూమి విస్తీర్ణము (ఎ. సెం.)	పాగుభూమి లేక బీడు
117/1	మెట్ట	వాకాటి మోహన్‌రెడ్డి	0-32	సాగు భూమి
2	"	పేర్నాటి రంగారెడ్డి	0-17	"
3	"	పి. చెంచురామరెడ్డి	0-05	"
4	"	పేర్నాటి రంగారెడ్డి	0-12	"
5	"	(1) దువ్వూరు వేణుగోపాలరెడ్డి (2) " సుబ్రహ్మణ్యంరెడ్డి (2) " రాధాకృష్ణరెడ్డి	0-73	"
119/4	"	పేర్నాటి చెంచురామారెడ్డి	0-28	బీడు
5	"	వాకాటి రామసుబ్బారెడ్డి	0-48	బీడు
6ఎ	"	పేర్నాటి చెంచురామారెడ్డి	0-02	సాగు భూమి
6బి	"	-డిటో-	0-14	"
6సి	"	-డిటో-	0-05	"
6డి	"	-డిటో-	0-16	"
7	"	వాకాటి మోహనరెడ్డి	0-27	బీడు
8ఎ	"	పేర్నాటి రంగారెడ్డి	0-04	"
8బి	"	-డిటో-	0-05	"
9	"	పేర్నాటి చెంచురామారెడ్డి	0-30	"
		మొత్తం :	3-18	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

మద్రాసు మార్కెట్ :

శనగనూనె ధర నిలకడ

మద్రాసు, ఫిబ్రవరి 17 : వేరుశనగ నూనె ధర నిలకడగావుంది. మార్చినెలా రంధానికిగాని వేరుశనగ వేసవిదిగుబడులు బాగా అందుకోలేం పండుదిగుబడి ఉత్తర ఆర్కాట్‌లోకన్నా, దక్షిణ ఆర్కాట్‌లో కొంత తక్కువగావుంటే అవకాశాలు కనిపిస్తున్నవి, మొత్తంమీద పంట బాగానే వుంటే సూచనలు వున్నవి.

వేరుశనగకాయ మార్కెట్‌లోకి గత వారం 80 టన్నులదొన్నను సప్లయికాగా ఆ సప్లయిలు 100టన్నులకు పెరిగింది. గుడువారం 120 టన్నులకు పెరిగింది. ధర కొత్తపంట 80 కిలోల బస్తా 480 రూపాయలు దొన్నన వుంది.

వేరుశనగనూనెధర క్వింటాల్ 1430 రూపాయలలో ప్రారంభమై గతవారం మధ్యలో క్వింటాల్ 1420 రూపాయలకు తగ్గి శనివారానికి మళ్ళీ 1440 రూపాయలకు పెరిగింది.

నువ్వులనూనె క్వింటాల్ 1360 నుంచి 1370 రూపాయలకు పెరిగింది.

కొబ్బరినూనె 15 కిలోలడబ్బా 317 నుంచి 309 రూపాయలకు తగ్గింది.

తెలగపిండి 70 కిలోలబస్తా 137 రూపాయలుగా వుంది.

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 17 : గత వారం మార్కెట్ ధరలు యీ విధంగా ఉన్నాయి :—

బియ్యం, నెల్లూరు (75 కె.జి.)-	రూ. 360
ఆంధ్ర ముసూరి (పాత) 100 కె. జి.	రూ. 480-490
ఆంధ్ర ముసూరి (కొత్త) 100 కె. జి.	రూ. 350-360
చిల్లర (కె. జి.)	రూ. 4.60-5.20
ఉప్పుడు బియ్యం (క్వింటాల్)	
ఆంధ్ర మసూరి	రూ. 340
అక్కులు	రూ. 340
చిల్లర కె.జి.	రూ. 3.50-4.70
ముతక ధాన్యాలు	
సజ్జ క్వింటాల్	రూ. 218
జొన్న క్వింటాల్	రూ. 180-190
రాగి క్వింటాల్	రూ. 204
శనగలు (బిట్టి)	రూ. 510
	రెడి 560-570
శనగపప్పు (బిట్టి)	రూ. 635
	రెడి 705-720
చిల్లరధర కిలో	రూ. 7.40
బఠాణి (బిట్టి)	రూ. 495
	రెడి 530
కందులు క్వింటాల్ (బిట్టి)	రూ. 330-450
	రెడి 370-480
కందిపప్పు	రూ. 580-700
చిల్లరధర	రూ. 6.50-7.20
మినుము (బిట్టి)	రూ. 400-470
	రెడి 430-500
మినపప్పు	రూ. 710-715
చిల్లరధర కిలో	రూ. 7.20-7.40
పెసలు (బిట్టి)	రూ. 470
	రెడి 500
పెసరపప్పు క్వింటాల్	రూ. 610-630
చిల్లర కేజి.	రూ. 6.80
మిరప (రాంనాడ్) క్వింటాల్	(పాత) 1250-1300
	(కొత్త) 1400-1500
పారి	900-1000
పెట్టాయ్	రూ. 1200
నాగపూర్	1050-1100
గుంటూరు (కొత్త)	రూ 750-850
చిల్లరధర (కె.జి.)	రూ. 16-17
ధనియాలు : గుంటూరు క్వింటాల్	రూ. 700-900
గుంతకల్లు	రూ. 850-900
చిల్లరధర కిలో	రూ. 11.00-11.50
వెల్లుల్లి క్వింటాల్ పెద్దవి	రూ. 650
చిన్నవి	400-450
చిల్లరధర కిలో	రూ. 8.00-10.00
చింతపండు క్వింటాల్	
1985ప్రత్యేకశ్రేష్ఠం	900-950
మొదటిరకం	రూ. 800-850
రెండవ రకం	750-770
మూడవ రకం	450-600
1986(మొదటిరకం)	1100
రెండవ రకం	900-950
చిల్లరధర కె.జి.	రూ. 8.00-10.00
బెల్లం క్వింటాల్	
(ప్రత్యేక శ్రేష్ఠం)	రూ. 360-370
మొదటి రకం	రూ. 330-340
రెండవ రకం	రూ. 310-320
చిల్లరధర కె.జి.	రూ. 4.00-5.25
గోధుమ రంగు పంచదార క్వింటాల్	
మొదటి రకం	రూ. 370-375
రెండవ రకం	రూ. 360-365
కుంకుళ్లు క్వింటాల్	
మొదటి రకం (పాతవి)	రూ. 1150-1200
కొత్తవి	రూ. 1200-1250
చిల్లర	రూ. 15.00-16.00
పసుపు	
సేలం	రూ. 1300
ఈరోడ్	రూ. 1200
చిల్లరధర కె.జి.	రూ. 17.00-19.00

ఇరువర్గాల ఘర్షణలో ఒక వ్యక్తి మృతి

మార్కాపురం, ఫిబ్రవరి 17 : ఇక్కడికి 60 కిలోమీటర్ల దూరంలోని అయ్యగారిపల్లి, లెనిన్‌నగర్ సమీపంలో ఈ నెల 14వ తేదీన రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య జరిగిన కోట్లాటలో ఒక వ్యక్తి మరణించాడు. 15 మంది గాయపడ్డారు.

భూమితగాదా వ్యవహారం కొట్లాటకు దారితీసింది.

ఎన్. బసవయ్య (35) అనే వ్యక్తి గాయాలతో ఆసుపత్రిలోకన్నుమూశాడు.

మార్కాపురం పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. నరసింహారెడ్డి దర్యాప్తు చేస్తున్నాడు.

ఉద్రిక్తతలను తగ్గించడానికి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి.



బందరు రివిన్యూమండలంలోని పెదపట్నం సముద్రతీరంకు కొట్టుకువచ్చిన 45 అడుగుల పొడవు, 9 అడుగుల వెడల్పు, 6 అడుగుల ఎత్తు వున్న పనిపోయిన పొరచేప చిత్రం.

'91 నాటికి గోదావరిపై రేవ వంతెన

రాజమండ్రి, ఫిబ్రవరి 17 : గోదావరి రిపై మూడవ రైలు వంతెన నిర్మాణం 1991 నాటికి పూర్తి కాగలదని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎ. కె. శ్రీనివాసన్ తెలియజేశారు.

స్తంభాల నిర్మాణం రెండు సంవత్సరాలలో పూర్తి కాగలదని, ఆ తర్వాత గడ్డల నిర్మాణం చేపడతారని శ్రీ శ్రీనివాసన్ పేర్కొన్నారు.

మొదట్లో నియమించిన కంట్రాక్టర్ నిర్మాణం పనులు సక్రమంగా నిర్వహించలేదని ఆకారణంగా గత సంవత్సరం నుండి వంతెన నిర్మాణం పని దాదాపు నిలిచిపోయిందని ఆయనచెప్పారు. అందుచేత అతనిని తొలగించి, కొత్త కాంట్రాక్టర్‌కు స్తంభాల నిర్మాణం పని అప్పగించినట్టు శ్రీనివాసన్ వెల్లడించారు.

కాకినాడ - కోటిపల్లి రైల్వే లైన్ పునరుద్ధరణ కోసం వచ్చే ఏప్రిల్ నుంచి సర్వే జరుగుతుందని జనరల్ మేనేజర్ తెల్పారు. సుమారు 3 లక్షల మంది సౌకర్యార్థం బ్రిటిష్ వారు ఈ రైల్వే లైను ఏర్పాటు చేసారు. అయితే 2వ ప్రపంచ యుద్ధ కాలంలో ఈ మార్గాన్ని రద్దు చేసారు.

విజయవాడ - విశాఖపట్నం రైలు మార్గం విద్యుదీకరణ ప్రస్తుతం ఎటువంటి ప్రతిపాదన లేదని శ్రీ శ్రీనివాసన్ స్పష్టం చేసారు. విజయవాడ-బిలార్షా మధ్య రైల్వే లైను విద్యుదీకరణ చుడడంగా సాగుతున్నదని, 3 సంవత్సరాలలో విజయవాడ నుంచి రిపల్లికి నేరుగా విద్యుత్ రైలులో ప్రయాణించే అవకాశం లభించగలదని ఆయన వివరించారు.

రాజమండ్రి రైల్వేస్టేషన్‌ను ఆధునీకరించడానికి తగిన చర్యలను తీసుకొంటున్నట్లు శ్రీ శ్రీనివాసన్ తెలియజేశారు. త్వరలో పరికరాన్ని రిజర్వేషన్ కౌంటర్లను ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.

రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో క్యాంటిన్‌కు వంటగ్యాస్ సౌకర్యం కల్పించారు, గ్యాస్‌ను వుపయోగించి ఉడుకబండలను తయారుచేసే విధానానికి శ్రీ శ్రీనివాసన్ ప్రారంభించారు, అలాగే పామర్రు కోటలో కూడా ఈ పద్ధతికి జనరల్ మేనేజర్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ శ్రీనివాసన్ గోదావరిపై 3వ రైలువంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలను సందర్శించారు, విశాఖపట్నం, రాజమండ్రి సమీపంవున్న రైల్వే స్టేషన్లను ఆయన తనిఖీచేసారు. విజయవాడ డివిజినల్ రైల్వేమేనేజర్ శ్రీ ఎం. రాజారావుకూడా శ్రీ శ్రీనివాసన్ వెంట వున్నారు. (క)

బాపట్ల కౌన్సిల్ పానల్ కమిటీలు

బాపట్ల, ఫిబ్రవరి 17 : గతమాసంలో కౌన్సిలర్ శ్రీ పిరోజ్ గాంధి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసిన కారణంగా అనిపోయిన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ పానల్ కమిటీ ఎన్నికలు ఈ సారి ఎకగ్రీవంగా ఎన్నుకొనబడి సుఖాంతమయాయి. అన్ని పేర్లను శ్రీ కొటికలపూడి వెంకటేశ్వర్లు ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదించారు. కొంత మంది సభ్యులు సభలో కానరాలేదు.

కాంట్రాక్టు కమిటీకి సర్వ శ్రీ జి. రామయ్య, జి. జగ్గయ్య, లాజరస్, యల్లమంద, కన్నెటివెంకట్రావ్, రంగారెడ్డి, శ్రీమతి ముంతాజ్ బేగం ఎన్నికైనారు.

హెడ్వాటర్స్ కమిటీకి ఇమ్మడిశెట్టి రామయ్య, గగ్గయ్య, మల్లెల వెంకటేశ్వర్లు, పిరోజ్‌గాంధి, పి. సాంబశివరావు, ముంతాజ్‌బేగం, యం యల్లమంద ఎన్నికైనారు. అపాంట్ కమిటీకి శోభన్ కుమార్, ఆర్. మాణిక్యరావు, పిరోజ్ గాంధి, శ్రీ పాలేపల్లి, పాగాలు వెంకటేశ్వర్లు, శ్రీ పల్లెల, ఇంటూరి బుల్లెమ్మ ఎన్నికైనారు.

కాసస సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సమావేశానికి హాజరైనారు. (బి)



చిత్రసమీక్ష

పట్నంపిల్ల - పల్లెటూరి చిన్నోడు

సినిమా ఎడిటింగ్ రంగంలో విస్తాతుడయిన సత్యం సమర్పణలో గుప్తా క్రియేషన్స్ పతాకంపై కందె వెంకట నారాయణగుప్తా నిర్మించిన "పట్నంపిల్ల-పల్లెటూరిచిన్నోడు" చిత్రంలో చక్కటి కథవుంది.

సంభాషణలు, సన్నివేశాలు, పాటలు దండిగావున్నాయి, వీటన్నింటినీ మించి ఉద్దండులయిన నటీనటులువున్నారు.

రైస్‌మిల్ ఓనరు సార్వభౌమరావు పెద్దకూతురు వనిత ఎం. వి.లో మొదటి తరగతిలో ఉత్తీర్ణురాలవుతుంది. బి. ఏ. ఎస్.తు కడదామనుకుంటే తండ్రి అనుమతించడు. అతడి బి. ఏ. ఎస్ చదివిన చివరకు చిడ్డలకు తల్లికావలసిందేకదా అంటాడు. సార్వభౌమరావు భార్య జానకి తనకర్థ చిన్నవిషయంలో సయినా అబద్ధ మాడితే తట్టుకోలేని యిల్లాలు. గోపీ అనే పల్లెటూరి యువకుడు రైతులకు అండగా వుంటూ సార్వభౌమరావు, అతడి బావమరి అక్రమాలను ఎదుర్కొంటూ వుంటాడు. వనిత అతడిని అభిమానిస్తుంది. ఆ జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన శ్రీమతిసావిత్రి చండశాసనురాలు. ఆమె చర్య మూలంగా ధాన్యం దొంగరవాణా ఆగిపోతుంది, సార్వభౌమరావు ఆమెను కలుసుకోడానికి వెళ్ళినప్పుడు తన కూతురు ఎక్కడుందో చెప్పమని ఆమె నిలదీసి అడుగుతుంది...

దర్శకుడు మౌళిగారే వ్రాసిన ఈ కథను కృష్ణాజిల్లా కోడుకొల్లు, తెనాలి మొదలయిన ప్రాంతాలలో ప్రత్యేక జనరంజకంగా చిత్రీకరించారు. వెంట్రిమెంట్ పుట్టినదే సన్నివేశాలను ఆయన నెల్యూలాయిడ్‌పైకి ఎక్కించిన తీరు ప్రశంసనీయంగావుంది. కథ ముగ్గురు స్త్రీలకు సంబంధించినది కాబట్టి ఈ సన్నివేశాలుమహిళలను బాగాఆకట్టుకుంటాయి.

సార్వభౌమరావుగా సత్యనారాయణ ఆ పాత్రకు జీవం పోశారు. జానకిగా కె. ఆర్. విజయ, కలెక్టర్ సావిత్రిగా జయంతి, వనితగా సుహాసినీ పోటాపోటీగా నటించారు. గోపీగా హీరో భానుచందర్ ఈ చిత్రంలో పల్లెటూరి యువకునిగా కొత్త పాత్రలో రాణించారు. భానుచందర్ స్టంట్లు మాస్‌ను బాగాఆకర్షిస్తాయి, "విశాలాంధ్ర అంతా తిరిగాను విసుగెత్తిపోయాను" అంటూ పై. విజయ పల్లెటూరి తరహా శృంగారాన్ని అభినయించింది. నూతన్‌ప్రసాద్, రాళ్ళపల్లి, శ్యాందాబు, రాజ్యలక్ష్మి, చలపతిరావు, పొట్టిప్రసాద్ ఇతర ముఖ్యపాత్రలను పోషించారు. అన్నట్లు ఈచిత్రంలో పై. విజయ ద్విపాత్రాభినయం చేసింది. ఆచార్య ఆత్రేయ వ్రాసిన పాటలలో "బలేబలే బుల్లాయి, బంగారు బుల్లాయి".

"ఆడదాని జీవితమూ అందమయిన కావ్యమూ" మొదలయినవి వినడానికి ఎంతో హాయిగా వున్నాయి. కృష్ణ-చక్రబాణీలు కూర్చారు.

మౌళి,తరణి,సత్యవాదివ్రాసిన మాటలు ముఖ్యంగా సార్వభౌమరావు, జానకి, సావిత్రిల కోసం వ్రాసిన సంభాషణలు ప్రేక్షకులను బాగా రంజింపచేస్తాయి, ప్రసాద్‌బాబు ఫోటోగ్రఫీ సహకరించాడు. ఎడిటింగ్‌లో సత్యం చూపిన నేర్పు ప్రశంసనీయం, బంగోలుబాతి ఎర్ర ఇతను ఇంకా ఉపయోగించుకొని వుంటే బావుండేది.

కదాబలం, సాంకేతిక నిపుణులు, నటీనటుల ప్రతిభ దండిగా వుంటే ఆ చిత్రానికి జనాదరణకు కొదవ వుండదు. ఇది"పట్నంపిల్ల - పల్లెటూరి చిన్నోడు" ఉవాచ.

సాగర్‌ఫిల్మ్స్‌వారు ఈ చిత్రాన్ని కృష్ణాలో విడుదల చేశారు.

—వెంకట్రావ్

కళాకారులకు సన్మానం

దావట్ల, ఫిబ్రవరి 17 : స్థానిక "పైన్ ఆర్ట్స్ థియేటర్స్" వారి చే ప్రముఖ రంగస్థల నటులకు, ఇతర కళాకారులకు సన్మాన కార్యక్రమం జరిగింది. వేదికకు స్వర్గీయ వా. కొఱ్ఱపాటి గంగాధరరావు కళావేదిక అని నామకరణం చేశారు.

సభకు నటుడు, న్యాయవాది శ్రీ కె. వి. శర్మ అధ్యక్షతవహించారు. సర్వశ్రీ కె.వి.సత్యనారాయణాచార్యులు, జె.భాషా, యం. రామకృష్ణారావు, కె.సీతారామయ్య తదితరులు స్వర్గీయ కొఱ్ఱపాటికి నివాళి అర్పిస్తూ ప్రసంగించారు.

అనంతరం రంగస్థల నటుల సన్మానంలో సుమారు 5వేల నాటకాలాడిన శ్రీ నిహెచ్. జగన్నాథరావును శ్రీ కె. వి. శర్మ "అభినవరంగారాయ" బిరుదుతో దుశ్శాలువతో సన్మానించారు. హార్మోనిస్టు శ్రీ టి.జె. శివప్రసాద్‌ను (సి.టి.ఎ) శ్రీ పి. రామచంద్రరావు సన్మానించారు. "సామ్రాట్ రావణ" నాటక రచయిత శ్రీ కొండముది వెంకట చలపతిరావును ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాసపసభ్యులు డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, శ్రీ అగస్టీన్‌దాబును శ్రీ ఉమ్మారెడ్డి, శ్రీ వి. రామమూర్తిని శ్రీ కె.వి. శర్మ సన్మానించారు. సన్మానితులు కృతజ్ఞతలు తెలియచేశారు.

తొలుత శ్రీ డి. చంద్రశేఖర్ స్వాగతం చెప్పగా శ్రీ పి.ఎ. కొండ్రావ్ వందన సమర్పణ చేసిన అనంతరం శ్రీ కె.యస్.టి. కాయి సారథ్యంలో శ్రీ టి.నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన "సామ్రాట్ రావణ" నాటకం చక్కగా ప్రదర్శించబడింది. (వి)

వికలాంగుల క్రీడా పోటీలు

కాకినాడ, ఫిబ్రవరి 17 : వికలాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని కలిగించి, వారిలోని నిక్షిప్త శక్తులను వెలికి తీయటానికి గానూ వికలాంగుల క్రీడల, ఆటల, కళల పోటీలు నిర్వహించాలని జిల్లా కలెక్టరు తూర్పుగోదావరిజిల్లా వికలాంగులసంస్థ మేనేజరు శ్రీ పరంకిషన్‌రావు జిల్లాలో ద్వితీయ వికలాంగుల వార్షిక క్రీడా పోటీలను కాకినాడ మునిసిపల్ కాంప్లెక్స్‌లో ప్రారంభిస్తూ అన్నారు. ఈ పోటీలను 20వ ప్రపంచ వికలాంగుల దిన సందర్భంగా నిర్వహిస్తున్నారు.

మండపేటలోని అంధుల పాఠశాల, కాకినాడలోని మూగ, చెవిటివారి పాఠశాల, కాకినాడలోని ప్రభుత్వ అనాథుల పాఠశాలకాక ప్రభుత్వ వసతి గృహాలకు చెందిన 154మంది వికలాంగులు బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. పరుగు పందేలు, ఆటెలిన్‌ట్రో,బాల్‌ట్రో, బాల్ బాడ్ మింటన్, చేబిల్‌టెన్నిస్, క్యారమ్స్, చదరంగం, పాటలు,నాటకాల పోటీలుకలవు. సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ గుర్రప్ప అధ్యక్షత వహించారు. కార్యక్రమాల చివర్న జిల్లా సమాచార, పౌరసంబంధాల ఒక సినిమా ప్రదర్శన నిర్వహించింది. (క)

26 న పామర్రుకి జగద్గురువు రాక

పామర్రు, ఫిబ్రవరి 17 : పామర్రుకు ఈ నెల 26న శ్రీ శృంగేరీ జగద్గురు శంకరాచార్య శ్రీ భారతీతీర్థమహాస్వామి వస్తున్నట్లు ప్రోగ్రాం డైరక్టరు తెలిపారు.

18.19.20 తేదీలలో అవనిగడ్డలోను,22 నాగాయలంక, 23 కోరూడు, 24 హంసలదీవి, 25 విశ్వనాథపల్లి, 26 పామర్రు, 27 ఏలూరు, 28 తణుకు, మార్చి 1 పాలకొల్లు, 2,3,4 తేదీలలో పాలకోడేరు, 5 గుర్రాదాలలో పర్యటించి 6 విజయవాడకు చేరుతారని, 6 నుండి 16 వరకు విజయవాడలో బస చేస్తారని ఆయన తెలియచేసారు. (క)



నేటి టి.వి.లో

సాయంత్రం

6-00 విశ్వదర్శన్
6-15 న్యాయశాస్త్ర సలహాలు
6-35 క్రీడారంగం
7-00 కృషిదర్శన్
7-40 ఉరుదుసంచికకార్యక్రమం
8-10 యువజనుల కార్యక్రమం
8-40 సమాచార్
9-00 కృష్ణావతార్ హిందీ సీరియల్
9-30 న్యూస్
9-50 జనవాణి-రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ అడుణ్ సింగ్ సమాధానాలు
10-30 జ్యూయల్ ఇన్ ది క్రౌన్ ఇంగ్లీషు సీరియల్
11-25 వార్తాశీర్షికలు